epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

WWW.VAARTHA.COM    f : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

గుంటూరు

23-1-2025 గురువారం సంపుటి: 30
సంచిక: 355 పేజీలు: 12 వెల: 6.50

## హైకోర్టు జడ్జిలుగా హరిహరనాథశర్మ, లక్ష్మణరావు



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులుగా జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు లను కేంద్రన్యాయశాఖ నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను >>2

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!



బుధవారం దావోస్‌లో గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ దృశ్యం

### విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటుకు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌తో సిఎం చంద్రబాబు భేటీ

### పెప్సికో ప్రతినిధులతోనూ సిఎం చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖ పట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా సిఎం నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఎపిని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన సిఎం చంద్రబాబు. మూడో రోజు పర్యటనలో రాష్ట్రా నికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ >>2

## తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ

### ప్రభుత్వం ఆదేశం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణకు ఎపి ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకోసం హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జ్యుడిషియల్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొక్కిసలాట ఘటనపై 6 నెలల్లో నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే జనవరి 8వ తేదీన తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీ కేంద్రాల వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు >>2

## రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

### డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై సంస్థ మార్కెటింగ్ చీఫ్ రాజ్‌మన్నార్‌తో మంత్రి లోకేష్ చర్చలు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దావోస్ పర్యటిస్తున్న రాష్ట్ర మంత్రులు, అధికారులు బృందం బిజీబిజీగా ఉంటు న్నాయి. మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్‌లు బృందాలుగా ఆయా దేశాల చర్చలు జరుపుతున్నారు.కీలకంగ మానవ వనరుల మంత్రి లోకేష్ ఐటి,ఎఐ,ఇతర ప్రాధాన్యత రంగాలకు సంబంధించి పెట్టుదారులు, పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆయన గ్రీన్‌ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సాయం, అమరావతి, విశాఖ, తిరుపతిల్లో వరల్డ్ ట్రేడ్‌సెంటర్ల నిర్మాణం, మెరుగైన ఆరోగ్య ప్రమాణాల కోసం శిక్షణ వంటిరంగాల్లో సహకారంఅందించాలని వివిధరంగాల ప్రతినిధులకు విజ్ఞప్తిచేశారు. ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని పారిశ్రామిక వర్గాల నుంచి సానుకూల స్పందన వచ్చింది. హిటాచీ ఇండియా ఎండీ భరత్ కౌశల్‌తో సమావేశ మైన మంత్రి లోకేశ్ సమర్థవంతమైన పవర్ ట్రాన్స్‌మిషన్ >>2









దావోస్‌లో బుధవారం కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

# గూగుల్ క్లౌడ్ విస్తరణ!

>> సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు. గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు మన రాష్ట్రం చేసుకుంది. ఈ క్రమంలోక్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ డేటా సిటీ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. ఇందులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందుకు ఏపీతో ఒప్పందం చేసుకుంది. 2047 నాటికి భారతదేశం ప్రపంచ వ్యాప్తంగా మొదటి, లేక రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం ఖాయం. సంపదను సృష్టించటంలో, ప్రపంచ సమాజ సేవ చేయటంలో భారతీయులు ముందుంటారు. దావోస్ సదస్సుకు హాజరైన తెలుగువారందరినీ చూస్తుంటే భవిష్యత్తులో తన కలలు వాస్తవరూపం దాల్చుతాయన్న ఆత్మవిశ్వాసం పెరిగింది. రెండున్నర దశాబ్దాల్లో హైదరాబాద్‌ను అభివృద్ధి చెందిన నగరంగా మార్చేందుకు కృషి చేశాను. 25ఏళ్ల కిందట బిల్‌గేట్స్ ఐటీ సేవలను తీసుకొచ్చారు. 1991లో భారత్‌లో తొలితరం ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఇంటర్నెట్, ఆర్థిక సంస్కరణల ఆధారంగా, రెండో తరం ఆర్థిక సంస్కరణలను నేను ప్రవేశపెట్టాను. 1999లో తొలిసారిగా విద్యుత్తు సంస్కరణలు ప్రారంభమయ్యాయి. పాలనా వ్యవస్థలో ఉన్న వ్యక్తిగా ఈ సంస్కరణలు అమలుచేసినందుకుగాను అప్పటి ఎన్నికల్లో ఓడిపోయాను. ఇప్పుడు ఆ సంస్కరణలే ఏపీకి సానుకూల ఫలితాలను అందిస్తున్నాయి.

**ఇంటింటా సౌర విద్యుత్తే లక్ష్యం**

ఏపిలో విద్యుత్తు ఉత్పాదనకు మంచి అవకాశాలున్నాయి. విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. దానితోపాటు సౌర విద్యుత్తు వినియోగంపై దృష్టి సారించాం. ఇందులోభాగంగా పిఎం సూర్యఘర్ కింద ఇంటింటా సౌర ఉత్పత్తిని చేసే వినూత్న విధానం అమలు చేస్తున్నాం. ఈవీల కొనుగోలు, సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకొచ్చినవారికి రాయితీలు ఇస్తున్నాం. ఏపిలో ఐదు ఎంటీపీఏ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతున్నాం. 21 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎన్టీపీసీ జెన్కో సంయుక్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిచేయబోతున్నాం. మా రాష్ట్రంలో విస్తారమైన తీరప్రాంతం, రవాణాకు అందుబాటులో పోర్టులు ఉన్నాయి. అత్యంత తక్కువ ఖర్చుతో విద్యుత్తును అందించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అదే సమయంలో పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలకు కూడా పెద్దపీట వేస్తున్నామన్నారు.

**పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు..**

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెట్రోనాస్ మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యూల్స్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030 కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

**పెప్సీకో అధిపతులతో సమావేశం**

పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజెస్ సిఇఒ యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాట్లింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరింపజేయాలని కోరారు. కుర్‌కురే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతోపాటు పెప్సీకో తమ సప్లై చైన్‌ద్వారా రైతులకు ప్రయోజనంచేకూర్చేలా ఏపీఎఫ్‌ఎస్‌తో భాగస్వామ్యం కావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మద్, ముంతాలకత్ సిఇఒ అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ఏపికి రావాలని వారిని ఆహ్వానించారు. ఈ రోజు సిఎం యునిలీవర్, డిపి వరల్డ్ (గ్రూపు), ఆస్ట్రా జెనెకా సంస్థల అధిపతులను కలుసుకోనున్నారు. దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్, గ్రీన్ హైడ్రోజన్ - పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరుకానున్నారు. ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను చంద్రబాబు వివరించనున్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు ఉన్నఅవకాశాలు, ఉన్నతమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి దారులకు ఉన్న స్నేహపూర్వకమైన పాలసీలు, విభిన్న రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడిదారులకు చంద్రబాబు వివరిస్తారు. దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌లు కలుసుకున్నారు.



బుధవారం దావోస్‌లో మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేశ్ భేటీ దృశ్యం

# రాష్ట్రంలో 'మాస్టర్ కార్డ్'

>> కోసం రాష్ట్రంలో హెచ్‌పీసీఎల్ వంటి అధునాతన సాంకేతికత అమలుకు సహకరించాలని కోరారు. రాష్ట్రంలో 3 వేస్ట్ టుఎనర్జీ ప్లాంట్‌లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలో ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునరుజ్జీవింపజేయాలని కోరారు. కంపెనీ సహకారంతో చర్చించి ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని భరత్ కౌశల్ హామీ ఇచ్చారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే వ్యవస్థలను హిటాచీ అభివృద్ధి చేస్తుందని వివరించారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. ఏపిలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల్లో మాస్టర్ కార్డ్ కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందని లోకేశ్ పేర్కొన్నారు. మాస్టర్ కార్డ్ హెల్త్ కేర్ మార్కెటింగ్ చీఫ్ రాజమన్నార్ స్పందిస్తూ... భారత్‌లో 'పాస్ కీ' చెల్లింపు సేవలు ప్రారంభిస్తామని తెలిపారు. సురక్షిత ఆన్ లైన్ లావాదేవీల కోసం ఓటీపీ ఆధారిత సేవలు అందిస్తామని చెప్పారు.

**వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికగా స్వనీతి రౌండ్ టేబుల్ సమావేశం**

దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) వేదికగా స్వనీతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. 'పర్యావరణ పరిరక్షణవాతావరణ ఉద్యమం భవిష్యత్తు' అనే అంశంపై ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి పోర్చుగల్ మాజీ ప్రధానితో పాటు జోర్డాన్ రాణి, యునెస్కాప్ చీఫ్ సైంటిస్ట్, తదితరులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నారాలోకేశ్ మాట్లాడుతూ... కర్బన ఉద్గారాల నియంత్రణకు క్లీన్ ఎనర్జీ ఏకైక పరిష్కారం అన్నారు. సుస్థిర శక్తి వనరుల రంగంలో ప్రపంచ అగ్రగామి అయ్యేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని చెప్పారు. సంప్రదాయేతర ఇంధన రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు యత్నాలు చేస్తున్నామని వివరించారు. పునరుత్పాదక రంగంలో ఏపీ గణనీయ ప్రగతి సాధిస్తోందని నారా లోకేశ్ పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని... తద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందని వివరించారు.

**డబ్ల్యూటీసీ చైర్మన్‌తో లోకేష్ చర్చలు**

లోకేశ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ ఛైర్మన్ జాన్ డ్రూతో భేటీ అయ్యారు. ఏపీలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్‌ను అనుసంధానించడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్‌లో ట్రేడ్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం భారత్‌లో 13 ప్రపంచ వాణిజ్య కేంద్రాలు పనిచేస్తున్నాయని జాన్ డ్రూ తెలిపారు. ఇందులో 7 నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. మరో 9 చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బేస్డ్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్లు వివరించారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు.

**స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్**

రాష్ట్రంలో స్మోక్ ఫ్రీ సిగరెట్ తయారీ యూనిట్ నెలకొల్పాలని ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా గోంట్కోవికోవాను లోకేశ్ కోరారు. ప్రకాశం, గుంటూరు పరిసరాల్లో పెద్దఎత్తున పొగాకు సాగు చేస్తున్నందున ఆయా ప్రాంతాలు అనుకూలమని వివరించారు. గుంటూరులో రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు గుర్తు చేసిన ఫిలిప్ మోరిస్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

**గ్లోబల్ కెపాసిటీ సెంటర్**

బహుళ జాతి ఐటీ సంస్థ సిస్కో ఉపాధ్యక్షురాలు ఫ్రాన్సిన్ కట్సౌదాస్‌నూ లోకేశ్ కలిశారు. విశాఖలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అమెరికాలోని భారతీయ ఐటీ వర్క్ ఫోర్స్‌లో 25 శాతానికిపైగా తెలుగువారేనని అన్నారు. భారత్‌లో అతిపెద్ద ఐటీ టాలెంట్ పూల్ ఉన్న ఆంధ్రప్రదేశ్ సిస్కో దీర్ఘకాల వ్యూహానికి అనువుగా ఉంటుందని, కంపెనీ తయారీ నెట్‌వర్క్‌ను విస్తరించాలని కోరారు. కృత్రిమ మేథ, నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ వర్క్‌ఫోర్స్ తయారీకి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# హరిహరనాథశర్మ, లక్ష్మణరావు

>> బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ హైకోర్టుకు న్యాయమూర్తులుగా నియమితులైన వారిలో అవధానం హరిహరనాథ శర్మ 1968 ఏప్రిల్ 16, కర్నూలులో జన్మించారు. కర్నూలు ఉస్మానియా కళాశాల నుంచి బీఎస్సీ, నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రం పూర్తి చేశారు. 1994లో బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకొని కర్నూలు జిల్లా కోర్టులో న్యాయవృత్తి ప్రారంభించారు.

పదవులు: 2007లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో పనిచేశారు. 2023 నుంచి ఏపీ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు..

జస్టిస్ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావు: 1975 ఆగస్టు 3, ప్రకాశం జిల్లా కనిగిరిలో జన్మించారు. నెల్లూరు వీఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రంలో బంగారు పతకాలు సాధించారు. నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీజీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 2000లో న్యాయవాదిగా న్యాయవృత్తి ప్రారంభించారు. 2014లో జిల్లా జడ్జిగా ఎంపికై పలు హోదాల్లో సేవలందించారు. ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌గా కొనసాగుతున్నారు

# వేద విద్యార్థులు, డ్రైవర్ దుర్మరణం

>> శ్రీమఠం ఆధ్వర్యంలో పూజలు చేసుకోచ్చని కర్ణాటక కోర్టు కొద్దిరోజుల క్రితం తీర్పు వెలువరించింది.ఇందులో మంత్రాలయం భక్తులు,శ్రీమఠం సిబ్బంది సంబరాలు చేసుకోవాలని అందరూ మంత్రాలయం నుండి హంపికి బయలు దేరారు.ఇందులో భాగంగా ఓవాహనంలో మొత్తం 12 మందితో రాత్రి సమయంలో బయలుదేరారు.అయితే కర్ణాటకలోని సింధనూరు వద్ద వాహనం వెళుతుండగా వాహనం టైరు పంక్చరై వాహనం బోల్తాపడింది.ఇందులో ప్రయాణిస్తున్న వేదపాఠశాల విద్యార్థులు అభిలాష్, హైవదన, సుజయీంద్ర(20)డ్రైవర్ శివ(20) మొత్తం నలుగరు అక్కడికక్కడే మృతిచెందారు.ఇందులో అభిలాష్,హైవదన కర్ణాటక ప్రాంతానికి చెందిన విద్యార్థులు కాగా సుజయీంద్ర మాత్రం మంత్రాలయంకు చెందిన కృష్ణాచారి, జానకిల కుమారుడిగా గుర్తించారు.అదేవిధంగా డ్రైవర్ శివకూడా మంత్రాలయంకు చెందిన సోమన్న,కాశమ్మల కుమారుడుగా తెలుసుకున్నారు.ఐదుమందికి గాయాలయ్యాయి.ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో మంత్రాలయంలో తీవ్ర విషాధ చాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపట్ల సిఎం చంద్రబాబు,ప్రతిపక్షనేత జగన్ మంత్రాయలం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి,టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున అదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

## ఫిబ్రవరి 5న ప్రధానిమోడీ కుంభ్‌మేళాలో పవిత్రస్నానం

**న్యూఢిల్లీ, జనవరి 22:**యూపిలోని ప్రయాగరాజ్‌లో భారీ ఎత్తున జరుగుతున్న మహాకుంభ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పవిత్రస్నానం ఆచరించేందుకు వెళ్లాలనినిర్ణయించుకున్నారు. ఫిబ్రవరి ఐదో తేదీన ప్రధాని మోడీ త్రివేణి సంగమ స్థలిలో పుణ్యస్నానం ఆచరిస్తారని బిజెపినేతలు చెపుతున్నారు. మరోవైపు ఈనెల 27వ తేదీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా త్రివేణిసంగమంలోపవిత్రస్నానం ఆచరించనున్నారు. గంగాహారతి కార్యక్రమంలోనూ పాల్గొంటారు. అధికారులతో భేటీ కానున్నారు. ప్రధాన కూడాళ్లవద్ద మరోసారి అధికారులు కూడా షా రాక సందర్భంగా గట్టిబందోబస్తు తనిఖీలుచేసారు. వచ్చేనెల ఒకటవ తేదీ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌కడ్ దంపతులు, ఫిబ్రవరి 10వ తేదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ రాజ్‌కు రానున్నారు. దట్టమైన మంచు కప్పుకున్నప్పటికీ భక్తులు లక్షలాదిమంది పుణ్యస్నానాలు ఆచరించారు. జనవరి13న మ ఒదలైన కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ పూర్తి అవుతుంది. మౌని అమావాస్య రెండో షహీస్నానం జనవరి 29న ఫిబ్రవరి మూడో తేదీ వసంతపంచమిరోజు మూడో షహీస్నాన్, ఫిబ్రవరి 12న మాఘపూర్ణిమ సందర్భంగా అత్యధికంగా భక్తులు వస్తారని అంచనా. ఫిబ్రవరి 26న మహాశివరాత్రితోకుంభమేళా ముగుస్తుంది. యుపి రాష్ట్ర గణాంకాలప్రకారం జనవరి 20 నాటికి 8.81 కోట్లమందికిపైగాభక్తులు పుణ్యస్నానాలుచేసారు.

# తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తాం హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకుండా చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. సురక్ష కమిటీలు, సిసి కెమెరాల ఏర్పాటు మంచి కార్యక్రమం భద్రత విషయంలో ప్రజలను భాగస్వామ్యం చేయడమేనన్నారు.పోలీస్ గా పనిచేయడం చాలా పెద్ద బాధ్యతన్నారు.విజయవాడ ప్రజలకు కీలకమైన బెంజి సర్కిల్ ట్రాఫిక్ ను నియంత్రించ గలిగామన్నారు. నగరంలోని ఎ ప్లస్ ఫంక్షన్ హాల్ నందు పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆధ్వర్యంలో ఎన్.టి.ఆర్.పోలీస్ కమీషనర్ రేట్‌లోని పోలీస్ స్టేషన్ పరిదిలో సురక్షా కమిటీల ప్రారంబోత్సవం, దాతల సహకారంతో నగరంలో ఏర్పాటు చేసిన 1000 సి.సి.కెమెరాలను ఈ రోజు మంత్రి అనిత ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 700 నుంచి 800 హాట్ స్పాట్లను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు.పోలీస్ వ్యవస్థ గర్వంగా గౌరవాన్ని స్వీకరించేలా పని చేస్తోందన్నారు.విజయవాడ వరదల నుంచి ప్రాణ నష్టంలేకుండా బయటపడడం పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం అనిర్వచనీయమన్నారు.లక్షల మంది దుర్గ భక్తులు వస్తున్నా అవాంతరం లేకుండా సీఎం మెచ్చుకునేలా పోలీసులు పని చేశారన్నారు.టెక్నాలజీని వినియోగించుకోవడంలో సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యలు అద్భుతం,ఆమోఘమన్నారు.డ్రోన్ సీసీ కెమెరాలు వంద మంది పోలీసులతో సమానంఅన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందన్నారు. ప్రైవేట్ కార్యక్రమాలన్నింటిలో టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కలిగించే హోర్డింగ్లు, ఫ్లెక్సీ, బ్యానర్లకు ప్రజాప్రతినిధులు ప్రాధాన్యతనివ్వాలన్నారు. నేరరహిత సమాజంకోసం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ తీసుకున్న చర్యలకు అభినందనలు తెలిపారు.35 ఏళ్లుగా సేవలందిస్తున్నా నూతన ఆవిష్కరణలు, టెక్నాలజీకి పెద్దపీట వేస్తున్న డీజీపీ ద్వారకా తిరుమలరావు చొరవకు అభినందనలు తెలిపారు.పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలందరినీ ఒకే తాటిపై ఒకచోట చేర్చిన విజయవాడ ఎంపీ శివనాథ్ అన్నకి అభినందనలుఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ సిపి రాజశేఖర్ బాబు కృషి ప్రశంసనీయం. బుడమేరు, భవానీ దీక్షల ఏర్పాట్లు సహా ప్రతి పనిలో ముందుండి నడిపిస్తున్న ట్రాఫిక్, క్రైమ్ డిసిపిలందరికీ అభినందనలు తెలిపారు.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సురక్ష కమిటీలను ప్రారంభించడం సంతోషంగా ఉంది, పోలీసులు పనితీరు, సాధించిన ఫలితాలు ఆశ్చర్యం కలిగించాయి, ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసులు సాంకేతికత ద్వారా మంచి ఫలితాలు సాధించారు, ఎన్.టి.ఆర్. జిల్లాలో ఉన్న ఎంపి, ఏడుగురు ఎమ్మెల్యేలు ఇంతసేపు ఇక్కడ ఉండటం ఆనందం కలిగించింది, పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు పని తీరు ఆదర్శంగా నిలుస్తుంది, గతంలో పోలీసు అంటే కటువుగా ఉంటారు, అమ్మో పోలీస్ అనే పరిస్థితి ఉండేది, ఇప్పుడు అంతా మారింది ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారు, డిజిపి ముందుచూపు, సూచనలు పాటించి బెజవాడ పోలీసులు ప్రజల మన్ననలు పొందారు. ఒక వైపు డ్రోన్ లు, మరోవైపు సిసి కెమెరాల ద్వారా నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. ఎక్కడా ట్రాఫిక్ ఆగకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేసి చర్యలు తీసుకుంటున్నారు, విజయవాడ వరదల సమయంలో పోలీసులు పని తీరుతో ప్రజల మన్ననలు పొందారు, ప్రజలు కూడా పోలీసులు తీసుకునే నిర్ణయాలకు స్వాగతం పలుకుతూ సహకారం అందిస్తున్నారు, ఇప్పుడు సాంకేతికత ను ఉపయోగించుకుని పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు, టెక్నాలజీ పేరు చెబితే గుర్తు వచ్చే మొదటి పేరు సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఒక్క డ్రోన్ నేడు వంద మందితో సమానంగా పని చేస్తుంది. తప్పు చేసిన వ్యక్తి తప్పించుకోకూడదు అన్న చంద్రబాబు మాటలను ఆచరించేలా పోలీసులు పని చేస్తున్నారు, రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు రవాణా పూర్తిగా నిరోధిస్తాం, ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లను బాగా ప్రచారం చేయాలి, ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే ఆ నెంబర్ లకు కాల్ చేసేలా ఉండాలి, కూటమి ప్రభుత్వం లో మంచి పోలీసింగ్ ద్వారా ప్రజలు ఒక ధైర్యం తో ఉన్నారు అని తెలియజేశారు. రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్. ద్వారకా తిరుమలరావు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ.. సిసి కెమెరాల ద్వారా నేరాలను నియంత్రణ జరుగుతుంది, మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రం మొత్తం మీద లక్ష కెమెరాలు పెట్టబోతున్నాం, సురక్ష కమిటీల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నాం,డ్రోన్ కెమెరా ల కొనుగోలుకు ప్రజాప్రతినిధులు సహకారం అందించారు, కాలానుగుణంగా పోలీసింగ్ లో కూడా మార్పులు రావాలి, విజిబుల్ పోలీసింగ్ ఇన్ విజిబుల్ పోలీసింగ్ అని సి.ఎం గారు ఎప్పుడూ చెబుతుంటారు, సాంకేతికత ను వాడుకోవడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి అన్నారు.

# న్యాయ విచారణ

>> భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. అలాగే పలువురు భక్తులు గాయపడ్డారు. ఈ ఘటనను సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సీరియస్‌గా తీసుకున్నారు. ఘటన జరిగిన తీరుపై ఆరా తీసిన చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశిస్తామని వెల్లడించారు. ఈ క్రమంలోనే తాజాగా జ్యుడిషియల్ విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## దావోస్‌లో పెట్టుబడిదారుల సదస్సుకు కాలినడకన లోకేష్

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం సదస్సులో ఏపీ ప్రభుత్వ పెట్టుబడుల కోసం యత్నాలను ముమ్మరం చేసింది. దావోస్ లోని కాంగ్రెస్ సెంటర్‌లో ఓ సమావేశానికి నారా లోకేశ్ కాలినడకన వెళ్లడం ఓవీడియాలో కనిపించింది. తాము బస చేస్తున్న హోటల్ నుంచి వాహనంలో బయల్దేరిన లోకేశ్.,మార్గమధ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ జామ్ లో వాహనం నిలిచిపోవడంతో, తన బృందంతో కలిసి ఆయన రోడ్డు మార్గంలో కాలినడకన కాంగ్రెస్(సదస్సు) సెంటర్ చేరుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
నవమి సా.5.38
విశాఖ తె.5.07
వర్జ్యం : ఉ.8.45-10.31
దు.ఉ.10.34-11.19
2) మ.3.05-3.50
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తారు.

**వృషభం:**లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెచ్చే తుంటరి వర్గం పట్ల అప్రమత్తంగా ఉండండి.

**మిథునం:**బరువు బాధ్యతలకు దూరంగా కొంతకాలం ఒంటరిగా కాలం గడపాలనుకుంటారు.

**కర్కాటకం :** సుదూర ప్రాంత ప్రయాణాలలో ముఖ్యమైన వ్యవహారాలలో స్వల్పమైన ఆటంకాలు ఏర్పడతాయి.

**సింహం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికిగాను కావలసిన సలహాలను పెద్దల నుండి తీసుకొంటారు.

**కన్య :** మారుతున్న కాలానికి అనుగుణంగా మీరూ మార్పును కోరుకుంటారు. వాహన యోగం.

**తుల :** నిష్కారణమైన తగాదాలు అపనిందలు తప్పకపోవచ్చు. జీవిత భాగస్వామితో వివాదాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** మిత్ర బృందంలోనికి కొత్తవారికి చోటు కల్పిస్తారు. మీ నడవడి సూటిగా ఉంటుంది.

**ధనుస్సు:** రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. అనుకోని ప్రయణాలు లాభిస్తాయి.

**మకరం:** న్యాయ నిపుణుల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. నూతన ప్రణాళికలను రూపొందించుకుంటారు.

**కుంభం:** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**మీనం :** ఆర్థిక విలువైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు అవసరం. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కల్తీ నెయ్యి ఘటనలో ఏం తేల్చారు?

## సిబిఐ సిట్ నివేదికలు గప్‌చుప్

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** "కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా"తిరుమల శ్రీవారి లడ్డూప్రసాదాల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణల్లో వాస్తవాలు వెల్లడికావడంలో జాప్యమెందుకనే విమర్శలు భక్తులు, టిటిడి వర్గాల నుండి వ్యక్తమవుతున్నాయి. దాదాపు నాలుగైదునెలలుగా కల్తీనెయ్యి ఘటనలో లోతుగా విచారణ చేపట్టిన సిబిఐ సిట్ అధికారులు కూడా నివేదికలు రూపొందించినా ఇంతవరకు ఎలాంటి వివరాలు బయటకు రాకుండా చూడటంలో ఆంతర్య మేమిటనే ప్రశ్నలు అంతటా గుప్పుమంటున్నాయి. అసలు గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి పాలకమండలి లడ్డూల తయారీకి పెద్దమొత్తంలో అవసరమైన నెయ్యి సరఫరాచేసుకోవడంలో లోపాలు ఉన్నాయనేది టిటిడి అధికారుల వాదన. ఆ దిశగా నెయ్యి కల్తీజరిగిందనే ఆధారాలు కూడా ఆరునెలల క్రిందట ప్రస్తుత టిటిడి అధికారులు గుర్తించి ల్యాబ్ రిపోర్టులు ఇచ్చారు. అయితే కల్తీనెయ్యి కేసులో ఏకంగా సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణకు ఆదేశించడం, సిబిఐ చీఫ్ ఆధ్వర్యంలో సిబిఐ అధికారులు, రాష్ట్రపోలీసువిభాగం అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేశారు. అయితే వివరాలు మాత్రం ఇప్పటికీ బయటకు వెల్లడించకపోవడంలో ఆంతర్యమేమిటనేది భక్తుల్లో వినిపిస్తున్న అనుమానాలు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో సమానంగా భావించే పవిత్రమైన లడ్డూప్రసాదాల తయారీలో స్వచ్ఛమైన ఆవునెయ్యికి బదులు జంతువుల కొవ్వునూనెతో కలీనెయ్యి వినియోగించారనే బలమైన ఆరోపణలు ఆరునెలలక్రిందటే భక్తులను కలవరపెట్టింది. అదే సమయంలో రాష్ట్ర సర్కార్ కూడా కొన్ని ఆధారాలతో లడ్డూలకు కల్తీనెయ్యి వాడారని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై నిజానిజాలు తేల్చేందుకు సుప్రీంకోర్టు సిబిఐ సిట్‌ను నియమించి మూడువారాలు పాటు తిరుపతి,తిరుమలలలో, తమిళనాడు దిండిగల్, వైష్ణవిడైరీలో తనిఖీలు చేపట్టింది. కల్తీనెయ్యి ఎలా జరిగింది, ఎప్పుడు, ఏ సంస్థ టెండర్‌దారుడు సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వునూనె, ఇతరత్రా పదార్థాల నూనె కలిపారనే వివరాలు సేకరించింది. ఈ కల్తీనెయ్యి పరీక్షలను గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ(పరిశోధనశాల)నుండి సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని,అయితే కొన్ని రకాల ఆహారపదార్థాల నూనెలు కలిపారనేది టిటిడి అధికారులు వెల్లడించారు.

**'సిట్' విచారణ నివేదికలు సుప్రీంకు సమర్పించారా?:**

తిరుమల లడ్డూలను నాణ్యతగా, రుచిగా తయారుచేయడంలో పోటువిభాగం కీలకం. అందిన ముడిసరుకులతో నాణ్యతగా, రుచిగా తయారుచేసేది వైష్ణవబ్రాహ్మణులే. పోటుపై తొలిరోజునుండే సిట్ బృందం దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూంది కీలకం, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు.



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లోని సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, మంత్రులు

## త్రివేణి సంగమంలో యోగి కేబినెట్ పవిత్ర స్నానం

**ప్రయాగరాజ్, జనవరి 22:** ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రయాగరాజ్‌లో బుధవారం ప్రత్యేక కేబినెట్‌సమావేశం నిర్వహించారు. అనేక ముఖ్యప్రతిపాదనలను చర్చించి ఆమోదించారు. గంగానదిపై ఆరులైన్ల వంతెన నిర్మించాలనినిర్ణయించారు. ప్రయాగరాజ్ మరియు పరిసర ప్రాంతాల స్థిరమైన అభివృద్ధిపై దృష్టిసారించారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టారు. ప్రయాగరాజ్‌ని మీర్జాపూర్, భదోహి, కాశీ,చందౌలికి కలుపుతూ ఘాజీపూర్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వేకి అనుసంధానంచేస్తూ గంగా ఎక్స్‌ప్రెస్‌వే పొడిగింపును చేపడుతున్నట్లు సీఎం యోగి ఆదిత్యనాథ్ కేబినెట్‌భేటీ అనంతరం తెలిపారు. ఆ తర్వాత యూపి సీఎం యోగి, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్‌మౌర్య, బ్రజేష్ పాఠక్, మంత్రులు కూడా పవిత్ర త్రివేణి సంగమంలో పవిత్రస్నానాలుచేసారు.

23-01Pg3exHMNWJQETCRK.qxd:23-01Pg3exHMNWJQETCRK.qxd 01/01/01 10:08 AM Page 1



# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 4న ఒకేరోజు ఏడువాహన సేవలు

### - రథసప్తమికి తిరుమల ముస్తాబు



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్త ప్రతినిధి:** మాఘ మాసం సప్తమి తిథి ఘడియల్లో ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం ఒకేరోజు ఏడు కొండల దేవుడు ఏడువాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించ నున్నారు. సూర్యజయంతినే రథ సప్తమి అని కూడా పిలుస్తారు. తిరుమలలో ఈ వేడుకలను మినీబ్రహ్మోత్సవమ్‌గా నిర్వ హిస్తారు. ఆ రోజు ఉదయం5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి సప్తవాహనాలపై ప్రత్యక్షమిస్తారు. రథసప్తమిన తొలివాహనంగా ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనంతో మొదలై చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనసేవతో వాహనసేవలు ముగుస్తాయి. సాధారణంగా ఏడాదిలో వరుసగా తొమ్మిదిరోజులు పాటు 16వాహనాలపై ఊరేగే శ్రీవేంకటేశ్వరుడు రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలను అధిరోహించి భక్తులకు దర్శనమిస్తాడు. రథసప్తమి వేడుకలకు భక్తులు అశేషసంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, షెడ్లు, తాగునీటి సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు, ఆలయం పరిసరాల్లో రంగవల్లులు తీర్చిదిద్దడం పనులు జోరుగా సాగుతున్నాయి. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, ఆలయ అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. సూర్యజయంతి (రథసప్తమిన)రోజున ఫిబ్రవరి 4వతేదీ తిరుమలలో ఏడువాహనసేవలు జరుగుతాయి.ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దుచేశారు.

## మహాకుంభమేళా చిత్రకూట్‌లో శ్రీనివాసకల్యాణం

### - గోవిందనామస్మరణలతో భక్తుల తన్మయత్వం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మహాకుంభమేళా సందర్భంగా త్రేతాయుగంలో శ్రీరాముడు సీతాదేవి,లక్ష్మణుడితో కలసి 12సంవత్సరాలు అరణ్యవాసం చేసిన పవిత్రమైన స్థలం మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో బుధవారం ఉత్తరాది అహోబిల మఠంలో కన్నులపండువగా శ్రీనివాసకల్యాణాన్ని జరిపించారు. ముందుగా తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు వేంచేపుచేశారు. అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ,మంగళసూత్రధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామిఅమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో 1008 రాజ్‌గురు పీఠాధీశ్వర్ స్వామిబద్రిప్రసన్నాచార్యజీ మహారాజ్, టిటిడి ఎస్టేట్ అధికారి గుణభూషణ్‌రెడ్డి, బొక్కసం సూపరింటెండెంట్ గురురాజస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో యదుగిరి యతిరాజస్వామి



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** దైవనామస్మరణ, భక్తిభావంతోనే భక్తులకు మంచి జరుగుతుందని బెంగుళూరు మేల్కొటేమఠం పీఠాధిపతి యదుగిరి యతిరాజస్వామి తెలిపారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ఆలయసాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో దుకాణాలపై రెవెన్యూవిజిలెన్స్‌కన్నెర్ర



**తిరుమల,జనవరి 22ప్రభాత వార్తప్రతి నిధి:** భక్తుల సేవపేరుతో రకరకాల దుకాణాలు ఏర్పాటుచేసుకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంలోగాక అదనంగా స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై టిటిడి రెవెన్యూ, విజిలెన్స్ అధికారులు కన్నెర్రజేశారు. ఆక్రమణలపై తొల గించడం షరామామూలే అయినా మళ్ళీ వ్యాపారులు తమ దుకాణాల స్థలాన్ని గాక ఇంకా అధికంగా ఖాళీస్థలం ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీనిపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందిన ఫిర్యాదుతో ఇప్పటికే పలుదఫాలుగా దాడులు చేసినా తాజాగా బుధవారం ఉదయం తిరుమలలోని షాపింగ్ కాంప్లెక్స్, మినీవే ప్రాంతాల్లో ఈ ఆక్రమణలను తొలగించారు. దుకాణాదారులు తమకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానా విధించారు.

## నేటితో అధ్యయనోత్సవాలు ముగింపు



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు గురు వారం సాయంత్రంతో ముగుస్తున్నాయి. గత నెల 30వతేదీ ప్రారంభమైన ఈ అధ్యయనోత్సవాలు 25రోజులపాటు సాగింది. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తున్నారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేశారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు,23వరోజు రామానుజ నూత్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు (నేడు)అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.



బాలికల హాస్టల్ ప్రారంభించి విద్యార్థులకు సూచనలిస్తున్న కలెక్టర్

## తిరుపతి సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి రూ.6కోట్లు

### శ్రీకాళహస్తిలోని బాలికల హాస్టళ్లను మోడల్‌గా తీర్చి దిద్దుతాం: కలెక్టర్

**తొట్టంబేడు,జనవరి 22 ప్రభాతవార్త** బాలికలు ఆహ్లాద వాతావరణంలో చదువుకునేలా సాంఘీక సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. బుధవారం శ్రీకాళహస్తిలోని బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన శాసనసభ్యుడు,కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిజిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ హాస్టళ్ళలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.6కోట్లు మంజూరు చేసిందన్నారు. శ్రీకాళహస్తిలోని ఈ హాస్టల్‌ను రాష్ట్రంలోనే నెంబర్‌గా మోడల్‌గా అభివృద్ధి చేస్తామని వివరించారు. ౦రెండు నెలల్లో సదుపాయాలుకల్పిస్తామన్న శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పట్టుబట్టి నెలలోనే బాగు చేయించాలని కలెక్టర్ ప్రసంసించారు. సమాజంలో బాలికల విద్య ఎంతో అవసరం అన్నారు. జిల్లా సాంఘీక సంక్షేమ శాఖాధికారి చెన్నయ్యతో కలసి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎంఎల్‌ఏ సొంతంగా పనులు ప్రారంభించి అక్కడున్న విద్యార్థులకు 48రోజులలో వసతి గృహంలో ఉన్నటువంటి టాయిలెట్స్ రూమ్స్,కిచెన్ బాగు చేయించటం బాలికల విద్యపట్ల శాసనసభ్యుడుకి గల గుర్తింపుకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్,ఎంఎల్‌ఏ విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్‌మాట్లాడుతూ ప్రభుత్వం రూ.6కోట్లు నిధులుమంజూరు చేసి ఉందన్నారు. శ్రీకాళహస్తిలోని హాస్టల్‌ను ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాల్లో హాస్టళ్ళను తీర్చిదిద్దుతామని వివరించారు.శ్రీకాళహస్తిలో ఏడు హాస్టల్స్ ఉన్నాయని వాటిలో నాలుగు ఎంఎల్‌ఏ సొంత నిధులతో బాగు చేసారన్నారు. మిగిలిన వాటిని త్వరలోనే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి బాగు చేస్తామని కలెక్టర్ వెంకటేశ్వరన్ ప్రకటించారు.శ్రీకాళహస్తి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తాను నెల ముందు పట్టణంలోని హాస్టళ్ళను తనిఖీ చేసామన్నారు. అయితే అక్కడ విద్యార్థులు దయనీయ స్థితిలో చదువుకకుంటున్నారని కనీసం సరైన వసతులు కాదు కదా బాత్‌రూంలకు సరైన తలుపులు కూడా లేదన్నారు. ఈ పరిస్థితి తన నియోజకవర్గంలో ఉండటం తనకు అవమానం అనిపించిందన్నారు.రాబోవు రోజుల్లో జిల్లా కలెక్టర్ సహాయంతో కంప్యూటర్లు,బెడ్లు, ఆర్వో ప్లాంటు,వాషింగ్ ఏరియా, కిచెన్,లు ఏర్పాటుకు భరోసా ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరన్, శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ టి.బాపిరెడ్డి,ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



## గోవిందరాజస్వామి ఆలయంలో కియోస్క్

**తిరుపతి, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్య భక్తులు సులభంగా రూపాయి నుండి లక్షరూపాయల వరకు విరాళాన్ని అందిం చేందుకు వీలుగా టిటిడి తిరుపతిలోని గోవింద రాజస్వామి ఆలయంలో కియోస్క్‌యంత్రాన్ని ఏర్పాటుచేసింది. ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఈ కియోస్క్‌యంత్రం ఆలయంలో బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, ఎస్‌బిఐ డిజిఎం లేఖామీనన్, ఆర్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కాగా ఇప్పటికే టిటిడిలో ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఐదు కియోస్క్‌యంత్రాలు తిరుమల,తిరుపతి,దేవునికడపలోని ఆలయాల్లో వినియోగంలో ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో వేద విద్యార్థుల మృతిపై మాజీ సిఎం జగన్ దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సంతాపం

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలోని సింధనూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు వేద విద్యార్థులు మరణించడంపై మాజీ ఎఈసెం వైయస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబా లను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నుంచి కర్ణాటకలోని హంపీ ఆరాధన కార్యక్రమాలకు వెళ్తుండగా వాహనం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు వేదపాఠశాల విద్యార్థులు , డ్రైవర్ చనిపోయిన ఘటన అత్యంత బాధాకరం. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.

## ఐపిఎస్ అధికారి ఎన్.సంజయ్ బెయిల్‌పై తీర్పు వాయిదా

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఐడీ పూర్వ చీఫ్, ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్ కేసులో ముందస్తు బెయిల్‌పై తీర్పును ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపక శాఖ డీజీగా, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన కాలంలో సంజయ్ తన హోదాను అడ్డుపెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ అధికారులు కేసునమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం సంజయ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న క్రిత్వ్యాప్ సంస్థ డైరెక్టర్లు శరణు వినయకుమార్, పాలవలస వెంకట తులసీరాం, సౌత్రికా సంస్థ డైరెక్టర్లు శరణు సూర్యలలిత వీరమాచనేని శ్రీహరిత దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును వాయిదా వేస రూ.1.75 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపిం చారు. అగ్ని ఎన్వోసీ వెబ్‌సైట్, యాప్ అభివృద్ధి నిర్వహణ , 15 ట్యాబ్‌ల సరఫరా ఒప్పందం పేరుతో సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సీఐడీ తరపున ఎస్సీ, ఎస్టీ ఎట్రా సిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సుల నిర్వహణ ఒప్పందం పేరుతో క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ప్రజాధనం దోచిపెట్టారన్నారు. పనులు పూరి కాకముందే ఒప్పం దం చేసుకున్న వారం రోజుల్లోనే సౌత్రికా టెక్నాలజీస్ సంస్థకు సొమ్ములు చెల్లించారని తెలిపారు. ఆ

## విఐపిలకు సమయంకేటాయింపు: సామాన్య భక్తులకు సుదర్శనం

### సిసి కెమెరాలు:డ్రోన్లతో పర్యవేక్షణ - శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే శివయ్య పండగను నభూతో అన్నట్లు నిర్వహించుటకు చర్యలు తీసుకుంటు న్నామని స్థానికశాసన సభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, ఇఒ టి.బాపిరెడ్డి వివరించారు. బుధవారం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో జిల్లా స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటి వరకు చేపట్టిన పనులను, చేపట్టాల్సిన పనులకు సంబందించి సుమారు మూడు గంటల పాటు సమీక్షించారు. తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోవు మహా శివరాత్రి బ్రహ్మో త్సవాలలో విఐపిలకు ప్రత్యేకంగా ఉదయం సాయంత్రం సమయం కేటాయిస్తామన్నారు. సామాన్య భక్తులకు సుదర్శనమే లక్ష్యంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. సిసి కెమెరాల ఏర్పాట్లు డ్రోన్లతో పర్య వేక్షించనున్నట్లు వివరించారు. శ్రీకాళ హస్తీశ్వరాలయం లో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సామాన్య భక్తులకు సుదర్శనం సత్వర దర్శనానికి అదికారులకు ఆదేశించినట్లు శాసనస భ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు. క్యూలైన్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వచ్చిన భక్తుడు అర్థగంటలో దర్శనం చేసుకొని బయటకు వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాది తాము సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. శివరాత్రి పర్వదినాన 'స్వామి ముందు కూర్చొని ముందు తమ దర్శనం చేసుకునే' వాతావరణం ఉండదన్నారు. శివరాత్రి రోజుల భక్తులువాయులింగేశ్వరుని దర్శించు కునేందుకు ఏర్పాట్లు చేస్తాం తప్పా 'కుటుంబపెత్తనం' ఉండదని సుధీర్‌రెడ్డి వివరిం చారు.శివరాత్రి 13రోజులు 24 గంటలు నీళ్ళు, భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తా మన్నారు. ఈ ఏడాది శివరాత్రికి ప్రముఖ సినీనటులను ఆహ్వానిస్తు న్నట్లు వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా శ్రీకాళ హస్తీశ్వరుని బ్రహ్మో త్సవాలకు సంబంధించి ఉత్తేజంగా చూస్తుంటా రన్నారు. అందుకే ఈ సారి ఏర్పాట్లు చేపడుతు న్నామన్నారు. మరో సమావేశం ఫిబ్రవరి 1న జిల్లా ఇన్‌చార్జి మంత్రి, దేవాదాయశాఖ మంత్రులతో సమీక్ష ఉంటుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీ శ్వరాల యంలో మహాశివరాత్రి బ్రహ్మో త్సవాలకు సంబంధించి 13రోజుల్లో కనీసం పది లక్షల మంది భక్తులు దర్శించు కుంటారనే అంచనాలతో ఏర్పాట్లు చేపడుతు న్నట్లు వివరించారు. ఎక్కడా భక్తులు నిరీక్షించకుండా టిక్కెట్లు కోసం ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత వరకు ఆన్‌లైన్ టిక్కెట్లు జారికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ వివరించారు.

## అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతి నిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శుభవార్తచెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయిం చింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించి నట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలం గా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవు తాయని ఆయన స్పష్టం చేశారు. గతేడాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే. ఇక కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది.

## ఆచార్య బేతవోలు రాంబ్రహ్మంకు డాక్టర్ ఉమర్ ఆలీషా పురస్కారం

### అవార్డుతో పాటు,రూ.50,116 నగదు బహూకరణ



**విజయవాడ, జన వరి22, ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగునాట అత్యం త ప్రతి ష్టాత్మక సాహిత్య అవార్డు" డాక్టర్ ఉమర్ ఆలీషా పురస్కారం ఈ ఏడాది ప్రముఖ సాహితీవేత్త ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు లభించింది.554 ఏళ్ళ కితం పిఠాపురంలో నెలకొల్పబడిన శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠానికి డాక్టర్ ఉమర్ ఆలీషా 1928 నుంచి1945 వరకు షష్ఠ పీఠాదిపతిగా, ప్రముఖ కవిగా తెలుగు సాహిత్యంలో అవధాన ప్రక్రియతో సహ అనేక సంగతుల్లో నిష్ణాతులుగా నిలిచి ప్రసిద్దిపొందారు. ఎంపీగాను సేవలు అందించారు.ఆయన పేరిట గత 35 ఏళ్ళగా సాహితీ సమితి ఏర్పడి కవులను కళాకారులకు పురస్కారాలు అందిస్తున్నారు.ఈ ఏడాది ఈ అవార్డు ఆచార్య బేతవోలుకు లభించింది.విశిష్ట జ్ఞాపిక రూ. 50,116 నగదు పురస్కారంగా అందిస్తారు. ఉమర్ ఆలీషా పురస్కారాలతో లబ్దప్రతిష్టులకు నిర్దేశిత వార్షికాల్లో శ్రీహుస్సేన్ షా కవి పురస్కారాలు సమితి ఆధ్వర్యంలోనే అంద జేస్తారు. ఈ నెల 23న పశ్చిమ గోదావరి భీమవరంలో డాక్టర్ ఉమర్ ఆలీషా 80వ వర్ధంతి, సాహితీ సమితి 32 వార్షికోత్సవ సభలో ఆచార్య బేతవోలు రామబ్రహ్మంకు అవార్డును కేంద్రమంతి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉపసభాపతి కనుమూరు రఘురా మకృష్ణం రాజులు అందజేస్తారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ

నెం.టిఓ/89/2024-25, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 20.01.2025

కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, నరసరావుపేట, పల్నాడు జిల్లా పరిధిలోని 15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద మంజూరైన 01 పనికి అంచనా విలువ: రూ.8.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు తేది: 20.01.2025 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, నరసరావుపేట

DIPR.No.15198/CL/Advt/1/1/2022-23, తేది: 22.01.2025

Unity Small Finance Bank Limited UNITY

నమోదిత కార్యాలయం: బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
కార్పొరేట్ కార్యాలయం: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీన, శాంతాక్రజ్ (E), ముంబై-400 098

డిమాండ్ ప్రకటన 13(2) సెక్షన్ క్రింద

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 ("ది యాక్ట్") క్రింద మరియు ఏర్పాట్లు అనుసరించి మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 ("ది రూల్స్")

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారి అయినందున దిగువ సంతకందారుడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ చట్టం యొక్క 13(2) సెక్షన్ క్రింద నిబంధన 3తో చదువబడే విధంగా డిమాండ్ నోటీస్(లు) జారీ చేసినారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీత(లు)కు సంబంధిత నోటీస్(లు)లో పేర్కొన్న మొత్తం సొమ్మును తిరిగి చెల్లించవలసినదిగా సదరు నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసినారు. నోటీస్(లు)లో కొన్ని పోస్టల్ రిమార్కుల ప్రకారం సర్వ్‌డ్ చేయనందున, కనుక సదరు నోటీస్(లు) రుణగ్రహీత(లు)కు సర్వ్ చేయడానికి ప్రత్యామ్నాయ పద్ధతిగా వార్తాపత్రికల ప్రచురణల ద్వారా సర్వ్‌డ్ చేయడమైనది.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) అల్ జామి ఎగ్జిమ్స్ (రుణగ్రహీత) 2) మహబూబ్ ఖాన్ పటాన్ (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) పట్టాన్ మస్తాని (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 29.10.2022. NPA తేది: 02.01.2025 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005005467 రుణ మొత్తం: రూ.40,94,806.00/- | 06.01.2025, రూ.39,79,287.42/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఏడు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) (03.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల Regn. జిల్లా, బాపట్ల మునిసిపాలిటీ, బాపట్ల (W), గ్రామం, ఇ.నం.649/3, Asst. నం.1019000326, విస్తీర్ణం 387.2 చ.గజాల స్థలం, ఇ.నం.4-8-32 కలిగిన RCC భవనంతో. సరిహద్దులచే ఈ విధంగా: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు: పటాన్ సిరాజ్‌ఖాన్‌కు చెందిన స్థలం, పడమర: మునిసిపల్ రోడ్, ఉత్తరం: పల్లప్రోలు మురళీ కృష్ణకు చెందిన స్థలం, దక్షిణం: మునిసిపల్ రోడ్ పై సరిహద్దులలో 387.2 చ.గజాలు లేదా 323.74 చ.మీటర్ల విస్తీర్ణం యొక్క స్థలం, RCC బిల్డింగ్‌తోసహా.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) అరుణ కిరాణా జనరల్ స్టోర్స్ (రుణగ్రహీత) 2) నెమలికంటి అరుణ (సహ-రుణగ్రహీత) 3) నెమలికంటి సూర్యం (సహ-రుణగ్రహీత & తనఖాదారుడు) మంజూరు తేది: 11.11.2022, NPA తేది: 02.01.2025 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005005816 రుణ మొత్తం: రూ.10,15,170/- | 10.01.2025, రూ.1013931.04/- (రూపాయలు పది లక్షల పదమూడు వేల తొమ్మిది వందల ముప్పై ఒక్కటి మరియు నాలుగు పైసలు మాత్రమే) (07.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: గుంటూరు జిల్లా, తెనాలి ఉప జిల్లా, సికూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, సికూరు గ్రామ కంటకం, ఇ.నం.192, ఇ.నం.1-108 వద్ద ఉన్న ఎక.1-32 సెంట్లులో 145.0 చ.గజాలు లేదా 127.80 చ.మీటర్లు విస్తీర్ణం యొక్క స్థలం RCC బిల్డింగ్‌తో. సరిహద్దులచే ఈ విధంగా: సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం), తూర్పు: పంచాయతీ బజార్-33'.0", పడమర: నెమలికంటి బుజ్జిబాబుకు చెందిన స్థలం-33'.0", దక్షిణం: ఉత్తరం: గేర శ్రీనివాసరావుకు చెందిన స్థలం-39'.9" పంచాయతీ బజార్-39'.6", ఈ సరిహద్దులలో 145.00 చ.గజాలు లేదా 127.80 చ.మీటర్లు విస్తీర్ణం RCC బిల్డింగ్‌తో.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) దిలీప్ సౌండ్ మరియు లైటింగ్ (రుణగ్రహీత) 2) సముద్రాల దిలీప్ కుమార్ (సహ-రుణగ్రహీత) 3) సముద్రాల రాములమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారులు) మంజూరు తేది: 29.09.2023, NPA తేది: 02.01.2025 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005012537 రుణ మొత్తం: రూ.25,29,279/- | 10.01.2025, రూ.2607574.52/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఏడు వేల ఐదు వందల డెబ్బై నాలుగు మరియు యాభై రెండు పైసలు మాత్రమే) (10.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల Regn. జిల్లా, కర్లపాలెం మండలం, బాపట్ల ఉప-జిల్లా, కర్లపాలెం సివారు, ఎం.వి. రాజుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, కర్లపాలెం గ్రామం, సర్వే నం.481/1 కర్లపాలెం సివారు ఎం.వి. రాజుపాలెం గ్రామం, ఇ.నం.6-153, Asst. నం.953 వద్ద ఉన్న 400' చ.అడుగుల RCC బిల్డింగ్‌తో స్థలం, 140 చ.అ. ACC షీట్ మరియు టాయిలెట్స్. సరిహద్దులచే ఈ విధంగా: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: నక్కా రవికుమార్ యొక్క ఆస్తి, పడమర: సముద్రాల రాములమ్మ యొక్క స్థలం, ఉత్తరం: తొట్టెంపూడి మౌనికా రాణి యొక్క ఇల్లు, ఈ సరిహద్దులలో 217.8 చ.గజాలు లేదా 182.95 చ.మీటర్లు యొక్క స్థలం RCC బిల్డింగ్‌తో.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) కరుణమ్మ డైరీ ఫామ్ (రుణగ్రహీత) 2) యరం కరుణమ్మ (సహ-రుణగ్రహీత & తనఖాదారులు) 3) యరం దానియల్ (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 24.06.2023, NPA తేది: 02.01.2025 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005010514 రుణ మొత్తం: రూ.13,37,486/- | 09.01.2025, రూ.13,69,238.28/- (రూపాయలు పదమూడు లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఎనిమది మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) (09.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: Regn. జిల్లా బాపట్ల (R.O.) కర్లంపాలెం మండలం, నర్రావారిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, పెరలి గ్రామంలో ఇ.నం.281/7 వద్ద ఉన్న విస్తీర్ణం యొక్క 193.6 చ.గజాలు, ఎక.06 సెంట్లులో స్థలం, 12-223 ఇ.నం.గల RCC బిల్డింగ్‌తో, Asst. నం.77, ఈ క్రింది సరిహద్దుల విధంగా: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం), తూర్పు: కాగిత దేవిడ్‌కు చెందిన స్థలం, పడమర: కొండముది మరిమ్మకు చెందిన స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: దోనర్స్ యొక్క మిగిలిన విస్తీర్ణం, ఈ సరిహద్దులలో విస్తీర్ణం 193.6 చ.గజాలు లేదా 162.62 చ.మీటర్లు యొక్క స్థలం RCC బిల్డింగ్‌తో

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) ప్రవళిక ప్రథం చికిత్స కేంద్రం (రుణగ్రహీత) 2) పొటర్లాంక ప్రమీల (సహ-రుణగ్రహీత & తనఖాదారులు) 3) పొటర్లాంక కోటేశ్వర రావు (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 29.09.2023, NPA తేది: 02.01.2025 రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005013033 రుణ మొత్తం: రూ.25,70,012/- | 10.01.2025, రూ.2668706.79 (రూపాయలు ఇరవై ఆరు లక్షల అరవై ఎనిమది వేల ఏడు వందల ఆరు మరియు డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) (10.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: గుంటూరు జిల్లాలో ఇప్పుడు బాపట్ల జిల్లా, రేపల్లె ఉప-జిల్లా, నాగారం గ్రామ పంచాయతీ ఏరియా, నాగారం గ్రామం, ఇ.నం.197/1 వద్ద ఉన్న (ఎక.1.22 సెంట్లులో ఎక.0.05 సెంట్లు విస్తీర్ణం స్థలం RCC బిల్డింగ్‌తో ఇ.నం.4-69 కలిగి ఉన్నది. సరిహద్దులు ఈ విధంగా: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం), తూర్పు: 20 లింక్స్ వెడల్పు బజార్-50 లింక్స్, పడమర: పోలకం శ్రీనివాసరావుకు చెందిన ప్రహరీ గోడ-50 లింక్‌లు, ఉత్తరం: పాగోలు సాంబశివరావుకు చెందిన స్థలం-100 లింక్‌లు, దక్షిణం: ఇంకొల్లు మల్లిఖార్జునరావుకు చెందిన భూమి-100 లింక్‌లు.

| రుణగ్రహీత(లు) పేరు & రుణ అకౌంట్ వివరాలు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం |
| --- | --- |
| 1) బక్కా నాగమణి (రుణగ్రహీత & తనఖాదారులు) 2) బక్కా సిద్దా రెడ్డి (సహ-రుణగ్రహీత) మంజూరు తేది: 16.08.2023, రుణ ఖాతా నం:- USFBVJWLOAN000005011647 రుణ మొత్తం: రూ.20,63,342/- NPA తేది: 02.01.2025 | 09.01.2025, రూ.21,52,183.50/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల యాభై రెండు వేల ఒక వంద ఎనభై మూడు మరియు యాభై పైసలు మాత్రమే) (08.01.2025 నాటికి) మరియు వడ్డీ & ఇతర చార్జీలు |

సెక్యూర్డ్ ఆస్తులు: బాపట్ల జిల్లా, బాపట్ల Regn. జిల్లా, కర్లపాలెం మండలం, కొత్తనందాయపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, కర్లపాలెం గ్రామం, ఇ.నం.141/1 వద్ద ఉన్న విస్తీర్ణం 193.6 చ.గజాల స్థలం RCC బిల్డింగ్‌తో, ఇ.నం.2-181 కలిగి ఉన్న Asst. నం.200, సరిహద్దులు ఈ విధంగా: సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు: నవనం శ్రీనివాస రెడ్డి యొక్క అస్తి, పడమర: పంచాయతీ రోడ్, ఉత్తరం: ఏట్ర శ్రీనివాసరెడ్డికు చెందిన స్థలం, దక్షిణం: ఏట్ర సుధాకరరెడ్డికు చెందిన ఇంటి స్థలం, ఈ పై సరిహద్దులలో విస్తీర్ణం యొక్క 193.6 చ.గజాలు లేదా 161.86 చ.మీటర్ల యొక్క స్థలం RCC బిల్డింగ్‌తో.

పైన పేర్కొన్న రుణ బకాయిలు 60 (అరవై) రోజుల కాలంలో చెల్లించడంలో విఫలమైనచో, దిగువ సంతకందారుడు చట్టం యొక్క ఏర్పాట్ల క్రింద పై సెక్యూర్డ్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌కు చేయవలసి ఉంటుంది. చట్టం యొక్క 13(13) సెక్షన్ ప్రకారం మీరు సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు అనగా లేదా బదిలీలు, విక్రయం, లీజు లేదా మరేవిధానానికైనా సంబంధించిన ఆస్తులకు నిషేధించబడినారని గమనించవలెను. ఎటువంటి అతిక్రమణలు చేసిన చట్టం క్రింద నేరంగా పరిగణించబడి శిక్షించబడుదురు. దిగువ సంతకందారునితో డిమాండ్ నోటీస్ యొక్క కాపీ అందుబాటులో ఉన్నది. మరియు రుణగ్రహీత(లు) కావాలని భావించినట్లయితే దాన్ని దిగువ సంతకందారుని నుండి ఏ పని రోజునైనా కార్యాలయ సాధారణ పనివేళలలో పొందవచ్చును.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేది: 23.01.2025 యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నేరం చేసిన వాడిని శిక్షించడమే ప్రధానం కాదు. ఆ నేరం చేయడానికి ఏ పరిస్థితులు అతన్ని పురికొల్పాయో వాటిని తొలగించడం ప్రధానం.

-ఎమ్.ఎన్.రాయ్

# భూగర్భజల సంక్షోభం?

నీటిని నీలిబంగారం అంటారు. వాస్తవంగా చెప్పాలంటే అసలు బంగారం కన్నా నీలి బంగారమే అత్యంత విలువైంది. గొంతు తడారి పోతున్న వ్యక్తికి కావల్సింది గుక్కెడు నీళ్లే తప్ప బండెడు బంగారం కాదు. దురదృష్టం ఏమిటంటే వేసవిలో నీరు గగనమైపోతున్నది. వర్షాకాలంలో అంచానకు మించి వర్షాలు కురుస్తున్నా వేసవి వచ్చేసరికి నీటికష్టాలు ఇబ్బడిముబ్బడిగా ఏర్పడుతున్నాయి. ఈసారి కూడా ఎండాకాలంలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చే పరిస్థితులు గోచరిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో భూగర్భ మట్టాలు యేడాదియేడాదికి దిగజారిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా కూడా భూగర్భజలాల వాడకం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఇందులో ఎనభై శాతానికిపైగా వ్యవసాయానికి,పదిహేను శాతం పరిశ్రమలకు, తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి వినియోగించుకుంటున్నారు. వినియోగం నానాటికీ తీవ్రస్థాయిలో పెరుగుతున్నప్పటికీ ఆ మేరకు భూగర్భ జలాల భర్తీకి ప్రయత్నాలు జరగకపోవడంతో మట్టాలు నానాటికీ తగ్గిపోతున్నాయి. మరొకపక్క గోదావరి, కృష్ణా, గంగా, యమున, కావేరి లాంటి జీవ నదుల నుండి కోట్లాది ఎకరాలకు సరిపడే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. ప్రపంచంలో ఎక్కడలేని విధంగా దాదాపు మూడువందల ఘనపుకిలో మీటర్లకుపైగా భూగర్భజలాలు భారత్‌లో వినియోగించుకుంటున్నారు. దేశంలో ఆరువేల ఐదువందల డెబ్భైరెండు భూగర్భజలాల బ్లాకులు ఉండగా, వీటిలో మూడో వంతు బ్లాకుల్లో అవసరానికి మించి భూగర్భజలాలు తోడేస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మిగతా బ్లాకులు పరిధిలోకి చేరుకొని దేశంలో భూగర్భజలాలు మరింత అడుగంటిపోతాయి. భారత్‌లో బోరుబావుల సంఖ్య గత అరవైయేళ్లలో దాదాపు నూటయాభై రెట్లుపైగా పెరిగింది. ఇంకా పెరుగుతూనే ఉన్నది. వీటివల్ల కోట్లాది మంది సన్నకారు, చిన్నకారు రైతులు లాభపడిన మాట వాస్తవమే అయినా నీటి సంరక్షణ పద్ధతులు పాటించకుండా పొదుపు విస్మరించడంతో నానాటికీ బోరుబావుల మీద అధికంగా ఆధారపడే పరిస్థితి అనేక అనర్థాలకు దారితీస్తుందని భూగర్భ శాస్త్ర నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. భూగర్భ జలాలను వృధాచేయడం కూడా పెరిగిపోతున్నది.పంజాబ్‌లో డెబ్భైఐదు శాతం, రాజస్థాన్‌లో అరవైశాతం, కర్ణాటకలో, తమిళనాడుల్లో నలభైశాతంపైగా భూగర్భజలాలు వాడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరో రెండు దశాబ్దాల్లో దేశ వనరుల్లో అరవైశాతంపైగా హరించుకుపోతాయని ప్రపంచబ్యాంకు గతంలో ఒక నివేదికలో హెచ్చరించింది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో యేటా అరవైలక్షల కోట్ల లీటర్ల మేర భూగర్భజలాలను తోడేస్తుండడంతో సముద్ర మట్టాల్లో దాదాపు ఐదుశాతం పెరుగుదల నమోదు అవుతుందని గతంలో జరిపిన అధ్యయనంలో వెల్లడయింది. మరొకపక్క దేశంలో అధికశాతం జిల్లాల్లో భూగర్భజలాలు తాగుయోగ్యమైనవే కావని, కేంద్రప్రభుత్వం అంగీకరించడం కలవరపరిచే పరిణామమే. గతంలో ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం 254 జిల్లాల్లోని భూగర్భ జలాల్లో ఇనుము 224 జిల్లాల్లో ఫ్లోరైడ్, 162 జిల్లాల్లో క్షారత, 34 జిల్లాల్లో భూగర్భజలాలలో పాషాణస్థాయి అధికంగా ఉన్నట్లు వెలుగుచూసింది. రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. ముఖ్యంగా పాషాణం లాంటి లోహాలను భూగర్భజలాల నుంచి తొలగించడం కష్టతరంగా మారుతుందని అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి.ఉచిత విద్యుత్ సరఫరాకూడా బోరుబావుల సంఖ్య పెరగడానికి కారణం అవుతున్నది. చట్టాలు, నిబంధనలు ఎన్ని ఉన్నా అంతగా అమలు కాకపోకవడం కూడా మరొక కారణంగా చెప్పొచ్చు. ఇక కొన్ని పరిశ్రమలు ప్రధానంగా శీతలపానీయాలు, మద్యం తయారీ కంపెనీలు భారీ స్థాయిలో భూగర్భజలాలను వినియోగించుకుంటున్నాయి. ఇంకొక పక్క దేశవ్యాప్తంగా మునిసిపాలిటీల్లో కూడా వాడకం పెరిగిపోతున్నది. పాలకులకు చిత్తశుద్ధి, ప్రజల్లో అవగాహన లోపించిన కారణంగానే భూగర్భజలాల సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తుందనే ఆందోళనలను తోసిపుచ్చలేం. భూగర్భ జలాల మట్టాల పెంపునకు దేశవ్యాప్తంగా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. తెలంగాణ ప్రభుత్వం గతంలో మిషన్ కాకతీయ కార్యక్రమం తర్వాత చెరువులు, కుంటల్లో పూడికలు తీయించి మరమ్మత్తులు చేయించడంతో చాలా ప్రాంతాలలో భూగర్భజలాలు కొంతమేరకు పెరిగాయని చెప్పొచ్చు. కానీ అవి వాడుతున్న భూగర్భ జలాల మట్టాల ను భర్తీ చేయలేకపోతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాంతాలకు మంచినీటి సమస్య తీవ్రరూపం దాలు స్తున్నది. కోట్లాది మంది ప్రజలు పడరానిపాట్లు పడుతు న్నారు. దాహం తీర్చుకునేందుకు అందుబాటులో ఉన్న కలుషిత నీరు తాగి రోగాల బారిన పడుతున్నారు. కేవలం కలుషిత నీరువల్లనే దాదాపు ఇరవైఎనిమిది రకాల వ్యాధులు సంభవిస్తున్నాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. మరొకపక్క దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. యేడాది యేడాదికి ఆ వ్యాపారం విస్తరించిపోతున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇప్పటికీ ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు అందించలేని దురదృష్టపు పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలి.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

అతిథి అంటే ఇంటికొచ్చిన బంధువు మాత్రమే కాదు. ఆకలి బాధతో మిమ్మల్ని ఆశ్రయించిన ప్రతిజీవి, పశుపక్ష్యాదులు సైతం అతిథులే.



వి.జాన్సన్

# ప్యాకేజీలతో సరా! సొంత గనులివ్వరేం!

**విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపు చర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారం కాదు.**

చిమ్మె.జాన్ బర్నబాస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరు దశాబ్దాల క్రితం అమృతరావు అనే దళితుడు నిరాహార దీక్ష చేయగా 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' అంటూ పెద్ద ఉద్యమానికి దారితీసింది. అప్పటి విశాఖ పట్టణం, లోక్‌సభ సభ్యుడు తెన్నేటి విశ్వనాథం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు కోసం కమిటీల్వ ఏర్పడి నిరాహార దీక్షా శిబిరాలు అన్ని పట్టణాలలో ఏర్పాటు చేశారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు తీవ్రమైన నిరసనలు చేపట్టారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రజలు ప్రాణాలర్పించారు. సుదీర్ఘమైన పోరాటంతో దిగివచ్చి ఆనాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్‌కు ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించి విశాఖ పట్టణంలో ఏర్పాటుకు అంగీకరించింది. ఇలా పోరాట ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్‌పరం చేయడానికి కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తుండడంతో తెలుగు ప్రజలు తీవ్ర ఆవేదన చెందారు. దాదాపు ఐదు సంవత్సరాల నుంచి విశాఖపట్టణంలో నిరసనలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, సభలు అన్నీ ఏర్పాటు చేశారు. అందులో పనిచేస్తున్న కార్మికులు, వాటి అనుబంధ సంఘాలు వారికి సంఘీభావం తెలుపుతున్న ప్రజలు ప్రజాసంఘాలు ఆందోళనతో పాల్గొంటున్నారు. దాదాపు వెయ్యిరోజుల నుంచీ నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. తాజాగా ఈ నిరసనలను శాంతింప చేయడానికీ, ప్రజలను మభ్యపెట్టడానికే కేంద్రప్రభుత్వం 11వేల 500 కోట్ల నిధులతో ఒక ప్రత్యేక ప్యాకేజీని ఈ ఉక్కు ఫ్యాక్టరీని ప్రకటించింది. కానీ వాస్తవానికి ఉక్కు ఫ్యాక్టరీకి కావలసింది ప్యాకేజీలు కాదు సొంత గనులు కావాలి. రాష్ట్రానికి సమీపంలో ఉన్న ముడిఖనిజం గనులతోనే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పునరుజ్జీవింప చేసే విధంగా యోచించాలి. అదే ఆంధ్ర ప్రజల ఆకాంక్ష. కేంద్రప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీకేవలం కంటి తుడుపు చర్య మాత్రమే. ఈప్యాకేజీని రాష్ట్ర ప్రజలు అంగీకరించడం లేదు. ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే దానిని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేట్‌పరం చేయబోమనే ప్రకటన ఇంత వరకూ కేంద్రప్రభుత్వం చేయడం లేదు. తెలుగుదేశం జనసేన, భారతీయ జనతా ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కలిసివచ్చే లోక్‌సభ సభ్యుల మద్దతుతో కేంద్రప్రభుత్వాన్ని ఇప్పుడే ఒప్పించాలి. కేంద్రప్రభుత్వం ఆధారపడి ఉన్నది కాబట్టి ఈ సమయంలో కాకుండా భవిష్యత్తులో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ మాటను అంగీకరించే పరిస్థితిఉండదు. కేంద్రప్రభుత్వం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇచ్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కూడా ఆమోదించింది. దీనికి అనుకూల మీడియా కేంద్రం 'విశాఖ ఉక్కుకు ప్రత్యేక ప్యాకేజీ' అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. కేంద్రం నిర్ణయాన్ని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటిస్తూ 'ఇది భారీ పునరుద్ధరణ ప్యాకేజీ స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కుపోర్ట్ ఆథారిటీ స్టీల్‌ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్లతరబడి సమస్యలు వేధిస్తున్నాయి.విశాఖ ఉక్కును ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణమే అమలులోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి. ఆగస్టు నాటికి మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోనికి వస్తాయి. ముడి ఖనిజం కోసం ఎన్ఎమ్‌డిసితో చర్చి



స్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కుది కీలకపాత్ర. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలకపాత్ర. అంటూ అధికారికంగా కేంద్రమంత్రి ప్రకటించారు. అయితే ఆచరణలో కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని గౌతమ్ అదానీకి అప్పచెప్పడానికి గత నాలుగు సంవత్సరాలుగా తీవ్ర ప్రయత్నం చేసిన నేపథ్యంలో తాజా ప్రకటన కాస్త ఊరట నిచ్చిందనుకున్నా ఉక్కు ఫ్యాక్టరీ భవిష్యత్‌పై ఇంకా ఆందోళన తొలగలేదు.విశాఖఉక్కు ఫ్యాక్టరీని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాతో విలీనం చేయడానికి కేంద్రప్రభుత్వం ఎందుకు వెనుకాడుతోంది? ఈ ప్రశ్న ఉదయిస్తోంది. విశాఖఉక్కును బలోపేతం చేయడానికి అవసరమైన గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకుండా ఒకరకంగా విశాఖ ఉక్కును బలహీనపరుస్తున్నదనే చెప్పాలి. బలోపేత చర్యలు చేపట్టకుండానే ఇప్పుడు ప్యాకేజీ ప్రకటించింది. ఎంతో మంది కార్మికులు విశాఖ ఉక్కు నిలబెట్టుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గతఐదు సంవత్సరాల నుంచి కేంద్రప్రభుత్వ చర్యలను తిప్పికొడుతున్నారు. ప్రజాపోరాటాలకు భయపడే కేంద్రప్రభుత్వం ఈ ప్యాకేజీ ప్రకటించింది.ఒక పథకం ప్రకారం మోడీప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నష్టాల్లోకి నెడుతున్నదనే సందేహం రాక మానదు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని నిలబెట్టేందుకు మద్దతు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతకు ముందు అధికారంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డి కూడా విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు కృతనిశ్చయంతో ప్రయత్నం చేయలేదు. ప్రతి సంవత్సరం 7:3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖఉక్కు కర్మాగారం 2023-24లో రూ.4,848.86కోట్లు, 2022-23లో రూ. 2,858.74 కోట్లు నష్టాన్ని మూటగట్టుకొన్నది. ఉక్కు ఉత్పత్తి కొరకు పెట్టుబడి కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. కర్మాగారం నడవడానికి చేసిన అప్పులు పెరగడం, తగినంత ముడిసరుకులు లేకపోవడం, ఇతర సమస్యలు దీనికి అదనం. ఉత్పత్తిలో విశాఖ స్టీల్ ప్లాంట్ 120 శాతం రేటింగ్ సామర్థ్యంతో ప్రసిద్ధి చెందింది. గతంలో లాభాలు ఆర్జించింది. పాత ఆర్థిక వనరులను ఉపయోగించి ఉత్పత్తి 3.4మిలియన్ టన్నుల నుంచి 7:3మిలియన్ టన్నుల సామర్థ్యానికి పెరిగింది.మూలధన పెట్టుబడి, ముడిసరుకు సరిపడినంత సమకూరకపోవడంతో ప్రస్తుతం 50శాతం సామర్థ్యంతోనే నడుస్తున్నది. ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా పునరుద్ధరిస్తే వీలైనంత త్వరగా లాభాల్లోకి వస్తుంది.దీనికోసం వెంటనే మూలపెట్టుబడిని ఏర్పాటు చేసి అవసరమైన బ్యాంక్ రుణాలు తీసుకునేందుకు 'లెటర్ ఆఫ్ కంఫర్ట్' జారీ చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మినహా దేశంలో అన్ని ఉక్కు కర్మాగారాలకు 'కాప్టివ్ మైన్స్' (మూల గనులు) ఉన్నాయి. ప్లాంట్ నిరంతరం పని చేయడానికి వీలైనంత ఎక్కువ బఫర్ స్టాక్‌ను ఉంచుకోవడానికి వీలుగా వెంటనే ఇనుప ఖనిజం గనులను కేటాయించవలసిన అవసరం ఉంది. విశాఖఉక్కు కర్మాగారానికి సొంతంగా గనులు కేటాయించడం అవసరం. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పకుండా కేంద్రప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తామని ఎన్నికలసమయంలో ఇచ్చినహామీని నిలబెట్టుకోవాలి.ప్యాకేజీ ప్రకటించడం కేవలం కంటితుడుపుచర్య మాత్రమే. స్టీల్ ప్లాంట్‌కు ఉన్న సమస్యలకు అది ఎంత మాత్రమూ శాశ్వత పరిష్కారంకాదు. ఇచ్చిన ప్యాకేజీ కేవలం రెండులేదామూడు నెలలకు మాత్రమే సరిపోతుంది. ప్యాకేజీలతో ఒరిగేదేమీ లేదు. స్టీల్‌ప్లాంట్‌కు 17వేల కోట్ల రూపాయలు అప్పులున్నాయని చెప్పుతున్న ప్రభుత్వం ప్యాకేజీ పేరుతో కేవలం 11,500కోట్ల రూపాయలు కేటాయించడం సమస్యకు పరిష్కారంకాదు.విశాఖస్టీల్ ప్లాంట్‌ను కాపాడడానికి కేంద్రప్రభుత్వం 'కాప్టివ్‌మైన్స్' కేటాయించి స్టీల్‌అథారిటీ ఆఫ్‌ఇండియాలో విలీనం చేయడం ఒక్కటే శాశ్వతపరిష్కార మార్గం. ●

# పర్యాటక రంగంపై యుద్ధాల ప్రభావం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం ఎప్పుడు ఆగుతుందో తెలియదు కాని రోజుకో మలుపు తిరుగుతోంది. ఇరు పక్షాలు మాటల తూటాలు పేలుస్తున్నాయి. ఒకరి కీలక ప్రాంతాలపై మరొకరు దాడి చేశామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కి మాట్లాడుతూ 38 వేలకు పైగా శత్రు సైన్యం ను హతం చేశాం అని చెప్పారు. రష్యా ప్రధాన భూభాగం ఖిక్స్క్ లో ఉక్రెయిన్ దళాలు ఉధృతంగా పోరు సల్పుతున్నాయి. మా దాడిలో రష్యా సైన్యం ఉత్తర కొరియా సైన్యం మరణించారు. అదే సమయంలో రష్యా కూడా మేము ఉక్రెన్ సైనికులను తమ బలగాలు హతమార్చాయని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు పరస్పర ప్రకటనలు చేయడం చూస్తున్నదే. ఇద్దరిలో ఎవరిది పై చేయో అర్థం కావడం లేదు. ప్రోక్రోస్క్ ప్రాంతంలో రెండు దీటుగా పోరాడుతున్నాయి. ఫలితంగా ఉక్రెన్ లోని ఖర్కివ్, సుమి ప్రాంతాలలో రష్యా బాంబులు వేస్తోందని ఉక్రెన్ ఆరోపించింది. ఇది ఇలా ఉండగా రష్యా మిలిటరీ ఆస్తులు ధ్వంసం చేశామని జెలెన్ స్కి ప్రకటించారు. వెంటనే రష్యా కూడా ఓ ప్రకటన జారీ చేసింది. ఉక్రెన్ మాపై ప్రయోగించిన అమెరికా క్షిపణులను, డ్రోన్లను కూల్చి, కోలుకోలేని దెబ్బ తీశామని రష్యా ప్రకటించింది. ఇలా రెండు దేశాలు వ్యూహ ప్రతివ్యూహాలతోనే సరిపెట్టుకుంటున్నాయి. దేశ క్షేమంకోసం ఎవరూ చూడటంలేదు. ఇక అభివృద్ధి ఎక్కడ ఉంటుంది. ఎవరి భూభాగాల పరిరక్షణకు వాళ్లు మార్గం సుగమం చేసుకుంటున్నారు. రెండు దేశాలు ఏభూభాగంపై దాడి చేద్దామా అనే సమాలోచనలు చేస్తున్నారు కాని శాంతికి అడుగు ముందుకు పడటం



లేదు.అసలు ఆదిశలో అవి ఆలోచించడం లేదు, ప్రయత్నాలు చేయడంలేదు. రెండు దేశాలు కూడా ఏ కీలక ప్రాంతంపై దాడిచేద్దామా అనే ఆలోచనతో ఉన్నాయి. ఇటువంటి సమయంలోరష్యాను దర్శించటానికి ఇక పర్యాటకులు ఎలా వస్తారు. అదేవిధంగా ఉక్రెయిన్‌లో వైద్య విద్యను అభ్యసించటానికి విదేశీ విద్యార్థులు ఎలా వస్తారు? రెండు దేశాలు గణనీయ మైన ఆదాయాన్ని కోల్పోతున్నాయి. రష్యాలో పర్యాటకులు ఎవరూ అడుగు పెట్టడం లేదు. ఉక్రెన్ లోని మెడికల్ కళాశాలలో కూడా విదేశీ విద్యార్థులు లేరు. పోరు తగ్గి మాములు పరిస్థితులు వచ్చినా కొంత కాలం ఎవరూ ఆయా దేశాలలో అడుగు పెట్టరు. ఎందుకంటే పునర్నిర్మాణ పనులలో అవి నిమగ్నమై ఉంటాయి. విదేశీ ధనం రావాలి అంటే రెండుదేశాలు శాంతి వాతావరణం నెలకొల్పాలి. వీటి సయోధ్యకు అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏ విధమైన చర్యలు తీసుకుంటాడో, ఒక వేళ యుద్ధం ఆగితే అతని చొరవతోనే ఆగిపోవాలి. ఉక్రెన్ కు ఆయుధ సరఫరా ఇక అందించం,శాంతి కోసం ప్రయత్నం చేస్తాం అందుకు ఇతర దేశాలు కూడా కలసిరావాలి అని పిలుపు ఇవ్వవచ్చు. దీనికి భారత్ సంసిద్ధతవెలిబుస్తుంది.రష్యా కూడా యుద్ధాన్ని సమాప్తిచేసి దెబ్బతిన్న ఉక్రెన్‌కు ఆర్థిక సహకారం అందచేసి తన ఉదారతను చాటుకోవాలి. ఉక్రెన్ కూడా చేతనైనంత సహాయ,సహకారాలు రష్యాకు అందచేయాలి.రెండు దేశాలు చాలా వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయి కాబట్టి, ఒకరికొకరు దాడి,ప్రతిదాడి చేసుకోకుండా దేశం ,పౌరులకోసం, ప్రగతి, అభివృద్ధి, శాంతి కోసం అడుగు ముందుకు వేయాలి. ●

# నిరుద్యోగుల ఆశలు తీరేనా?

శ్రవణ్ కుమార్

మన దేశంలో మిగితా రాష్ట్రాలు భౌగోళికంగా ఏర్పడితే, తెలంగాణ ఒక భావోద్వేగా రాష్ట్రం. కదిలిస్తే ఇక్కడ అమర వీరుల తల్లుల కన్నీళ్లు కన్పిస్తాయి. నీళ్లు, నిధుల కోసం నాయకులు కొట్లాడితే కొలువులే కొలమానంగా తొలి నుండి తుది తెలంగాణ ఉద్యమంలో కొట్లాడింది విద్యార్థులే. తెలంగాణ వస్తే కోరుకున్న కొలువు వస్తదని,గొప్పగా బతుకుతాం అని విద్యార్థులు తమ జీవితాలని లెక్కచేయకుండా, ప్రాణాలని పణంగా పెడితే ఆ త్యాగాల పునాదులపై తెలంగాణ పురుడుపోసుకున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తొలి ఫలితం విద్యార్థులకే దక్కాలి. అది వారిహక్కు కూడా. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నిరాశనీ, అసంతృప్తినీ, ఆందోళనీ అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు పదేపదే మాది నిరుద్యోగుల ప్రభుత్వం అని, మా ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల బాధలు, సమస్యలు వినడానికి సిద్ధంగా ఉన్నదని ప్రకటించడం అంటే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై సీరియస్‌గా ఉందనే విశ్వాసాన్ని నిరుద్యోగులకి కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తనమేనిఫెస్టోలో పెట్టిన 2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండరు అనేది ఒక సంచలనం. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలని శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందిగా జాబ్ క్యాలెండరు అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. టీజీపిఎస్సీ ఛైర్మన్ పదవీకాలం పూర్తి కాకముందే కొత్త ఛైర్మన్‌ని నియమించడం మంచి పరిణామం.కోచింగ్ సెంటర్ల దోపిడీ నుండి గ్రామీణ పేద విద్యార్థులకీ విముక్తి కల్పించి, తల్లిదండ్రులకి లక్షల రూపాయల కోచింగ్ ఫీజు భారం తగ్గించేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తాం అని ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుత జాబ్ క్యాలెండరు అమలుకు ముందే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత ఖరీదైనా కోచింగ్‌ని ఉచితంగా అందించడంతోపాటు వసతి సౌకర్యం కల్పించాలి. కమ్మటి మాటలతో కడుపు నింపుతున్నదని,కానీ కొలువులు ఇవ్వకుండా కాంగ్రెస్ నిరుద్యోగులని నిలువునా మోసం చేస్తున్నదని నిరుద్యోగులంతా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. సంవత్సరం తిరిగేలోపే ఇచ్చిన హామీలని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం నిరుద్యోగులని నమ్మించి మోసం చేసిందని నిరుద్యోగులంతా భగ్గుమంటున్నారు. కొలువుల కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పైకోటి ఆశలు నిరుద్యోగులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తి అయ్యింది. రెండులక్షల ఉద్యోగాలు దేవుడెరుగు, 12వేల ఉద్యోగాలు ఇచ్చి 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రభుత్వం చెప్పుకుంది. ఇచ్చింది లేదు ఇచ్చేది లేదు అయినా నాయకులు పోటాపోటీగా కృతజ్ఞత సభలు ఎందుకు పెడుతున్నారో అర్థంకావడం లేదు. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదు, చదువుకున్న వారిని కూడా సునాయసంగా మోసం చేస్తాం అంటే ఎలా?ఉద్యోగాల ఊసే లేదు. గౌరవ ముఖ్యమంత్రి పదేపదే చెప్తున్నా 55000 ఉద్యోగాల రికార్డు గురించి పరీక్ష రాసిన నిరుద్యోగులకి, పరీక్ష పట్టిన ప్రభుత్వానికి తెలుసు కానీ సామాన్య ప్రజలకి తెలియదు. ఇదే వాళ్ల బలం. పదేపదే రికార్డు స్థాయిలో ఉద్యోగాలని భర్తీ చేస్తున్నాం అని చెప్తూ ఇటు ప్రజల దృష్టిని ఆకర్షిస్తూ, అటు జాబ్ క్యాలెండరు, 2లక్షల ఉద్యోగాలని తొక్కిపెడుతు



న్నారు. చివరికి అప్పులంటూ, వర్గీకరణ అంటూ కాలయాపన చేస్తున్నారని నిరుద్యోగులంతా ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ఉద్యోగాల భర్తీవిషయంలో ఎస్సీ వర్గీకరణఅడ్డంకి కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుచేస్తాం అంటూనే జాబ్ క్యాలెండరుని ఇటీవల విడుదల చేసింది. జాబ్ క్యాలెండరు అమలులో,ఉద్యోగాల భర్తీ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోరాని అడ్డంకి తెలంగాణలో ఎందుకు వస్తున్నది?. నిరుద్యోగులు ఎన్నో కలలు కన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలని,జాబ్ క్యాలెండరు ద్వారా భర్తీ చేస్తుందని అనుకున్నారు. అంతే కాని అప్పులతో నిరుద్యోగుల జీవితాలని ముడివేయడం నిజంగా బాధాకరం.ప్రస్తుతం ఉన్న అప్పులు గత ప్రభుత్వం చేసిన అప్పులే,అయినా అప్పటి ప్రభుత్వం మీద ఉద్యోగాలు భర్తీ చేయడంలేదు అని ప్రస్తుత ప్రభుత్వ పెద్దలుపోరాడారు కదా, కొట్లాడారు కదా?అప్పుడు మీరు అప్పులతో ఉద్యోగాలని ఎందుకు ముడిపెట్టలేదు? మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాలని భర్తీ చేయాలనీ నిరుద్యోగులంతా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రిటైర్మెంట్ వయస్సు పెంపు చేస్తున్నట్టు,ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనలని సిద్ధం చేయాలనీస్వయంగా ముఖ్యమంత్రి ఆదేశించడంతో మళ్లీ నిరుద్యోగులలో తీవ్ర నిరాశ నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొలువు వస్తదనీ అనుకున్న నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే, ప్రభుత్వం ఇచ్చిన హామీనీ నిరవేర్చకుండా రిటైర్మెంట్ వయస్సు పెంపు అనేది నిరుద్యోగుల కలలకి మరణ శాసనమే. యేండ్లకేండ్లు కుటుంబాలకి దూరంగా,అర్థ ఆకలితో, అగ్గిపెట్టే అంత సైజు గదిలో ఉంటూ, అప్పులు చేస్తూ పోటీ పరీక్షలకి ప్రాణం పెట్టి చదివే నిరుద్యోగులపై కోలుకోలేని విధంగా కాంగ్రెస్ చేస్తున్న మోసంపై పోరాటం చేయాలనీ నిరుద్యోగులంతా నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఆర్థిక ఇబ్బందులు అనే కారణంతో ప్రభుత్వం రిటైర్ అయ్యే ఉద్యోగుల అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం ఇలా ప్రభుత్వమే నిరుద్యోగుల ఉద్యోగ కలలని సమాధి చేస్తదని ఊహించలే. పేదరికం కారణంగా తల్లిదండ్రులకి ఆర్థిక భారం కాకూడదనే కారణంతోట్యూషన్ చెప్పడమో, రోజంతా క్యాటరింగ్ వెళ్లడమో, కరపత్రాలు పంచడమో, రాపిడో, జొమాటో, స్విగ్గివంటి పనులు చేస్తూ దయానియా పరిస్థితిలో, బాధని భరిస్తూ,దుఃఖన్ని దిగమింగుతూ పోటీ పరీక్షలకి సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వం నిరంకుషంగా ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచడంపై రానున్న రోజులలో ఈ సమస్యపై మరో తెలంగాణ తరహా ఉద్యమం చేయాలనే ఆలోచనలో నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకి ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, ఇలా ఉద్యోగాల వయస్సు పెంచుకుంటూఉన్న ఉద్యోగాలని, జాబ్ క్యాలెండరు అమలు చేయకుండా ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని, అవసరమైతే త్వరలో ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో ఢిల్లీ ఓటర్లకి వివరించాలని నిరుద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన గ్రూప్ 1 ఉద్యోగాలనీ ప్రభుత్వం ఏదోతప్పుడు జీవో 29 తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీల ఉద్యోగాలని లక్కోవాలనీ చూస్తున్నది. ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన జీవో 29తీసుకువచ్చిందని నిరుద్యోగులంత ప్రభుత్వంపై పోరాడారు. ఇ జీవో 29ప్రత్యేకత ఏమిటంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ పాటించకుండా కేవలం మెరిట్‌కే ప్రాధాన్యతఇవ్వడంవల్ల ఎస్సీ,ఎస్టీ,బీసీ వంటి బలహీన వర్గాల వారి కలలకి మరణశాసనం జీవో29. ఇప్పటికి జీవో 29 రాజ్యాంగబద్ద మని హై కోర్ట్‌కానీ, ఏన్యాయస్థానం తెల్చాలే. కేవలం సాంకేతిక కారణంతో, కేసువేయడంలో జాప్యం అనే కారణంతో హై కోర్ట్ 29పై ఉన్నకేసులన్నింటిని కొట్టివేసింది. నిరుద్యో గమే లేని తెలంగాణకోసం ప్రభుత్వం కృషి చేయాలి. ఎప్పటికప్పుడు ఖాళీఅయ్యే ప్రతి ఉద్యోగాన్ని, భర్తీ అయ్యేలా ప్రభుత్వం కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## ఏమిటీ హత్యలు, ఆత్మహత్యలు?

ఇవి కొత్త కాకపోయినా ఈ మధ్య మరీ ఎక్కువయ్యాయి. భార్య భర్తలు మస్పర్థలతో పవిత్ర వివాహ బంధానికి ఏమాత్రం విలువనివ్వక ఒకరినొకరు చంపుకుంటున్నారు. ఇక ప్రేమించలేదని, పెద్దలు ఒప్పుకోలేదని,పరువు హత్యలు.ఇలా బహురూపాలలో జీవితాలు నాశనమైపోతున్నాయి. పిల్లలు సెల్ ఫోన్లను వదలటం లేదు. మందలిస్తే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.వీరికి ఫోన్లను అలవాటు చెయ్యొద్దు మొర్రోఅనిమేధావులు పేపర్లలో టీవీలలో మొరపెట్టినా కన్నవారికి జ్ఞానోదయం కాకపోవటం మిక్కిలి విషాదకరం.ఇకపోతే కోల్‌కతాహాస్పిటల్ హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కు చనిపోయే వరకూ జీవిత ఖైదువిధించడం, అలాగే ప్రియుడికి కూల్ డ్రింక్‌లో విషం కలపి హతమార్చిన యువతికి మరణ శిక్ష ఖరారు చేయడం చాలామంచిపని.హత్యలు, మానభంగాలు చేసిన వారికి సైబర్ క్రిమినల్స్‌కు మరణ దండనే సరియైన తీర్పు కాగలదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

మహిళా సాధికారతకావాలని అనుకుంటే మరింత ఊతం పొదుపుసంఘాలకు అందించడంఅవసరం.ఉపాధి హామీలోఒక వ్యక్తికి ఉన్నఅర్హత కలిగిన 100రోజుల పని పూర్తి చేయించడం ద్వారా ఉన్నతి కార్యక్రమం ద్వారా మరింత మంది మహిళలను వ్యాపార వేత్తలుగా సొంత వ్యాపారస్తులుగా పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడం సాధ్యం అవుతుంది. ఆహార రంగాలు, బట్టల పరిశ్రమ కుట్లు అల్లికలు వాతావరణం వేడెక్కకుండా చేపట్టేపేపర్ ప్లేట్ల పరిశ్రమలకు యజమానులుగా మహిళలు ఎదిగే అవకాశము ఉంది. తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక,మధ్యప్రదేశ్ లాంటిరాష్ట్రాలు నేత పరిశ్రమ హబ్‌లుగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

## ప్రమాదకరం

ఈమధ్య కొందరు ట్రిపుల్ రైడింగ్ చేస్తూ వాహనాలను వేగంగా నడుపుతూ ప్రమాదాలబారిన పడుతున్నారు. రోడ్డుదాటుతున్న పాదచారులని ఢీ కొడుతూవారి ప్రాణాలు పోవడానికి, అంగవైకల్యానికి కారణమవుతున్నారు. అంతేకాదు రాంగ్‌రూట్లో వెళుతూ ఇతర వాహనదారులని ఇబ్బందిపెడుతున్నారు.ప్రమాదాలకుకారకులవుతున్నారు.

-ఎం.సాగర్, నల్గొండ

## నకిలీ డాక్టరేట్లు

విద్యార్థులు ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివి డాక్టరేట్ పట్టా తీసుకుంటుంటే, వివిధవిభాగాల్లో ప్రముఖులు, పలు రంగాల్లో అత్యున్నత సేవలుఅందించిన వారికిగుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చెస్తున్నాయి. పలుయూనివర్సిటీలు అయితే అలాంటి గౌరవడాక్టరేట్ల విశిష్టమైనపట్టాకు విలువ లేకుండా చేస్తున్నారు. కొందరు ప్రబుద్ధులు నకిలీ యూనివర్సిటీలను పెట్టి, డబ్బులు తీసుకొని గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేస్తున్నారు. అత్యంత గౌరవప్రదమైన డాక్టరేట్లను సంతలో కూరగాయలను అమ్మినట్టు అమ్ముతున్నారు.దేశంలో కొందరు నకిలీ యూనివర్సిటీల నిర్వాహకులు సామాజిక మాధ్యమాలను ఉపయోగించుకొని, ఏజెంట్ల ద్వారా ప్రచారం చేసుకుని ఫేక్ డాక్టరేట్లను యధేచ్ఛగా విక్రయిస్తునాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఈ నకిలీ దందా జోరుగా సాగుతున్నా ప్రభుత్వ పరంగా నియంత్రణా చర్యలు చేపట్టడం దురదృష్టకరం. ఇటువంటి నకిలీ డాక్టరేట్లతో కొందరు యునివర్సిటీలలో అధిక వేతనాలకు ఉద్యోగాలు కూడా పొందుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## సిబ్బందిని నియమించాలి

దేశవ్యాప్తంగా పులుల అభ్యరణ్యాలనిర్వహణకు దేశవ్యాప్త విధానం ఉండాలని సుప్రీంకోర్టు సూచించడం ఎంతో అవసరం, విలువైనది. ఏపిలో కొన్ని జిల్లాల్లో పులి ప్రయాణికులకు ఎదురుపడిన భయానక స్థితికి ప్రభుత్వ యంత్రాంగం సవాలుగా తీసుకొని చర్యలు చేశారు. ఇచ్చట ఇతర శాఖల సమన్వయం కోసం దేశవ్యాప్త విధానం రాష్ట్రాలకు ఎంతో మార్గదర్శకం. దీని అమలు కొంత భయాన్ని నివారిస్తుంది. సిబ్బంది అందుబాటు కూడా ముఖ్యం.

-బొల్లోజు మెఘానాథం, విశాఖపట్నం

## పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి!

పిల్లలు చెడు అలవాట్లకు బానిసలవడానికి ముఖ్య కారణం గారాబమే! పిల్లలను గారాబంగానే పెంచాలి,కాని అది హద్దుమీరినట్లయితే కొంప మునుగుతుంది చిన్నతనంలోనే పిల్లలు చేసే తప్పులను వెంటనే సరిదిద్దాలి. పసిపిల్లలు వాళ్లకేం తెలుసు అని అశ్రద్ధ చేస్తే, అవే క్రమంగా పెద్దవై వారి జీవిత పతనానికి కారణం అవుతాయి.తల్లిదండ్రులు కాస్త తీరిక చేసుకొని రోజుకు కనీసం ఒక గంటసేపయినా పిల్లల వద్ద కూర్చుని చదివించాలి.

- కె. నాగేంద్ర, హైదరాబాద్

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## 60ఏళ్ళు పైబడిన డ్రైవర్ పాఠశాల,కళాశాల బస్సులను నడపరాదు

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 22,ప్రభాతవార్త :** జనవరి 16నుంచి ఫిబ్రవరి 15వ తేది వరకు నిర్వహించే జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం విజ్ఞాన్ యూనివర్సిటీ వడ్లమూడిలో తెనాలి ఉపరవాణా కమీషనర్ గుంటూరు పాఠశాల/కళాశాల బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా



రహదారి భద్రతా నియమాలను పాటించాలని తెలియజేశారు.ప్రతి పాఠశాల,కళాశాల బస్సు డ్రైవర్లు వాహనం స్థితిని జాగ్రత్తగా పరిశీలించి వాహనం నడపాలన్నారు.60ఏళ్ళు పైబడిన డ్రైవర్ పాఠశాల,కళాశాల బస్సులను నడపడానికి అర్హులు కాదన్నారు.కార్యక్రమంలో డ్రైవర్లు చే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో సీతారామరెడ్డి,ఉప రవాణా కమీషనర్ గుంటూరు, టి.రాఘవరావు మోటార్ వాహన తనిఖీ అధికారి,తెనాలి ఎస్.వి.మధుసూదనరావు,సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారి,తెనాలి కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు..

## ఆరుపళ్ళ విభాగంలో బాపట్ల ఎడ్లు ప్రథమం

**దుర్గి, జనవరి 22, ప్రభాతవార్త :** దుర్గిలో గత మూడ్రోజుల నుంచి జరుగుతున్న తెలుగురాష్ట్రాల స్థాయి ఒంగోలుజాతి ఎడ్ల బల ప్రదర్శనలలో బుధవారం జరిగిన ఆరుపళ్ళ



విభాగంలోని పోటీలలో బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెంకు చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివకృష్ణచౌదరి ఎడ్లజత 5645 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోటపాలెంకు చెందిన రామినేని రత్తయ్యచౌదరి, యస్సీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు సంయుక్త ఎడ్లజత 5000 అడుగుల దూరం లాగి, స్థానాన్ని, గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెద్ద పరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి, తెలంగాణ రాష్ట్రం సూర్యాపేటజిల్లా కోదాడకు చెందిన ఉత్తమ్‌పద్మావతిరెడ్డి సంయుక్త ఎడ్లజతలు 5000 దూరాన్ని లాగి రెండు జతలు రెండవ స్థానాన్ని దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చల్లగుండ్లకు చెందిన మేకా అంజిరెడ్డి ఎడ్లజత 4,500 అడుగుల దూరం లాగి నాల్గవ బహుమతిని దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా పెద్ద నందిపాడు మండలం నాగులపాడుకుచెందిన బండి సుస్మితచౌదరి, వెంకటేశ్వరచౌదరి ఎడ్లజత 4230 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానాన్ని, ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం వైకుంటపాలెంకు చెందిన కొలూరి హుస్సేన్ ఎడ్లజత 3750 అడుగుల దూరం లాగి 6వ బహుమతిని, దుర్గి మండలం ధర్మవరానికి చెందిన పెదినేడి శివ పార్వతి ఎడ్లజత 2500 అడుగుల దూరం లాగి 7వ బహుమతిని దక్కించున్నాయి. పోటీలలోని విజేత ఎడ్ల జత యజమానులకు నగదు బహుమతులు అందచేశారు. కటకం రామారావు, గందె గోపాల్‌రావు పర్యవేక్షలో జరిగిన ఎడ్లపోటీలకు గూడ శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్‌లు రిఫరీలుగా వ్యవహరించారు. గురువారం న్యాకేటగిరిలో ఎడ్లపోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటి తెలిపింది.

## ఏపిఐఐసి అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించండి**
**- విద్యుత్ లైన్లు, శానిటేషన్, రోడ్లపై దృష్టి సారించండి**

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 22 ప్రభాతవార్త :** పారిశ్రామిక వాడగా ఉన్న ఆటోనగర్‌లో విద్యుత్ వ్యవస్థ సరిగా లేదు...రోడ్లు సక్రమంగా లేవు...శానిటేషన్ పట్టించుకోవడం లేదు...అధికారులు ఏం చేస్తున్నారు...ఆటోనగర్‌పై ఎంతుకు అంత నిర్లక్ష్యం...వెంటనే అన్ని మౌలిక వసతులు



కల్పించండి లేదంటే చర్యలు తప్పవని సంబంధిత అధికారులపై గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోనగర్‌లో బుధవారం ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. అక్కడ స్థానిక ఆటోనగర్ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆటోనగర్‌లో కనీస సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమేమిటని ప్రశ్నించారు. ఆటోనగర్ వాసులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సబ్సిడీపై రుణాలు అందించి, వారి వ్యాపారాలకు తోడుగా నిలుస్తామని ప్రకటించారు. ఈ ప్రాంతంలో వెంటనే విద్యుత్ స్తంభాలు వేయాలని, శానిటేషన్ సమస్య కనిపించకూడదని ఆదేశించారు. రోడ్లపై శానిటేషన్‌కు ఇబ్బందిగా ఉన్న సామాగ్రిని తీసివేయాలని వ్యాపారులకు సూచించారు. అనంతరం ఆటోనగర్ లో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలుసుకొని వెంటనే ప్రతి లైనులో సి.సి.కెమేరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆటోనగర్ ప్రాంతంలో కార్మికులు ఎక్కువగా ఉన్నారని, వారికి జీవిత భద్రతతో పాటు జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు.

**సి.సి.కెమేరాల ఏర్పాటుకు రూ.50 వేలు విరాళం...**

ఆటోనగర్ ప్రాంతంలో దొంగతనాలు పెరిగిపోతున్నాయని తెలుసుకున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రతి లైనులో సి.సి.కెమేరాలు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక వ్యాపారుల సహకారంతో 28 ప్రాంతాల్లో సి.సి.కెమేరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో తమ సొంత నిధులు రూ.50 వేలు సి.సి.కెమేరాల కొనుగోలుకు అందించనున్నట్లు ప్రకటించారు. దీనిపై ఆటోనగర్ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆటోనగర్ వివిధ అసోసియేషన్‌ల సభ్యులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## జిఎంసి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్



**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 22 ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పని చేసే ప్రజారోగ్య, ఇంజనీరింగ్ కార్మికులు తమ సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు అందించేందుకు ఈ నెల 23న గురువారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల వారీగా కార్మికుల సమస్యల పరిష్కారంకు వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహించనున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో కార్మికులు ప్రధానంగా పిఎఫ్, ఈఎస్ఐ, రుణాలు, ఆప్కాస్ తదితర అంశాలపై ఎదురవుతున్న సమస్యలపై అర్జీలను గ్రీవెన్స్‌లో అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.

## ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌కు ఏఎన్‌యు క్రీడాకారుల అర్హత

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 22,ప్రభాతవార్త :** వర్సిటీ విద్యార్థులు ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో పాల్గొనే అర్హత సాధించారు.వర్సిటీ నుంచి ఈనెల 15వ తేదినుంచి 18వ తేది వరకు లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఇంటర్ జోనల్ వెయిట్ లిఫ్టింగ్ పురుషుల చాంపియన్ షిప్ పోటీల్లో 61కిలోల విభాగంలో డి.మౌలాలి కాంస్యపతకాన్ని సాధించారు.90కిలోల విభాగంలో ఎం.అశోఖ్ 6వ స్థానం,102కిలోల



విభాగంలో జి.కృష్ణబాబు 4వ స్థానం లో నిలిచారు.తద్వారా ఖేలో ఇండియా యూనివర్సిటీ పోటీలకు అర్హత సాధించడం జరిగిందని వ్యాయామ విద్యడైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ తెలిపారు.వర్సిటిలో గత ఏడాది నవంబర్ 30నుంచి డిసెంబర్ 3వ తేది వరకు సౌత్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పురుషుల చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో కూడా వర్సిటీ జట్టు పాల్గొని 16స్థానాల్లో గెలిచారు.వారిలో 9మంది జట్టు లవ్లీ ప్రొఫెషనల్ వర్సిటీ లో తమ ప్రతిభను నిరూపించుకున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా బుధవారం విసి ఆచార్య గంగాధరరావు,రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లు క్రీడాకారులను అభినందించారు.

# గుంటూరు వార్త



## జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం

**గుంటూరు కలెక్టరేట్,జనవరి 22,ప్రభాతవార్త :** జిల్లాలో ఇసుక తవ్వకాల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులను 15రోజుల్లోపు సంబంధిత శాఖాధికారులు తనిఖీలు పూర్తిచేసి జిల్లాస్థాయి ఇసుక కమిటీ ఆమోదానికి ప్రతిపాదనలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు.బుధవారం కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్



నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సత్వరమే ఇసుకను అందించేందుకు నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాల అనుమతులు మంజూరుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో 17ఎకరాల పట్టాభూముల్లో 4.93హెక్టార్ల ప్రభుత్వ భూముల్లో ఇసుక తవ్వకాలకు చేసుకున్న దరఖాస్తులను కమిటీలో ఆమోదించారు.అదేవిధంగా 70ఎకరాల్లో ఇసుక తవ్వకాల కోసం వచ్చిన దరఖాస్తులను నిర్ధేశించిన మార్గదర్శకాల ప్రకారం సకాలంలో పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి,జిల్లా మైన్ జియాలజీ అధికారి వెంకటసాయి,జిల్లా ఉప రవాణా కమీషనర్ సీతారామిరెడ్డి,జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డిడి వందనం,జిల్లా పంచాయితీ అధికారి బిఎన్ఎన్ సాయికుమార్,పొలూష్యన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం తహసీల్ధార్లు సిదార్థ డి.సీతారామయ్య,ఆర్ డబ్ల్యుఎస్ ,రిజర్వ్ కన్జర్వేటివ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

- **జగన్ కేసుల మాఫీ కోసమే ఢిల్లీ చుట్టూ తిరిగారు**
- **చంద్రబాబు హస్తిన వెళ్ళినప్పుడల్లా ఏపికి నిధులు తెచ్చారు**
- **విశాఖ ఉక్కుకు తాజాగా రూ.11,400 కోట్లు కేటాయించడం అభినందనీయం**
- **విలేకర్ల సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్**

**గుంటూరు తూర్పు, కార్పోరేషన్ జనవరి 22 ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని కాపాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు చేసిన కృషితో విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా లభించిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో నసీర్ మాట్లాడుతూ ప్రతి ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూలి పోయిందని, ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లుకుపైగా అవసరమని టిడిపి నేతలు కేంద్ర ఉక్కుశాఖామంత్రి కుమారస్వామి దృష్టికి తీసుకెళ్ళారని వివరించారు. దీంతో అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, బ్యాంక్ అప్పులకు రూ.1150 కోట్లు రెండు విడతల్లో కేంద్రం సాయం అందించిందని తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు హస్తిన పర్యటనకు వెళ్ళినప్పుడల్లా స్టీల్ ప్లాంట్ గురించి అడిగేవారని, దీంతో కేంద్ర ప్రభుత్వం రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని వెల్లడించారు.

**కేసుల మాఫీ కోసం జగన్ తాకట్టుపెట్టారు ...**




జగన్‌మోహన్‌రెడ్డి కేసులను మాఫీ చేయించుకునేందుకు స్టీల్ ప్లాంట్‌ను తాకట్టు పెట్టారని విమర్శించారు. జగన్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలని చూశారని విమర్శించారు. 1994లో నష్టాల పేరుతో బీఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిందని, ఎర్రన్నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ఎంపిలు పోరాటం చేసి అడ్డుకున్నారని తెలిపారు. 1983లో నాటి ప్రధాని వాజ్‌పేయ్‌తో మాట్లాడి రూ.1650 కోట్లను టిడిపి ఎంపిలు సాధించారని తెలిపారు. రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ఆర్‌కు వెళ్ళకుండా కాపాడడంతో నాటి ఉక్కుశాఖ మంత్రి నవీన్ పట్నాయకషఫణ్ రూ.1333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చడంతో పాటు స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కన్సల్టెంట్ ఏర్పాటు చేశారని వివరించారు. అప్పుడు నష్టాల నుంచి, ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి స్టీల్ ప్లాంట్‌ను కాపాడింది టిడిపి మాత్రమేనని స్పష్టం చేశారు. వైకాపా ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

## కోలాహలంగా భతరమాత పూజా దినోత్సవం

**గుంటూరు కల్చరల్,జనవరి 22,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం ఉదయం శ్రీపద్మావతి కళావేదికగా సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల



శ్రీధర్‌బాబు వారి బృందం ఆధ్వర్యంలో పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంతో భరతమాత పూజా దినోత్సవాలు ముగిశాయి. విజ్ఞాన్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు,డాక్టర్ శేషయ్య,ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వర రావు,తదితరులు పాల్గొని సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ చిత్రలేఖనం,సుమతి శతకం పద్యాలు,సూర్య నమస్కారం,సంగీతం, నృత్యం,జానపదాలు వంటి అనేక రంగాల్లో పలు ప్రాంతాల్లోని పాఠశాలల నుండి ప్రతి ఆదివారం పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థిని విద్యార్థులకు ఉదయం సభలో అతిథులు బహుమతి ప్రధానం చేశారు.సుమారు 900మంది విద్యార్థులకు ఉదయం బహుమతి ప్రధానం జరిగింది. మధ్యాహ్నం 3గంటలకు చిన్నారులు దేశభక్తుల వేషధారణలో పాల్గొన్నారు. బాల కళాకారులకు గౌరవ పురస్కార ప్రధానం జరిగింది. సాయంత్రం అన్నమయ్య కళావేదికపై జరిగిన సభా కార్యక్రమానికి ముందు విద్యార్థులు కూచిపూడి,జానపద నృత్యాలు ప్రదర్శించారు. సభలో భాష్యం విద్యాసంస్థల భాష్యం రామకృష్ణ, టి.కోటేశ్వరరావు, ఆర్‌విఆర్ కాలేజీ ప్రొఫెసర్ గడియారాల రామకృష్ణ,భారత్ వికాస్ పరిషత్ బ్రహ్మం తదితరులు పాల్గొని వారి చేతుల మీదుగా సుమారు 1168మంది విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు దేశభక్త వేషధారణలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిధి మాట్లాడుతూ భారతదేశ సాంప్రదాయ కళలను నేటి యువతరానికి అందించడానికి చక్కటి మార్గాన్ని చూపిస్తున్న సంస్కార భారతీ ఇండ్ల శ్రీధర్‌బాబు బృందం అభినందనీయులన్నారు.

## నిజాయితీ,కార్యకర్తలే మన బలం

**-ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు**

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** నిజాయితీ-కార్యకర్తలే మన బలమని, ఈ బలంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దిగుతున్నట్లు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తున్న ఘనత పిడిఎఫ్ ఎమ్మెల్సీలకే దక్కుతుందన్నారు. ప్రస్తుతం విద్యారంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శాసనమండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీల అవసరం ఎంతైనా ఉందన్నారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి పోటీ చేస్తున్న తనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలన్నారు. మనకు ఎలాంటి అధికార, అర్ధ, అంగ బలాలు లేవని, కార్యకర్తలు, మన నిజాయితీ పోరాటాలే మన బలమన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు వివిధ ఉద్యమాలలో పాల్గొనడంతోపాటు, ఎంతో మంది సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఇటీవల అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి నడిపించి సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. విద్యాభివృద్ధికి సంబంధించి, ఉపాధ్యాయుల అభివృద్ధి, సంక్షేమం, తదితర విషయాలపై కూడా శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పొన్నూరు మండలంలో 3,583మంది ఓటర్లు ఉన్నారని, వారందరినీ కలిసి ఓటు వేయమని కోరాలని స్థానిక కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో లేనట్లయితే విద్యారంగం, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నిరుద్యోగులు అనేక సమస్యల ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు, అంగన్‌వాడీలు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర బాధ్యులు హనుమంతరావు, జిల్లా ప్రధానకార్యదర్శి కళాధర్, యుటిఎఫ్ నాయకులు జి. వెంకటేశ్వరరావు, సాయికృష్ణ, కె.భావనారాయణ, ఏసోబు, లక్ష్మణరావు, అంగన్‌వాడీ కార్యకర్త శాంతకుమారి, సిఐటియు నాయకులు దండా లక్ష్మీనారాయణ, నిమ్మకూరి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో శంకర్ విలాస్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు : కమిషనరు

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 22 ప్రభాతవార్త :** శంకర్ విలాస్ ఆర్‌ఓబి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, నిర్మాణ పనుల వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అరండల్‌పేట, బ్రాడీపేటల్లో రోడ్ల మీద ఆక్రమణలను యుద్ధప్రాతిపదికన తొలగించడానికి, ఆయా ప్రాంతాల్లో రోడ్ల మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అరండల్‌పేట 1వ లైన్, బ్రాడీపేట 1, 4వ లైన్‌లు, లాడ్జి సెంటర్ నుండి బ్రాడీపేట వైపుగా కంకరగుంట ఆర్‌యుబికి వచ్చే మార్గం, డొంకరోడ్డు తదితర ప్రాంతాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పర్యటించి తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఆర్‌ఓబి నిర్మాణ పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున, రోడ్ల ఆక్రమణల తొలగింపు, రోడ్ల మరమ్మత్తులను తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డొంక రోడ్డు, బ్రాడీపేట, అరండల్‌పేటల్లోని రోడ్ల ఆక్రమణలతో, పలు భవనాలు రోడ్డు మీదకు ర్యాంప్‌ల ఏర్పాటుతో కుచించుకుపోయాయని, పట్టణ ప్రణాళిక అధికారులు యుద్ధప్రాతిపదికన తొలగించడానికి



చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల తొలగింపు వెంటనే రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్‌బాబు, ఏసిపిలు రెహ్మాన్, మల్లికార్జున, ఎస్ఎస్ సోమశేఖర్, టిపిఎస్‌లు, ఏఈఏలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నామినేషన్ దాఖలు

**గుంటూరు, కార్పోరేషన్ జనవరి 22 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) ఎన్నికకు బుధవారం 6వ వార్డు కార్పోరేటర్ పి.సమత నామినేషన్ దాఖలు చేశారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఎన్నికల అధికారిగా నియమించిన అదనపు కమిషనర్, స్టాండింగ్ కమిటీ ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ ఓబులేసు మాట్లాడుతూ నగరపాలక సంస్థ స్టాండింగ్



కమిటీ ఎన్నికలకు ఈ నెల 16న నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, ఫిబ్రవరి 3న ఎన్నిక జరుగుతుందన్నారు. 22 నుండి 24 వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి గడువు ఉందని, తొలి రోజు బుధవారం 6వ వార్డు కార్పోరేటర్ పి.సమత నామినేషన్ పత్రాలను దాఖలు చేశారన్నారు. నామినేషన్ల స్వీకరణకు అదనపు కమిషనర్ చాంబర్‌లో సిబ్బందిని నియమించామని, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు దాఖలు చేయవచ్చని తెలిపారు.

## క్రీడాకారుల వ్యక్తిగత అభివృద్ధికి అథ్లెటిక్స్ దోహదం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 22,ప్రభాతవార్త :** క్రీడాకారుల వ్యక్తిగత అభివృద్ధికి అథ్లెటిక్స్ దోహదపడతాయని వర్సిటీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి అన్నారు .వర్సిటీలోని వ్యాయామ విద్య కళాశాల ఆద్వర్యంలో బుధవారం లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ అథ్లెటిక్స్ అఫీషియేటింగ్ అనే అంశంపై యుజిసి సహకారంతో రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ప్రారంభించింది.ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య రత్నషీలా మణి మాట్లాడుతూ వర్సిటీలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని పేర్కొ న్నారు .ఇక్కడున్న క్రీడావసతులు, మౌలిక సదుపాయాలు సద్వినియోగం చేసు కున్న క్రీడా కారులు రాష్ట్రీయ, జాతీయ స్థాయిలో రాణించి వర్సిటీ పేరును ఇనుమడింప చేస్తున్నారని అభినందిం చారు.వర్ క్షాప్ డైరెక్టర్ ఆచార్య జాన్సన్ మాట్లాడు తూ వ్యాయామ విద్య విద్యార్థులకు క్రీడల పట్ల మెళకువలు పెంపొందించేందుకు ఇలాంటి వర్క్‌షాప్‌లు నిర్వహస్తునట్లు తెలిపారు.

## మాజీ సైనికోద్యోగులు పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎయిర్ వైస్ మార్షల్ సుబాని**

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన వివిధ రకాల పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎయిర్ వైస్ మార్షల్ సుబాని సూచించారు. స్థానిక వెంకట సీతారామ కళ్యాణ మండపంలో 77వ ఆర్మీ డే వేడుకలు, ఐదవ రైజింగ్ డే వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్షల్ సుబాని మాట్లాడుతూ మాజీ సైనికోద్యోగులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు వర్తిస్తాయి...?



మాజీ సైనికులకు ఎలాంటి లబ్ధి చేకూరుతుంది. వారి పిల్లల చదువులకు సంబంధించిన రాయితీలు, వితంతవులు సంబంధించిన పెన్షన్లు తదితరాలను వివరించారు. మేజర్ నుంచి లెఫ్టినెంట్ కల్నల్‌గా ప్రమోషన్ పొందిన మన్నవ హనుమంతరావును ఘనంగా సత్కరించారు. సేవకు ప్రతి రూపమే మన్నవ హనుమంతరావు అని కొనియాడారు. సర్వీసులో ఉన్నప్పుడు మన్నవ హనుమంతరావు ఏ విధంగా సేవలందించారో, రిటైర్ అయ్యాక కూడా మాజీ సైనికోద్యోగులకు సేవలందించిన ఘనత మన్నవకే దక్కుతుందన్నారు. మన్నవ హనుమంతరావు సమాజాభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అని అన్నారు. అనంతరం మన్నవ హనుమంతరావు-అనసూయ దంపతులను దుశ్శాలువాలతో, బొకేలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, ఆప్తులు, మిత్రులు, బంధువులు పాల్గొన్నారు.

## పంట కాల్వల అభివృద్ధికి కృషి చేస్తాం

**-వేమూరి డీసి ఉపాధ్యక్షుడు తోట ఏడుకొండలు**

**కొల్లిపర, జనవరి 22,ప్రభాతవార్త:** రైతులకు మేలు చేకూరేవిధంగా పంట కాల్వలను అభివృద్ధి చేస్తామని వేమూరి డీసి ఉపాధ్యక్షుడు తోట ఏడుకొండలు అన్నారు. కొల్లిపర శివారు పిడపర్రు లాకుల వద్ద నీటి సంఘాల కార్యవర్గ సభ్యులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



రైతులకు ప్రయోజనం కోసం కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సాగునీటి కాలువలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఇరిగేషన్ డిఈ దీనదయాళ్ మాట్లాడుతూ రైతులు పంట కాల్వల్లో చెత్తాచెదారాన్ని వేయడం వల్ల పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. అనంతరం రైతులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. సమావేశంలో నీటి సంఘాల అధ్యక్షుడు బొట్టా శ్రీరాములరెడ్డి, బి.వెంకటరెడ్డి, కోటా వీరాంజనేయులు, నీటి సంఘాల ఉపాధ్యక్షుడు ఆరిమండ శివనాగమల్లేశ్వరరెడ్డి, కట్టా శ్రీహరిరెడ్డి, జొన్నల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ ప్రేమ్‌చంద్

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** ఏపి ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పి.ప్రేమ్‌చంద్ సూచించారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలో జరిగిన పశువైద్య శిబిరంలో 30 గర్భకోశ కేసులు, 20 జనరల్ కేసులు, 30దూడలకు పురుగుల మందులు, 20గేదెలకు, 10పడ్డలకు పురుగుల మందులు, టీకాలు వేసినట్లు చెప్పారు. పరీక్షలు నిర్వహించిన




అవసమైన పశువులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో డాక్టర్ నాగార్జున,డాక్టర్ రవికిరణ్, డాక్టర్ షైనీ, సిబ్బంది కె.శ్రీనివాసరావు, బి.శశికళ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా శాశ్వత సభ్యత్వాల నమోదులో రికార్డు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట.ప్రభాతవార్త.జనవరి22:** తెలుగుదేశంపార్టీ శాశ్వతసభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టిస్తుందని మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బుధవారం టిడిపి శాశ్వత సభ్యత్వాలు తీసుకున్న పలువురు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ప్రతిపాటి మాట్లాడుతూ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం వల్ల రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యే అవకాశం ఉందన్నారు. టిడిపి సభ్యత్వాల పట్ల అవగాహన పెరిగి శాశ్వత సభ్యత్వాల నమోదులో కూడా రికార్డు సృష్టిస్తోందని, ఇందుకు సహకరించిన వారందరికి



అభినందనలు తెలిపారు. శాశ్వత సభ్యత్వాలు తీసుకున్న పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు కొత్తమాసు శ్రీనివాసరావు, గ్రంధి భాస్కరరావు, రాచమల్లు సూర్యారావు,పసుమర్తి రామ్మూర్తి, పసుమర్తి శివసత్యనారాయణలను ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, మద్దుమాల రవి, కనమర్లపూడి రమేష్,పిల్లికోటి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించడం పై హర్షం

### -జనసేన పార్టీ యువనాయకులు మండలినేని చరణ్‌తేజ

**చిలకలూరిపేట,జనవరి22,ప్రభాతవార్త:** కేంద్ర ఎన్నికల సంఘం జనసేనపార్టీకి ఎన్నికల గుర్తుగా గాజుగ్లాసును కేటాయించడంపై నియోజకవర్గ జనసేన పార్టీ యువనాయకులుమండలినేని చరణ్‌తేజ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పార్టీ ప్రస్దానంలో కీలక పరిణామమని అన్నారు. ఎన్నికల ముందు జనసేన ఒక రాజకీయ పార్టీ ఎన్నికల తరువాత ఆ పార్టీ ఒక శక్తిగా మారిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ నిరుపేదల ఆశాకిరణంగా జనసేన పార్టీ నిలిచిందని అన్నారు. పోటీచేసిన అన్ని



శాసనసభ, పార్లమెంట్ స్దానాలలో గెలుపొంది యావత్‌దేశాన్ని ఆకర్షించిందని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారంచేసి జాతీయ స్దాయిలో అందరి దృష్టిలోప్రధాని నరేంద్రమోడీచే ప్రశంసలను ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పొందారని అన్నారు.

## బ్రాహ్మణపల్లిలో కిశోరి వికాసంపై అవగాహన

**నరసరావుపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :** పిడుగురాళ్ళ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం కిశోరి వికాసం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్నాడు జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బాలల హక్కుల గురించి తెలియజేశారు. ఐసిపిఎస్ ఎల్‌పిఓ ప్రశాంతి, సోషల్ వర్కర్ కె. శైలజా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బాల



బాలికలకు విద్యకు సంబంధించి వారికి ఉన్న హక్కులను తెలియజేశారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంజలి, కోటేశ్వరి, అన్నపూర్ణ పాఠశాల హెచ్‌ఎం తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీకి ఎన్నికల గుర్తింపు పట్ల హర్షం

**నరసరావుపేట టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :** జనసేన పార్టీకి ఎన్నికల గుర్తింపు కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించడం పట్ల జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆశయంతో 2014 మార్చి 14న జనసేన పార్టీని డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ స్థాపించారన్నారు. ఆయన సంకల్పం, అలుపెరుగని పోరాటం, లక్షలాది మంది



జనసైనికుల శ్రమ ఫలితంగానే నూరుశాతం స్ట్రైక్ రేటుతో చారిత్రాత్మక విజయం జనసేన పార్టీ సాధించిందన్నారు. 21 మంది ఎమ్మెల్యేలు, రెండు ఎం.పి.స్థానాలు గెలవడం రాజకీయ చరిత్రలో పెను సంచలనం అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జాతీయ స్థాయిలో పవన్‌కళ్యాణ్ రాజకీయాలలో కీలకంగా ఉన్నారని, వారి నాయకత్వంలో ముందుకు వెళ్తామని పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్ తెలియజేశారు.

## ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న కృష్ణవేణి

**నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** ప్రతిభా పురస్కారాన్ని నరసరావుపేట పట్టణానికి చెందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్



పూనూరి కృష్ణవేణి బుధవారం అందుకున్నారు. తెలుగు భాషా సంస్కృతి, కలల పరిరక్షణ కోసం సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న కృష్ణకుమారిని అవార్డుకు ఎంపిక చేశారు. శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయిట్రి అకాడమీ సంయుక్తంగా అవార్డులను ప్రధానం చేశారు. అవార్డు గ్రహీత కృష్ణకుమారి మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము నిర్వహిస్తున్న సేవలకు గుర్తింపు లభించిందన్నారు. తమకు సహకారం అందిస్తున్న పెద్దలకు, అవార్డు ప్రధానం చేసిన సంస్థలకు కృష్ణకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం నందు డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ నాయకత్వంలో ప్రధాన వీధుల గుండా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ కేంద్ర



హోంశాఖామంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. గుజరాత్ హోంశాఖామంత్రిగా ఉన్న సమయంలోనూ అమిత్‌షాపై హత్యా కేసు నమోదయిందన్నారు. ఇటువంటి వ్యక్తికి కేంద్రమంత్రిగా కొనసాగే అర్హత లేదన్నారు. తక్షణమే మంత్రి పదవి నుండి తొలగించాలని అలెగ్జాండర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొయపాటి రామాంజనేయులు, మద్దుల రాధాకృష్ణ, మక్కా చంద్రపాల్, యల్లమందారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగేశ్వరరావు, బాషా, తోట విజయలక్ష్మి, గోపి, కృష్ణ, ప్రసాద్, అమ్మాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పొలం పిలుస్తోంది

**నకరికల్లు జనవరి 22 ప్రభాతవార్త :** మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి కె.దేవదాసు మాట్లాడుతూ రబీలో సాగు చేస్తున్న పంటలకు రైతులు ఈ-పంటగా నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా తక్షణమే రైతులు ఈకెవైసిని పూర్తి చేసుకోవాలన్నారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలకు ఈ-పంట నమోదు తప్పనిసరిగా పేర్కొన్నారు. గ్రామాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తున్న వివిధ సేవలను తెలియజేశారు. వరి, మొక్కజొన్న పంటల సాగులో ఎరువుల యాజమాన్యం, సస్యరక్షణ గురించి రైతులకు తెలియజేశారు. కుంకలగుంట, జిల్లేపేట తండాలలోని పంట పొలాలను వ్యవసాయ అధికారి దేవదాసుతో పాటు ఉద్యానవన సహాయకులు సాయివెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్, పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనరు పి.శ్రీహరిబాబు

**చిలకలూరిపేట.ప్రభాతవార్త, జనవరి22:** పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను బుధవారం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌లో పేదలకు అందుతున్న ఆహారం నాణ్యత క్యాంటీన్ నిర్వహణపై దృష్టి సారించాలన్నారు.



సిబ్బందితో మాట్లాడి, పారిశుద్ధ్యంపై పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణం రెండవ డివిజన్ పరిధిలోని, సుభాని నగర్, రాగన్నపాలెం, మార్కెట్‌సెంటర్ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీత మేస్త్రీలు బైరా సతీష్, రాజకుమార్, ఎస్‌ఎమ్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటప్పకొండలో త్రికోటేశ్వరస్వామి స్థల పురాణం టెలిఫిలిం షూటింగ్

**నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో త్రికూటాద్రి స్థల పురాణకథ



టెలిఫిలిం షూటింగ్‌ను మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై షూటింగ్‌కు క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా కోటప్పకొండ విరాజిల్లుతుందన్నారు. జానపద సినిమాల హీరో నరసింహరాజు, ప్రముఖ నటులు ఇక్కడకు రావడం సంతోషంగా ఉందన్నారు. దర్శకత్వం వహిస్తున్న నరేష్, మణివరణ్‌లకు ఆయన అభినందనలు తెలియజేశారు. కోటప్పకొండ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్ళే కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహించాలన్నారు. చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. స్థల మహత్యం ఎంతో గొప్పదన్నారు. లక్షల మంది కోటప్పకొండలో వేంచేసియున్న త్రికోటేశ్వరస్వామి దర్శనానికి వస్తుంటారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆలయ ఈవో చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో పర్యటించారు. కొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రికోటేశ్వర స్వామి ఎంతో మహిమకలిగిన దైవం అన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కోటప్పకొండను కూటమి ప్రభుత్వం టూరిజంగాను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొండపై ప్రత్యేక టెలిఫిలిమ్‌లను



సైతం రూపొందించడం ఆహ్వానిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

**లింగంగుంట్ల భూములకు త్వరలోనే పరిష్కారం ...**

లింగంగుంట్ల భూములకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గ్రామ పెద్దలు పొన్నపాటి ఈశ్వర్‌రెడ్డి, ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరేను ఎమ్మెల్యే చదలవాడ కలిసి భూమి సమస్యలను వివరించారు. పుష్పగిరి పీఠం ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ తమవంతుగా రైతులకు అనుకూలంగా నిర్ణయాలు ఉంటాయని ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు.

## ప్రగతిని చాటి చెప్పేలా జాతీయ పండుగను అధికారులు ఘనంగా నిర్వహించాలి

**బాపట్ల,జనవరి22,ప్రభాతవార్త:** ప్రగతిని చాటి చెప్పేలా జాతీయ పండుగను అధికారులు ఘనంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ప్రఖర్ జైన్ తెలిపారు. గణతంత్ర



ధినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ జాతీయ పండుగను ఘనంగా నిర్వహించడానికి అదికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరు,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ప్రదర్శించాలన్నారు.18 స్టాల్స్ ఏర్పాటుకు అధికారులుచర్యలు తీసుకోవాలని అదేశించారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. కనీసం 12 శకటాలు ఏర్పాటుచేయాలన్నారు. గణతంత్ర ధినోత్సవం నిర్వహించే పోలీసకవాతు మైదానాన్ని సుంద రంగా తీర్చిదిద్దాలన్నారు.జాతీయ పండుగ ను ఘనంగా నిర్వహించడానికి అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్ర మాలు అతిథులను అలరించేలా ఉండాలన్నారు. బ్యారికేడ్లు ఏర్పాటుతోఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు తారునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వదరవిపత్తు సమయంలో కష్టపడి పనిచేసినఅధికారులు, ఉద్యోగులకుల అవార్డుల ప్రధానం జరుగుతుదన్నారు. ఇందుకోసం అన్ని శాఖలలో ఉద్యోగులనుగుర్తించి వారి పేర్లను 23వ తేది సాయింత్రంలోగా కలెక్టరేట్‌కు పంపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌వో జి.గంగాధర్‌గౌడ్, బాపట్ల అర్‌డివో పి.గ్లోరియా,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## థాయిలాండ్ యూనివర్సిటీతో కెఎల్ వ్యవసాయ కళాశాల అవగాహన ఒప్పందం

**తాడేపల్లి,జనవరి 22,ప్రభాతవార్త :** థాయిలాండ్ కు చెందిన స్కూల్ ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ మయిజో యూనివర్సిటీతో కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని వ్యవసాయ కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కెఎల్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ తెలిపారు. ఉద్యోగుల మార్పు, వ్యవసాయ పరిశోధనల్లో భాగ స్వామ్యం, విద్యార్థులకు ఉమ్మడి ఇంటర్న్‌షిప్‌లను కల్పించడంతోపాటు కృత్రిమ మేధస్సు (ఏఐ)లో



వ్యవసాయంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.కెఎల్ వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ తమ వర్సిటీ థాయ్‌లాండ్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడంతో కెఎల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్‌షిప్‌లతోపాటు,ఉద్యోగాల్లో కూడా మంచి అవకాశాలు వస్తాయని ధీమా వ్యక్తంచేశారు.అనంతరం అవగాహన ఒప్పందాలపైన కెఎల్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావుతో పాటు స్కూల్ ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ మయిజో యూనివర్సిటీ ప్రతినిధులు సంతకాలు చేశారు.కార్యక్రమంలో వర్సిటీ విసి డాక్టర్ పార్థసారధివర్మ,ప్రొఫెసర్ విసిలు డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్ రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,కెఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్,విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా లక్షరూపాయిల శాశ్వత సభ్యత్వం తీసుకున్న గుర్రం నాగపూర్ణచంద్రరావు

**నాదెండ్ల,జనవరి22,ప్రభాతవార్త:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు టిడిపి లక్షరూపాయిల శాశ్వత సభ్యత్వాన్ని తీసుకొన్నారు. బుధవారం నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు టిడిపి



లక్షరూపాయిల శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె మల్లిఖార్జునరావు, కనమర్లపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య రానివ్వం : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త :** రానున్న వేసవిలో గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రకాశం భవనంలో మంత్రి బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దర్శి నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. రహదారులకు సంబంధించి విడుదలైన నిధులు వేగంగా ఖర్చు చేసి గోతులు లేని రోడ్లుగా తీర్చిదిద్దాలన్నారు. అదే విధంగా నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న సహాయం, నిధులకు సంబంధించిన ప్రోత్సాహం పట్ల



తెలుగుదేశంపార్టీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## నాదెండ్లలో ఉచిత పశువైద్య ఆరోగ్యశిబిరం

**నాదెండ్ల,జనవరి22,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మోగిలి నాగలక్ష్మీ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు నెల్లూరి హరిబాబులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు, పశుపోషకులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. శిబిరంలో మొత్తం 469 పశువులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు వై రాధాకృష్ణయ్య, డాక్టర్ డి ఎడుకొండలు, సిబ్బంది ఎస్‌కె సహీనా, అనీల్,కొండలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపాలోకి వైకాపా కౌన్సిలర్లు, నాయకులు చేరిక

**వినుకొండ,జనవరి22,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణంలో వైకాపాకు ఎదురుదెబ్బ తగిలింది. వైకాపాకు చెందిన ఐదుగురు కౌన్సిలర్లు, పలువురు నాయకులు తెదేపా పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుల సమక్షంలో పార్టీలో చేరిన వారికి తెదేపా కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ అభివృద్ధి కోసం రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పని చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఈ క్రమంలో ఎవరు కలిసి వచ్చినా కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు. వినుకొండ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని



స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో 4,11,20,21, వార్డులకు చెందిన కౌన్సిలర్లు మహదేవ జమున ఇందుమతి, క్రిష్టం బ్రహ్మయ్య, నంది అంజలి, గర్రె శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పులిపాటి రామారావు, నంది నరసింహారావు, మహిళా కన్వీనర్ లక్ష్మీసామ్రాజ్యం, గోళ్ల రాజులు, దొంతు ఆంజనేయులు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆయుబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ నర్సింగ్‌హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నూజెండ్ల,జనవరి22,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణంలోని విజయ నర్సింగ్‌హోమ్ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. శిబిరానికి పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ మక్కెన ప్రసన్న ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా



మందులు పంపిణీ చేశారు. కార్యక్రంలో ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిడివో ఉమాదేవి

**నూజెండ్ల,జనవరి22,ప్రభాతవార్త:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయరాజు, టెక్నికల్



అసిస్టెంట్స్ భాస్కర్‌రెడ్డి, సతీష్, ఫీల్డ్ అసిసెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫణిదంలో ఉచిత పశు వైద్యశిబిరం

**సత్తెనపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** మండలంలోని ఫణిదం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఫణిదం



గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం వలన పాడి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని, రైతులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెదమక్కెన పశు వైద్యాధికారి వి.శిరీష మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకొని తమ పశువులకు అవసరమైన వైద్య చికిత్సను చేయించుకోవాలని, దూడలకు సన్నజీవాలకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని కోరారు. అలాగే నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫణిదం గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి ఎం.రఘునాధరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు నిమ్మగడ్డ పూర్ణయ్య, సర్పంచ్ వేమవరపు బుల్లిబాబు, పశు వైద్య సిబ్బంది మైనేని సురేష్, పాడి రైతులు, కొర్నే సింహాద్రి, బత్తుల సాంబయ్య, పాటిబండ్ల చినబాబు, కొర్నే ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

**సత్తెనపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** వృద్ధురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం ముప్పాళ్ళ మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముప్పాళ్ళ మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన పోతంశెట్టి సీతారావమ్మ అనారోగ్యంతో బాధ పడుతూ



గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో బలవన్మరణానికి ప్రయత్నించింది. కాలువ సమీపంలో ఉన్న ఫిరోజ్ అనే యువకుడు కాలువలోకి దూకి వృద్ధురాలి ప్రాణాలను కాపాడాడు. సమీపంలో ఉన్న పోలీసులు వృద్ధురాలిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు.

## అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులు

**సత్తెనపల్లి, జనవరి 22 ప్రభాతవార్త :** సత్తెనపల్లి డిపో నుండి ఈ నెల 26వ తేదీన అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ (2+2 పుష్‌బ్యాక్) బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ బుధవారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ 26వతేదీ మధ్యాహ్నం 3 గంటలకు బస్సు బయలుదేరి 27వతేదీ తెల్లవారుజామున అరుణాచలంకు చేరి దర్శనం అనంతరం తిరిగి కంచి మీదుగా 28వతేదీ



ఉదయం సత్తెనపల్లి డిపోకు చేరుతుందన్నారు. టిక్కెట్ ధర రానుపోను ఒక్కొక్కరికి రూ.2100లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ తెలియజేశారు. వివరాలకు : 9959225429, 7382897583, 7382896966, 7382897116 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## భూముల రీసర్వే పై అవగాహన

**వినుకొండ,జనవరి22,ప్రభాతవార్త:** మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో భూముల రీసర్వే



కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల తహశీల్దార్ సురేష్ పాల్గొని వివరాలను గ్రామస్తులు తెలియజేశారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సర్వే ప్రారంభించి త్వరగా సర్వే పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చండీరాణి , ఆర్ఐ శ్రీహరి, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన విద్యార్థికి అభినందనలు

**శావల్యాపురం,జనవరి22,ప్రభాతవార్త:** మహారాష్ట్ర నాగ్‌పూర్ నందు ఈ నెల 17 నుంచి 21 వరకు జరిగిన 69వ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ జాతీయ ఛాంపియషిప్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా బాలికల జట్టులో శావల్యాపురం జెడ్పి హై స్కూల్ ప్లస్ ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని కామినీడి కావ్య పాల్గొని ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా విజయం సాధించిన జట్టుకు, క్రీడాకారిణి కావ్యకు స్కూల్ హెచ్‌ఎం బి. విజయలక్ష్మి, ఎస్‌ఎంసి ఛైర్మన్ పి. శ్రావణ్‌కుమార్, సెక్రటరీ బి.వి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ఎన్నికల హామీలు నెరవేర్చడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### -సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు

**వినుకొండ,జనవరి22,ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తి విఫలయ్యాయని ధ్వజమెత్తారు. పల్నాడు ప్రాంతానికి మేలు చేసే వరికపూడిశెల ప్రాజెక్టు





నిర్మాణం గురించి సీఎం చంద్రబాబు, కూటమి నేతలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. నాయకులు శంకుస్థాపనలకే పరిమితం చేశారని మండిపడ్డారు. సమావేశంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్న తెదేపా యువనేత లోకేష్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



**చిలకలూరిపేట,జనవరి22,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం, పార్టీ రక్షణ, రాష్ట్రాభివృద్దే పరమావధిగా శ్రమిస్తున్న టిడిపి యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని కుటుంబంకంటే మిన్నగా ప్రేమిస్తూ కార్యకర్తలను అన్నదమ్ముల్లా అభిమానిస్తున్న యువకెరటం నారా లోకేష్ అని అన్నారు. తాతయ్య స్థాపించిన పార్టీనికంటికి రెప్పలా కాపాడుతూ సుశిక్షితుడైన సేనాపతిలా అన్నివేళలా అండగా నిలుస్తూ పసుపుసైనికులకు తలలో నాలుకగా మారారని తెలిపారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ భాద్యతలు తీసుకొని పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపారన్నారు. దూరదృష్టి, ప్రణాళికతో అతితక్కువ వ్యవదిలోనే పార్టీ సభ్యత్వాలను కోటి దాటించిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుందని ప్రత్తిపాటి అన్నారు. మంత్రిగా చేపట్టిన తన శాఖలో తనదైన శైలిలో పనితీరు చూపించి ప్రజల మన్ననలను పొందారన్నారు. 2014లోపంచాయితీరాజ్ శాఖా మంత్రిగా పనిచేసి 25వేల కిలోమీటర్ల సిసి రోడ్డు నిర్మాణంతో గ్రామాలకు కొత్త రూపునిచ్చారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పట్టుబట్టి జగన్మోహన్‌రెడ్డి కోలుకోలేని విధంగా దెబ్బతీసిన విద్యాశాఖ బాధ్యతలు చేపట్టి నూతన ఆలోచనలతో అధునాతన సంస్కరణలతో విద్యారంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతున్నారని చెప్పారు.

## మసీదు కమిటి అధ్యక్షుడిగా ఎన్నికైన జహిరుద్దిన్‌ను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి22,ప్రభాతవార్త:** పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ అమీనియా అహలేసున్నతుల్ మసీద్ కమిటి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జహిరుద్దిన్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం అభినందించారు. ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్‌వలి, కార్యదర్శి బాజాని, కమిటి సభ్యులు ప్రత్తిపాటిని క్యాంపు కార్యాలయంలో కలిసి కార్యవర్గ వివరాలు గురించి తెలియచేశారు. జహిరుద్దిన్‌ను అభినందించిన వారిలో టిడిపి నాయకులు యాసిన్, మసీద్ కమిటి సభ్యులు ఉన్నారు.

## జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తు కేటాయించడంపై హర్షం

### -జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట,జనవరి22,ప్రభాతవార్త:** జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తు కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించడం పట్ల జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో పెరిగిపోతున్న అసమానతలు, దిగజారుతున్న ప్రజాస్వామ్య విలువలు చేసి విసుగెత్తి మండేగుండెల పోరాట స్పూర్తితో ప్రశ్నించే తత్వాన్ని, సమాజంలో మార్పుకోసం పవన్‌కళ్యాణ్ ఆలోచనలనుంచి జనసేన పార్టీ ఉద్బవించిందని బాలాజీ తెలిపారు. లక్షాలాది మంది జనసైనికుల శ్రమఫలితంగా గుర్తింపు పొందిన పార్టీ జాబితాలో జనసేనను చేరుస్తూ ఎన్నికల సంఘం గుర్తిస్తూ జనసేన పార్టీకి గాజుగ్లాసు గుర్తును రిజర్వ్ చేయడం జనసైనికులకు పండగ రోజు అని బాలాజీ అభివర్ణించారు.

## అర్బన్ సిఐ పి రమేష్‌బాబును సన్మానించిన పట్టణ వ్యాపార ప్రముఖులు



**చిలకలూరిపేట. ప్రభాతవార్త. జనవరి22:** ఉన్నతాధికారులచే ఉత్తమ అధికారిగా అవార్డు, ప్రశంసలు పొందిన అర్బన్ సిఐ పి, రమేష్‌బాబును పట్టణానికి చెందిన వ్యాపార ప్రముఖులు బుధవారం కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు. మరిన్ని ప్రశంశలు అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కొత్తమాసు శ్రీనివాసరావు, కనమర్లపూడి రమేష్, గ్రంధిభాస్కరరావు, రాచుమల్లు సూర్యారావు, గుర్రం శివనాగేశ్వరరావు, అమర మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్‌లో కెఎల్‌యు విద్యార్థికి రజితం



**తాడేపల్లి,జనవరి 22,ప్రభాతవార్త :** ఏఐయు షూటింగ్ చాంపియన్‌షిప్‌లో ఆలిండియా ఇంటర్‌యూనివర్సిటీ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో కెఎల్‌యు కి చెందిన నేలపల్లి ముఖేష్ రజిత పతకం సాధించినట్లు వర్సిటీ క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. 10మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ముఖేష్‌కు 582/600స్కోర్‌తో ఈ పతకం లభించింది. ఈ నెల 8నుంచి చండీఘర్‌లోని మోహాలి షూటింగ్ రేంజ్‌లో పంజాబ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయన్నారు. 10మీటర్ల ఎయిర్ పిస్టల్ మిశ్రమ విభాగంలో ముఖేష్,నాగసాయి తరుణ్,పి.తనిష్క్ మురళీధర్ నాయుడులతో కూడిన కెఎల్‌యు జట్టు 5వ స్థానంలో నిలిచి మరో కాంస్య పతకం గెలుచుకున్నార న్నారు. ముఖేష్ నేలవల్లి కెఎల్‌యులో బిటెక్ సిఎస్ ఐటి 3వ సంవత్సరం చదువుతుండగా,నాగసాయి తరుణ్,తనిష్క్‌మురళీధర్ నాయుదులు బిబిఏ చదువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొఫెసర్ విసి డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,డాక్టర్ కె.రాజశేఖర్‌రావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్‌ప్రసాద్,వ్యాయామ అధ్యాపకులు విజేతలను అభినందించారు.

## విశిష్ట మహిళలకు విశిష్ట సత్కారాలు




**గుంటూరు కల్చరల్,జనవరి 22,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన న్నమయ్య కళావేదికపై వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన మహిళా మూర్తులకు విశిష్ట సత్కారాల కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. శ్రీగుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ తరపున గుంటుపల్లి ఆరుణజ్యోతి, సత్కార గ్రహీతలు జ్యోతి ప్రకాశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీగుళ్ళపల్లి సుబ్బారావు సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ది సాంబశివరావు సహకారంతో జరిగిన కార్యక్రమంలో 70వసంతాలు వయస్సు నిండి వివిధ రంగాల్లో నిష్ణాతులైన 5గురు మహిళలు సత్కారాలు స్వీకరించారు. కార్యక్రమంలోగుళ్ళపల్లి స్వాతి,కుమారి అర్ధలపూడి నేహ,గుళ్ళపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత శ్రీసాయిమంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి నాట్యాచార్య డాక్టర్ కాజ వెంకట సు బ్రహ్మణ్యం శిష్యబృందం చే స్వాగతాంజలి నృత్యం ప్రదర్శించారు.

## తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న బుర్రి కుమార్‌రాజు

**గుంటూరు కల్చరల్,జనవరి 22,ప్రభాతవార్త :** కవి,ప్రముఖ రచయిత,గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి,గుంటూరు జిల్లా శ్రీశ్రీ కళావేదిక ఉపాధ్యక్షుడు బుర్రి కుమార్‌రాజుకు విజయవాడలోని శ్రీకొత్తా పూర్ణానంద్ విలాస్ కళావేదికపై తెలుగు భాషా,తెలుగుసాహిత్యం,తెలుగు వైభవం,తెలుగు సంస్కృతి,సంప్రాదాయాలు తెలుగు కళల పరిరక్షణకు మరియు అభివృద్ధికి బుర్రి కుమార్‌రాజు చేస్తున్న సేవలను గుర్తించి అభినందిస్తూ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారంతో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్,బోయి భీమన్న సాహిత్య నిధి చైర్ పర్సన్ బోయి హైమావతి,ఏపిఎస్ పిఎఫ్ కమాండెడ్ డాక్టర్ కొండా నరసింహారావు అలివేలు మంగాదేవి,జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి,జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం,జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్ధసారధి,టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి గద్దె అనంతలక్ష్మి శ్రీనాధుని 13వ తరం వంశీయులు డాక్టర్ కావూరి శ్రీనివాసశర్మ తదితరుల చేతుల మీదు ఘనంగా సన్మానించారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల నూతన క్యాలెండరు ఆవిష్కరణ



**దుర్గి, జనవరి 22, ప్రభాతవార్త :** నాల్గవ తరగతి ఉద్యోగుల నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. బుధవారం దుర్గి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉద్యోగ సంఘం నాయకులు, ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి గుంటూరు జిల్లా ఈసి నెంబర్ బి.శ్రీనివాసరావు, ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్య ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువతి ఆత్మహత్య

**మాచర్ల, జనవరి 22 ప్రభాతవార్త:** అనారోగ్యంతో మనస్తాపానికి గురైన యువతి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మాచర్ల పట్టణంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... మాచర్ల పట్టణంలోని 10వ వార్డుకు చెందిన అఖిల (19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. గత కొంతకాలంగా అనారోగ్యానికి గురికావడంతో మనస్తాపానికి గురైంది. తల్లిదండ్రులు పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరి వేసుకుంది. సాయంత్రానికి ఇంటికి చేరుకున్న తల్లిదండ్రులు తలుపు తీయగా ఉరికి వేలాడుతూ కుమార్తె కనిపించడంతో రోదనలు మిన్నంటాయి. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. బుధవారం అఖిల మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**మాచర్ల, జనవరి 22 ప్రభాతవార్త:** మాచర్ల మండలంలోని కొత్తపల్లి, జమ్మలమడక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మిరప, మొక్కజొన్న పంటలను బుధవారం పరిశీలించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరప పంటలో అక్కడక్కడా నల్లతామర పురుగును గుర్తించామన్నారు. దీని నివారణకు జిగురు అట్టలను పొలంలో అక్కడక్కడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉధృతి ఇంకా ఎక్కువగా ఉంటే సిప్రొథిల్ మందును పిచికారీ చేయాలన్నారు. రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అభిషిక్తవర్మ, ఎంపీఈఓ అనిల్‌కుమార్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మాచర్లగా చేద్దాం : మునిసిపల్ ఛైర్మన్

**మాచర్ల, జనవరి 22 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా చేద్దామని



మునిసిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు పిలుపునిచ్చారు. బుధవారం మాచర్ల పురపాలక సంఘ కార్యాలయంలో వ్యాపార వర్గాలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమి వేడెక్కుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లను తిని పశువులు కూడా మృత్యువాత పడుతున్నాయన్నారు. వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులు ప్రత్యామ్నాయం ఆలోచించాలన్నారు. జూట్ బ్యాగులు, పేపర్ సంచులను వినియోగించాలన్నారు. ప్రజల్లో కూడా ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. పట్టణాభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వ్యాపారులు పాల్గొన్నారు.

## పాడి రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**రెంటచింతల, జనవరి 22 ప్రభాతవార్త:** ఏపీ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రైతులకు మేలు చేసేవిధంగా పశు ఆరోగ్య శిబిరాలను ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో మండల పరిధిలోని మిట్టగుడిపాడు గ్రామంలో బుధవారం పశు వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి షేక్



బషీర్ పశువుల్లో గర్భాశయ వ్యాధులు, ఇతర వ్యాధులకు చికిత్స అందించారు. ఆవులకు గర్భకోశ చికిత్స, చూడి పరీక్షలు నిర్వహించారు. ప్రనభుత్వం ఏర్పాటు చేస్తున్న పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పశువైద్యశిబిరంలో 51 మంది పశుపోషకుల ఆవులు, గేదెలకు చికిత్సతోపాటు 1150 జీవాలకు బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు బాబు, రమేష్‌నాయక్, త్రివేణి, భవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దులు కనిపించడం లేదంటూ ఫిర్యాదు

**వెల్దుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** కొట్టంలో కట్టి ఉంచిన ఎద్దులు రాత్రికి రాత్రే చోరీకి గురైన సంఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... వెల్దుర్తి మండలం మండాది గ్రామానికి చెందిన పులి వెంకటరెడ్డి తన రెండు ఎద్దులను మేపుకొచ్చి సోమవారం రాత్రి కొట్టంలో కట్టివేశాడు. మంగళవారం ఉదయం లేచి చూసేసరికి కొట్టంలో ఎద్దులు కనిపించలేదు. రోజంతా వెతికినా ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో చోరీకి గురైనట్లు భావించి వెల్దుర్తి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా సుబ్రమణ్యస్వామి ఆరాధన మహోత్సవం

**దుర్గి, జనవరి 22, ప్రభాతవార్త :** ధర్మవరం శ్రీచిరుమామిళ్ళ సుబ్రమణ్యస్వామి 143వ ఆరాధన మహోత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునుంచే స్వామివారిని భక్తులు దరి ్శంచుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామివారిని పురవీధుల్లో ఊరేగించారు. ఆరాధన మహోత్సవాలకు స్థానికులే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ సన్నిధిలో అన్నదానం నిర్వహించారు. కోలాట ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సాయంత్రం నిర్వహించిన పలు



పాటకచేరి, పౌరాణిక నాటక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకునా ్నయి. స్వామివారి దర్శనానికి వచ్చిన ప్రముఖులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీగా జనసేన

### -జనసేన నియోజకవర్గ సమన్వయకర్త అంకారావు



**గురజాల, జనవరి 22 ప్రభాతవార్త:** గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలోకి జనసేన పార్టీని ఎన్నికల సంఘం చేర్చిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు అన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాజంలో మార్పు కోసం పవన్‌కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు. సామాజిక పరిస్థితులను విముక్తి చేయడానికి స్థాపించిన జనసేన భవిష్యత్తుకు భరోసా నిలుస్తోందన్నారు. రాజకీయాల్లో సామాన్యుడిని భాగస్వామి చేసేందుకు జనసేన పెద్దపీట వేస్తుందన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల నుంచి జనసేన అభ్యర్థులు గెలుపొంది చరిత్ర సృష్టించారన్నారు. వైసీపీ ఎన్ని ఆటంకాలు కల్పించినా వారాహి యాత్రతో ప్రజలకు చేరువయ్యామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటులో పవన్‌కళ్యాణ్ కీలకపాత్ర పోషించారన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు సంక్షేమంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని అంకారావు అన్నారు.

## ఇఓపిఆర్‌డి నరసింహారావు ఆకస్మిక మృతి బాధకరం : ఎంపిపి



**అమృతలూరు, జనవరి 22, ప్రభాతవార్త:** అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, అందరితో కలసి మెలసి ఉంటూ అకస్మాత్తుగా గుండెపోటులో అమృతలూరు ఇఓపిఆర్‌డి, రేపల్లె డివిజన్ ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ జి.నరసింహారావు మృతి చెందడం బాధకరమని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ తెలిపారు. ఈ నెల 20వ తేది తెల్లవారుజామున 3.30గంటలకు గుంటూరు తన స్వగృహంలో మృతి చెందిన ఇఓపిఆర్‌డి నరసింహారావు సంస్మరణ సభ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు చిత్రపటానికి ఎంపిపి, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, ఎఓ మహాలక్ష్మి, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## 30రోజుల పెసర,మినుముకు తేలికపాటి నీటి తడి ఇవ్వాలి



**అమృతలూరు, జనరవి 22, ప్రభాతవార్త:** మండల హెడ్‌క్వార్టర్ అమృతలూరు, పాంచాళవరం గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రబీ పంట పొలాలలను పరిశీలించి, అనంతరం జరిగిన సభల్లో ఎఓ వి.లోకేశ్వరి రైతులకు మినుము, పెసర పంటల సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. మినుము, పెసర 30-35రోజుల పంటకు తేలికపాటి నీటి తడి ఇవ్వవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎఇఓ ఐ.శ్రీకాంత్, విఏఏలు సాయిదుర్గ, పి.సుధీర్, కె.ఈశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## చివరి భూములకు సాగునీరు అందించాలి



**పెదకూరపాడు, జనవరి 22 ప్రభాతవార్త :** చివరి భూములకు సాగునీరు అందించాలని పిడిఎఫ్ నాయకులు దర్శి శేషారావు కోరారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ డానియేలుకు వినతిపత్రం అందజేశారు. మేజర్ కాలువల కింద బుచ్చయ్యపాలెం, రామాపురం, అబ్బరాజుపాలెం, మైనర్ కాలువ కింద భూములకు నీరు అందడం లేదన్నారు. మునగోడు కాలువ కింద గారపాడు, హుస్సేన్‌నగరం, లగడపాడు గ్రామాల పరిధిలో భూములు బెట్టకు వచ్చాయన్నారు. ఎస్ మైనర్ కింద కాలువ చివరి భూములకు పెదకూరపాడు గ్రామంలోని కౌలు రైతులు పొలాలకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సి.హెచ్.అంకమ్మరావు, సుభాని, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య విధానంలో కళాశాలల నిర్వహణపై సమీక్ష



**మంగళగిరి,జనవరి 22,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పది ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్య (పిపిపి) విధానంలో కళాశాలల నిర్వహణపై చర్చించి,జాతీయ వైద్య కమీషన్ మార్గదర్శకాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుచేసిన కమిటీ వారు సమరి ్పంచు నివేదికను బట్టి మిగిలిన వైద్యకళాశాలలను సేఫ్ క్లోజర్ చేయనున్నట్లు వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు పేర్కొన్నారు. సా ్థనిక ఆటోనగర్‌లోని ఏపిఎంఎస్ఐడిసి కార్యాలయం నందు వైద ్యఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**ఈ సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలు...**

మందుల అవసరార్థం జన ఔషధి వారితోసంప్రదించి అన్నింటిని అందుబాటులోనికి తీసుకొచ్చి పేద ప్రజలకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసేవలు ఎల్లవేళలా అందుబాటులోనికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచే ్చదిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. పేద ప్రజలకు పూర్తిస్థాయి వైద ్యసేవలను అందుబాటులోకి తీసుకురావాలనే దృఢ సంకల్పంతో పితాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు 100పడకల ఆస్పత్రి అభివృధ ్ధి పనులపై,ఐటి మంత్రి,స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో నిర్మించనున్న 100పడకల ఆస్పత్రి అభివృద్ధి పనులపై కర్నూల్లో నిరా ్మణదశలోఉన్న క్యాన్స ర్ ఆస్పత్రి పై చర్చించారు. సమావేశంలో శాప్ ఏపిఎంఎస్ఐడిసి నూతన వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గిరీష,ప్రస్తుత ఏపిఎంఎస్ఐడిసి వైస్‌ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సిరి,చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరావు,ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ హర్షవర్ధన్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమోహన్, జనరల్ మేనేజర్ సూర్యకళ, ఏపిఎంఎస్ఐడిసి వివిధ విభాగాధిపతులు, ఆరోగ్యశాఖాధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల అప్రమత్తతోనే సుఖ ప్రయాణం

### -జిల్లా ఉప రవాణా కమీషనర్ కె.సీతారామిరెడ్డి

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని జిల్లా ఉప రవాణా కమిషనర్ కె.సీతారామిరెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బుధవారం విజా ్ఞన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కమిషనర్ కె.సీతారామిరెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, రాష్ డ్రైవింగ్,



సెల్‌ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థలలో పనిచేసే డ్రైవర్లు మరింత అప్రమత్తతతో పాటు పరిమితికి మించి విద్యార్థులను బస్సులోపలికి అనుమతించరాదన్నారు. సెల్‌పోన్ మాట్లాడుతూ గానీ, అధిక వేగంతో బస్సులను నడుపరాదని డ్రైవర్లను హెచ్చరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డ్రైవర్లందరూ మెడికల్ చెకప్ చేయించుకోవాలన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదల్లో మరణించకూడదనే ఉద్దేశంతో డ్రైవర్లకు అవగాహన కల్పించే విధంగా భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పదే పదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ సామాన్య ప్రజలు పెడచెవిన వేస్తున్నారన్నారు. పొరపాటున జరగరానిది ఏదైనా జరిగితే బస్సులో ప్రాథమిక చికిత్సకు సంబంధించిన కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, తెనాలి మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ టి.రాఘవరావు, మధుసూధనరావు, చేబ్రోలు మండలం ఎస్సై డీవి క్రిష్ణ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మలా ఫార్మసీ కళాశాల్లో అంతర్జాతీయ సదస్సు

**మంగళగిరి,జనవరి 22,ప్రభాతవార్త :** మంగళగిరిలోని నిర్మల ఫార మ్సీ కళాశాల్లో "యాన్ ఇంటర్నేషనల్ సింపోసిఎం ఆన్ సస్టైనబుల్ డ్రగ్ డిజైన్ అండ్ నానో పార్టికల్ డెవలప్‌మెంట్ - క్వాంటం అండ్ కాంపుటేషనల్




పర్స్పెక్టివ్స్" అను అంశంపై రెండురోజుల జాతీయ సదస్సు లో భాగంగా బుధవారం ప్రారంభించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి తెలియజేశారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్యవక్తలుగా ఈజిప్ట్ దేశం నుండి హల్వాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ డిఖిల్,ఉత్తరాఖండ్ నుండి గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసె ర్చ్ సంస్థ ప్రొఫెసర్ సిసిర్ నంది,కలకత్తా యూనివర్సిటీ ఆఫ్ కళ్యాణి నుండి డాక్టర్ ఆస్మిత సమాధర్,పూణే యూనివర్సిటీ నుండి డాక్టర్ అమిత్‌రాయ్,స్లొవినియా దేశం నుండి ఆన్‌లైన్ ద్వారా ప్రొఫెసర్ జానేస్ మరి ్వ,తదితరులు పాల్గొని ఫార్మసీ రంగంలోని వివిధ ఆవిష్కరణ లను,అధునాతన మరియు వివిధ అంశాలపై విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అవగాహన కల్పించారు. సదస్సుకు ముఖ్య అతిధులుగా ఏఎన్‌యు విసి ప్రొఫెసర్ గంగాధరరావు, ఏఎన్‌యు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగం ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.ప్రమీలరాణి,నిర్మల ఫార్మసీ కళాశాల ప్రెసిడెంట్ రెవ.సిస్టర్ డాక్టర్ యు.శౌరీలు,కళాశా కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి,నిర్మల పాఠశాల సంస్థల కరస్పాండెంట్ రెవ.సిస్టర్ జాన్‌పాల్,సిస్టర్ అఘుతా,రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి డాక్టర్ శ్రీరేఖ,ఆచార్య బి.తంగబాలన్,హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.నాగభూషణం,లక్ష్మీ అనూష,డాక్టర్ రమేష్‌బాబు,డాక్టర్ ఎ.లక్ష్మణరావు, డాక్టర్ ప్రశాంతి అవెంజలిన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రార ్థనాగీతం మరియు స్వాగత నృత్యం చేసిన తర్వాత అతిధులు దీపప్రజ్వలనతో కార ్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన సావనీరు విడుదల చేశారు. కార్యక్రమానికి వివిధ దేశాలు,రాష్ట్రాలనుండి అన్‌లైన్‌లో అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వివిధ కళాశాలల నుండి సుమారుగా 1000మంది విద్యార్థులు పాల్గొన్నారని,విద్యార్థులు వారి పరిశోధనా అంశాలను పోస్టర్ మరియు ఓరల్ సెషన్‌లో ప్రదర్శించిన ప్రతిభను కనబరిచారని ప్రో గ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ హరేకృష్ణ రాయ తెలియజేశారు. కార ్యక్రమానికి కళాశాల విభాగాధిపతులు డాక్టర్ పద్మావతి,డాక్టర్ షేక్ ఆశాభేగం,డాక్టర్ జి.స్వప్న,డాక్టర్ షేక్ ఆలీ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రేఖా సురేష్‌బాబు,డాక్టర్ స్పందన,డాక్టర్ సౌజన్య,డాక్టర్ లక్ష్మయ్య,డాక్టర్ ఆర్.నరసింహానాయక్,ఇతర అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,బి.ఫార ్మసీ,ఫార్మా.డి,ఎం.ఫార్మసీ,డి.ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కాండం తొలుచు పురుగుపై రైతులు శ్రద్ధ పెట్టాలి

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** ప్రస్తుతం మొక్కజొన్న పంటలు కాండం తొలుచు పురుగు కనిపిస్తుందని, దీని నివారణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య సూచించారు. మండల పరిధిలోని పొన్నూరు పట్టణం, నిడుబ్రోలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ మొక్కజొన్నలో కాండం తొలుచుపురుగు, కత్తెర పురుగు ఉనికిని గుర్తించినట్లు చెప్పారు. రైతులు సస్యరక్షణ చర్యలు అయినటువంటి గుళికలు కార్బో ఫ్యూరాన్ 3జి 10కిలోలు ఒక ఎకరానికి వాడాలన్నారు.



మినుము, పెసర పంటలలో ఆకు చుట్టు పురుగు,మారుకా మచ్చల ఉనికిని గుర్తించినట్లు చెప్పారు. మినుము, పెసర పంటలలో వచ్చే బూడిద తెగులు గుర్తించి సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మినుము, పెసర పంటలలో దిగుబడి సాధించేందుకు ఫార్ములేషన్ నెంబర్4, పొటాషియం నైట్రేట్ పోషకాలను ఎటువంటి పురుగు మందు, తెగులు మందుతోనైనా కలిపి పిచికారి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది వేము ప్రియాంక, జయశ్రీ, సురేష్‌బాబు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యూఫోరియా మ్యూజికల్ నైట్‌కి అందరూ ఆహ్వానితులే..

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్. మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహిస్తు న్నాం. ప్రతి ఒక్కరూ కుటుంబసమేతంగా వచ్చి ఈ షోలో పాల్గొనాలని కోరుకుంటున్నాను. ఆడియన్స్ ఖర్చు చేసిన ప్రతి ఒక్క రూపాయి తిరిగి సమాజ సేవకే ఉపయోగపడుతుంది అన్నారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫోరియా మ్యూజికల్ నైట్ షో జరగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, ఎన్టీఆర్ ట్రస్ట్ సిఈవో రాజేంద్ర కుమార్, ఎన్టీఆర్ ట్రస్ట్ సివోవో గోపి పాల్గొన్నారు. ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి నారా భువనేశ్వరి మాట్లా డుతూ, మా ఆహ్వానం అంగీకరించి ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. నాన్న నందమూరి తారక రామారావు అలా పిలిస్తే మీకు ఇష్టం ఉండదు. మన అన్నగారు నందమూరి తారక రామారావు ఆయన చాలా కష్టపడి పైకి వచ్చిన మహోన్నత వ్యక్తి. ప్రజలే దేవుళ్ళు అని భావించి బడుగు బలహీన వర్గాల కోసం, రాష్ట్ర ప్రజల కోసం వాళ్ళ భవిష్యత్తు కోసం ఏమీ ఆశించకుండా రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ప్రజల కోసం



విప్లవాత్మకమైన పథకాలను ఎంతో ధైర్యంతో ముందుకు తీసుకువెళ్లారు. రెండు రూపాయలకి కిలో బియ్యం, ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు.. ఇలా ఎన్నో పథకాలు తెలుగు జాతిని, ప్రజల్ని మనసులో పెట్టుకొని ముందుకు తీసుకువెళ్లారు. మన ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు, ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రజలకు విద్య, వైద్య, ఆరోగ్యం అందుబాటులో వుండాలని ఎన్టీఆర్ మెమొరియల్ ట్రస్ట్‌ని స్థాపించారు. అధి కారంలో ఉన్న ఏ ప్రభుత్వం సహాయం తీసుకోకుండా 28యేళ్లుగా ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఎన్టీఆర్ ఆశయా లని ట్రస్టు పాటిస్తోంది. ఆయన కలలని నెరవేర్చడానికి మేము ఎప్పుడూ ముందుంటాం. 2013లో వచ్చిన పైలన్ తుఫాన్, 2014లో వచ్చిన హుదూద్ తుఫాన్, 2018 కేరళ వచ్చిన తుఫాన్ సమయంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందు అడుగేసి ప్రజల కావాల్సిన సహాయం అందించింది. ట్రస్ట్ ద్వారా ప్రజాసేవాలో అందరికంటే ముందుటాం. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా, జెనిటిక్ డిసార్డర్ తలసేమియాతో చాలా మంది పిల్లలు, పెద్దలు బాధపడుతున్నారు. ఈ వ్యాధి వున్న వారికి బ్లడ్‌లో హిమోగ్లోబిన్ చాలా తక్కువగా వుంటుంది. ఊపిరి పీల్చుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు. ఇది తీవ్రంగా వచ్చినప్పుడు రక్త మార్పిడి వెంటనే జరగాలి. దీనికి చాలా రక్తం అవసరం. బ్లడ్ డొనేషన్‌పై ప్రజల్లో చాలా అపోహాలు వున్నాయి. బ్లడ్ డొనేషన్ చేయడానికి భయపడాల్సిన అవసరం లేదు. నిపుణులు అన్ని పరిశీలించిన తర్వాత బ్లడ్ తీసుకుంటారు.

బ్లడ్ డొనేషన్ సొసైటీకి చాలా గొప్ప డొనేషన్.మీరు ఇచ్చే ప్రతిరక్తపు బిందువు చాలా జీవితాలని నిలబెడుతుంది. అది ప్రజలు గుర్తించాలి. ఈ గొప్ప కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి మాకు ముందు గుర్తుకు వచ్చింది ఎన్ తమన్. సారీ నందమూరి తమన్ (నవ్వుతూ). మా టీం ఆయన్ని కలసిన వెంటనే ఆయన ఒప్పుకున్నా రు. మా ట్రస్ట్ తరపున ఆయనకి హృదయ పూర్వక ధన్యవాదా లు. ఫిబ్రవరి 15న ఎన్టీఆర్ ట్రస్ట్ యూఫో రియా మ్యూజికల్ నైట్ షోని నిర్వహి స్తున్నాం.

# 'బ్యాడ్‌బాయ్ కార్తీక్' ఫస్ట్ లుక్ రిలీజ్

హీరో నాగశౌర్య ప్రస్తుతం ఓ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస రావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఈ చిత్రానికి బ్యాడ్ బాయ్ కార్తీక్ అనే పవర్ ఫుల్ టైటిల్‌ని ఖరారు చేశారు. టైటిల్ నాగ శౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్‌ని సూచిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వ్యాన్ వెనుక కూర్చుని ఇంటెన్స్ లుక్‌తో ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. అతని నుదిటిపై రక్తంతో కూడిన మూడు గోవింద నామాలు, చేతులపై రక్తపు మరకలు కనిపిస్తున్నాయి. వ్యాన్‌పై వున్న స్టిక్కర్ హైదరాబాద్‌లో బాద్ అనే పదాన్ని తొలగించడం అతని పాత్ర దూకుడు స్వభా వాన్ని, యాక్షన్‌ప్యాక్డ్ స్టయిల్‌ని సూచిస్తుంది. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రసూల్ ఎల్లోర్ డీవోపీగా పని చేస్తున్నారు. సంగీత దర్శకుడు హారిస్ జయరాజ్ తెలుగు సినిమాకు కమ్ బ్యాక్ ఇస్తూ మ్యూజిక్ కంపోజ్ చేస్తున్నారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ కాగ, కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటర్. షూటింగ్ కంప్లీట్ కావస్తున్న ఈ చిత్రం ఇంట్రెస్టింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో ప్రమోషన్స్‌ని ప్రారంభించింది. రెగ్యులర్ అప్‌డేట్స్‌తో రాబోతున్నారు మేకర్స్. నటీనటులు: నాగ శౌర్య, విధి, సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్ కుమార్, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, పృథ్వీ, అజయ్, ప్రియ, నెల్లూరు సుదర్శన్, కృష్ణుడు, చమక్ చంద్ర, శివన్నారాయణ, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రామ్ దేశిన (రమేష్) నిర్మాత: శ్రీనివాసరావు చింతలపూడి బ్యానర్: శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ డీవోపీ: రసూల్ ఎల్లోర్ సంగీతం: హారిస్ జైరాజ్ ఆర్ట్: రామాంజనేయులు ఎడిటర్: కోటగిరి వెంకటేశ్వరరావు, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, పృధ్వి, కొరియోగ్రాఫర్స్: రాజు సుందరం, శోబి మాస్టర్, విజయ్ పొలంకి, శిరీష్ లిరిక్స్: చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, కాసర్ల శ్యామ్, కృష్ణకాంత్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యుసర్: శంకర్, పీఆర్వో: వంశీశేఖర్.



# 'బాబీ డియోల్'కు మరో ఆఫర్!


'బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌కి ప్రస్తుతం టైమ్ బాగా కలిసి వస్తోంది. యానిమల్ సినిమాతో ఫామ్‌లోకి వచ్చిన ఆయన రీసెంట్‌గా 'డాకు మహారాజ్'తో తెలుగు తెరకు నేరుగా పరిచయం అయ్యారు. పైగా 'డాకు మహారాజ్'కి విలన్‌గా బాబీ డియోల్ తన పాత్రలో ఒదిగిపోయారు. ఇప్పుడు బాబీ డియోల్‌కి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రాబోతున్న సినిమా 'స్పిరిట్'. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఓ పవర్ ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. కాగా ఈ సినిమాలో బాబీ డియోల్ సీరియస్ పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నాడని, పైగా సినిమాలో బాబీ డియోల్ పాత్ర బాగా పాజిటివ్‌గా సాగుతుందని తెలుస్తోంది. ఇక ఈ చిత్రాన్ని టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీ స్థాయిలో నిర్మించనున్నాయి. అన్నట్టు 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమాగా ఈ చిత్రం రాబోతుందని తెలుస్తోంది. అన్నట్టు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమా కోసం ఇప్పటికే సాంగ్స్‌ను కంపోజ్ చేయడం స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన స్పెషల్ సాంగ్‌ను కూడా ఆల్ రెడీ కంపోజ్ చేశారట.



# చివరి దశలో 'త్రిబాణధారి బార్బరిక్' షూటింగ్

కంటెంట్ బేస్డ్, యూనిక్ కాన్సెప్ట్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. కొత్త పాయింట్‌ను సరికొత్తగా చెప్పే మేకర్ల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతున్నారు. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను,సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాయి. సత్య రాజ్, వశిష్ట, సత్యం రాజేష్ ఇలా ప్రతీ ఒక్కరి పాత్రలకు ఎంత ప్రాముఖ్యత ఉందో టీజర్ చూస్తే తెలుస్తోంది. మరీ ముఖ్యంగా సత్య రాజ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. టీజర్‌లోని విజువల్స్, ఆర్ఆర్, మేకింగ్ స్టాండర్డ్స్ అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. ఈ చిత్రానికి ఇన్ఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన మ్యూజిక్ ఆర్ఆర్, కుశేందర్ రమేష్ రెడ్డి కెమెరా వర్క్, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ప్రత్యేక ఆకర్షణకానుంది. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు మేకర్లు ప్లాన్ చేస్తున్నారు. తారాగణం: సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, విటివి గణేష్, మొట్టా రాజేంద్ర. సాంకేతిక బృందం: బ్యానర్: వానర సెల్యూలాయిడ్, రచన, దర్శకత్వం: మోహన్ శ్రీవత్స, నిర్మాత: విజయపాల్ రెడ్డి అడిదల, సమర్పణ: మారుతీ టీమ్ ప్రోడక్ట్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: రాజేష్, లైన్ ప్రొడ్యూసర్: సురేష్ డీఓపీ: కుశేందర్ రమేష్ రెడ్డి సంగీతం: ఇన్ఫ్యూజన్ బ్యాండ్ ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్, ఆర్ట్ డైరెక్టర్: శ్రీనివాస్ పున్నాస్ ఫైట్స్: రామ్ సుంకర కాస్ట్యూమ్ డిజైనర్: మహి దేరంగుల పిఆర్ఓ: సాయి సతీష్.






ప్రియాంకా అరుళ్ మోహన్ నయా లుక్

# 'తండేల్' థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి సెన్సేషనల్ హిట్ అయింది. రీసెంట్‌గా రిలీజైన సెకండ్ సింగిల్ నమో నమః శివాయ సెన్సేషన్ క్రియేట్ చేసింది. థర్డ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. తండేల్ థర్డ్ సింగిల్ బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్ హైలెస్సో హైలెస్సా జనవరి 23న రిలీజ్ కానుంది. సముద్ర తీరంలో రగ్గడ్ లుక్‌లో లవ్లీ స్మైల్‌తో నిలుచుకున్న నాగచైతన్య, ఎదురుగా బ్యూటీఫుల్‌గా డ్యాన్స్ చేస్తూ సాయి పల్లవి కనిపించిన సాంగ్ అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీకి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు, షామ్‌దత్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. నటీనటులు: నాగ చైతన్య, సాయి పల్లవి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్, నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్, సంగీతం: దేవి శ్రీ ప్రసాద్ డీవోపీ: షామ్‌దత్, ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగాల పీఆర్వో: వంశీ శేఖర్.



# 'రజాకార్' మీట్ ది ప్రెస్

బాబీ సింహా, వేదిక, అనిష్కత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాటా సత్యనారాయణ దరకత్వం వహించారు. గతేడాది థియేటర్స్‌లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో వరల్డ్ డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, సినిమాలను డబ్బు కోసం, ఎంటర్ టైన్ మెంట్ కోసం చేస్తుంటారు. కానీ మేము రజాకార్ సినిమాను ఒక బాధ్యతతో చేశాం. నిజాం పాలనలో రజాకార్లు సాగించిన అకృత్యాలను కళ్లకు కట్టినట్లు చూపించాలనే ప్రయత్నంచేశాం. రేపటి తరాలు రజాకార్ల అకృత్యాలను తెలుసుకోవాలి. మరోసారి అలాంటి వారు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ఈ సినిమా నిర్మించే క్రమంలో నాకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. నన్ను నా కుటుంబాన్ని చంపేస్తామని బెదిరించారు. కానీ నేను భయపడలేదు. సినిమాను నిర్మించాను. ఐఎండీబీలో 9.5 రేటింగ్ వచ్చింది. గోవా ఫిలిం ఫెస్టివల్‌లో సన్మానం చేశారు. మా టీమ్, మా డైరెక్టర్ యాటా సత్యనారాయణ సపోర్ట్‌తో సినిమా సక్సెస్ ఫుల్‌గా ప్రేక్షకులకు రీచ్ చేయగలిగాం. సొసైటీకి ఇది నేను ఇచ్చిన కాంట్రిబ్యూషన్ అనుకుంటా. ప్రజల నుంచి వచ్చిన స్పందన నాకు ఎంతో సంతృప్తిని మిగిల్చింది. ఈ సినిమాను మరో ప్రొడ్యూసర్ చేయలేదని చెప్పగలను. ఇప్పుడు మన తెలుగు వారి ఓటీటీకే మూవీ ఇవ్వాలని ఆహాలోకి తీసుకొస్తున్నాం. ఈ నెల 24వ తేదీ నుంచి ఆహాలో మా సినిమా ప్రీమియర్‌కు వస్తోంది. మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు. నటి ఇంద్రజ మాట్లాడుతూ, రజాకార్ సినిమాను ప్రొడ్యూసర్ గూడూరు సత్యనారాయణ రెడ్డి ఎన్నో కష్టాలకు తట్టుకుని నిర్మించారు. దర్శకుడు యాటా సత్యనారాయణ పదేళ్లు ఈ మూవీ కోసం కష్టపడ్డారు. రజాకార్ల అకృత్యాలకు ఈ సినిమా గొప్ప డాక్యుమెంటరీ. మన నేల చరిత్ర గురించి తెలుసుకోవడం ఇక్కడ బతికే ప్రతి ఒక్కరి బాధ్యత. మతాలకు అతీతంగా ఈ సినిమాను ప్రతి ఒక్కరూ ఆహాలో చూడాలి. ఎందుకంటే ఇది హిందూ, ముస్లిం మతాల మధ్య విభేదాలు సృష్టించే మూవీ కాదు. చరిత్రలో జరిగింది జరిగినట్లు తెరకెక్కించారు. ముస్లిం జర్నలిస్ట్ క్యారెక్టర్ మా సినిమాలో గొప్పగా ఉంటుంది. అలాగే ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన ఆరో నిజాం ఘనతను కూడా చెప్పాం. నేను ఈ సినిమాలో వీరనారి చాకలి ఐలమ్మ క్యారెక్టర్‌లో నటించాను. ఇలాంటి గొప్ప క్యారెక్టర్‌లో నటించే అవకాశం కల్పించిన మా డైరెక్టర్‌కి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు. నటుడు నాగమహేశ్ మాట్లాడుతూ, రజాకార్ చిత్రంలో నేను రాపాక రామచంద్రారెడ్డి అనే దేశ్ ముఖ్ క్యారెక్టర్‌లో నటించాను. చాలా క్రూరమైన పాత్ర ఇది. సినిమాలో కీలకమైన ఇలాంటి పాత్రలో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు యాటా సత్యనారాయణకి థ్యాంక్స్. ఆయన ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమాను రూపొందించారు అన్నారు. డైరెక్టర్ యాటా సత్యనారాయణ మాట్లాడుతూ, మా రజాకార్ మూవీకి తెలుగుతో పాటు హిందీ, మరాఠీ, ఇతర భాషల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. 18 ఫిలిం ఫెస్టివల్స్‌కు అప్లై చేస్తే 15 ఫిలిం ఫెస్టివల్స్‌కు సెలెక్ట్ అయ్యింది. గోవాలో జరిగిన ఇఫ్ఫీలో బెస్ట్ ఇండియాడెబ్యూగా నమోదైంది, బెస్ట్ డైరెక్టర్‌గా నామినేట్ అయ్యాను. గోవాలో 75 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు రాజాకార్ సినిమా చూసి అప్రిషియేట్ చేశారు. జైపూర్ ఫిలిం ఫెస్టివల్‌లో 72 దేశాల ప్రతినిధులు వచ్చి మా మూవీ చూశారు. ఇంత గొప్ప స్వాతంత్ర్యపోరాటం జరిగిందా అని వారంతా ఆశ్చర్యపోయారు. ఎన్నో అవార్డ్‌లు దక్కించుకుంది మా మూవీ అన్నారు. ఆర్ట్ డైరెక్టర్ తిరుమల తిరుపతి మాట్లాడుతూ, రజాకార్ సినిమాకు ఆర్ట్ వర్క్ చేసే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్. చాలా పెద్ద స్పాన్ ఉన్న చిత్రమిది. ఇలాంటి హిస్టారికల్ మూవీకి ఆర్ట్ వర్క్ చేయడం ఎంతో హ్యాపీగా అనిపించింది. డైరెక్షన్ టీమ్, మా డైరెక్టర్ ఇచ్చిన ఇన్‌పుట్స్, మెటీరియల్ సపోర్ట్‌తో వర్క్‌చేశాను. ఈ సినిమా పూర్తయ్యాక నాకు సంతృప్తి కలిగింది అన్నారు.



# శరవేగంగా 'తమ్ముడు' షూటింగ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ తమ్ముడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో నిర్మితమవుతున్న 56వ చిత్రమిది. ఈ చిత్రంలో లయ కీలక పాత్రను పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్‌లో తమ్ముడు సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. తమ్ముడు సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. సంక్రాంతి ఫెస్టివల్ బ్రేక్ లేకుండా శరవేగంగా చిత్రీకరణ జరుపుతున్నారు. ప్రస్తుతం సినిమా క్లైమాక్స్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. దర్శకుడు శ్రీరామ్ వేణు వీలైనంత త్వరగా హై క్వాలిటీతో మూవీ కంప్లీట్ చేసేందుకు శ్రమిస్తున్నారు. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను 'తమ్ముడు' సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. త్వరలోనే తమ్ముడు సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. నటీనటులు: నితిన్, లయ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కేవీ గుహన్, ఎడిటింగ్: ప్రవీణ్ పూడి మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, పీఆర్వో: వంశీ కాకా, జీఎస్ కే మీడియా బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: దిల్ రాజు, శిరీష్ రచన, దర్శకత్వం: శ్రీరామ్ వేణు.



23-1Pg5.qxd:23-1Pg5.qxd 01/01/01 8:44 AM Page 1



# జన్మతః పౌరసత్వం రద్దుపై 22 రాష్ట్రాలు న్యాయపోరాటం



## తొలి అడుగులోనే వివాదాస్పదంగా ట్రంప్ నిర్ణయాలు

**వాషింగ్టన్ డిసి, జనవరి 22:** వివాదాలతో సవారీచేయడం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అలవాటుగా మారిపోయింది తన తొలివిడత అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో అనుసరించిన దూకుడు కూడా ఏమాత్రం తగ్గలేదు. ఆయన ప్రమాణస్వీకారంచేసిన తర్వాత చేసిన తొలి సంతకాలు ఇపుడు ఆయనకు వివాదాలు తెచ్చిపెడుతున్నాయి. తాజాగా అమెరికా రాజ్యాంగం 14వ అధికరణం కింద ప్రవేశపెట్టిన జన్మతఃపౌరసత్వ హక్కు చట్టాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించి అందుకు సంబంధించిన కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకంచేసారు. శతాబ్దానికి పైగా అమలులో ఉన్న ఈ చట్టాన్ని రద్దుచేయడం వల్ల అమెరికాలో పుట్టిన పిల్లలకు ఇపుడు పౌరసత్వం లభించే అవకాశాలు లేకుండా పోతున్నాయి. వీటిపై ఇపుడు డెమొక్రాట్ల ఆధ్వర్యంలోని 22 రాష్ట్రాలు ఉద్యమిస్తున్నాయి. న్యాయపరంగా పోరాటానికి దిగుతున్నాయి. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్, వలసవాదుల సంఘాలు, తల్లులు కాబోతున్నవారు ట్రంప్ సంతకం చేసిన వెనువెంటనే కోర్టుల్లో పోరాటానికి పిటిషన్లు దాఖలుచేసారు. 22 డెమొక్రాట్ల అధీనంలోని రాష్ట్రాలతోపాటు కొలంబియా జిల్లా, శాన్‌ఫ్రాన్సిస్కో నగరానికి చెందినవారు బోస్టన్, సియాటెల్‌కోర్టుల్లో దావాలు వేసారు.

అధ్యక్షుడు తనఅధికారాలు, పరిధినిమించి వ్యవహరించారని, అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని, అమెరికా గడ్డపై జన్మించినవారికి పౌరసత్వం మంజూరు అనేది దానంతటదే వస్తుందని అయితే ట్రంప్ ఉత్తర్వుకారణంగా ఇపుడు అన్నీ నిలిచిపోయేప్రమాదం ఉందని ప్రవాసభారతీయులందరూ కలిసి మరో దావావేసారు. ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేకుండా సుమారు 1.50 లక్షలమంది ఏటా అమెరికాలో జన్మిస్తున్న వారికి ఇపుడు పౌరసత్వం లేకుండాపోయే ప్రమాదం ఏర్పడుతుందని మసాచుసెట్స్ అటార్నిజనరల్ ఆండ్రియా జాయ్ కాంప్‌బెల్ అన్నారు. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ఆధారంగా 1868 నుంచి కూడా ఎవరు అమెరికాలో జన్మించినా వారికి ఆదేశ పౌరసత్వం లభిస్తుంది. ఇమ్మిగ్రేషన్ నేషనాలిటీ చట్టం 1952 ప్రకారం ఈ పౌరసత్వం మంజూరవుతుంది. 1868లోనే అమెరికా 14వ సవరణను ధృవీకరించారు. నాలుగేళ్ల అమెరికా సివిల్‌వార్ తర్వాత సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకటిస్తూ ఆఫ్రికన్ అమెరికన్లకు పౌరసత్వ హక్కులేదన్నారు. ఆఫ్రికన్ అమెరికన్లకున్న ప్రాథమిక హక్కులు హరించవేసేవిధంగా ఈనిర్ణయం ఉందని అప్పట్లో అమలుచేయలేదు. బానిసలుగా వచ్చిన వారు అమెరికా పౌరులు కాలేరని అందువల్ల ఫెడరల్‌ప్రభుత్వంనుంచి వారికి రక్షణ లభించదని సుప్రీంకోర్టు డ్రెడ్ స్కాట్ వర్సెస్ సాన్‌ఫోర్డ్ కేసులో పౌరసత్వం మంజూరును తిరస్కరించింది. ఇపుడు ట్రంప్ ద్వారా ఈ వివాదాన్ని మళ్లీ రాజేసినట్లయింది. తండ్రి అమెరికన్ పౌరుడు కాకపోయి ఆతని భార్య అంటే జన్మించిన బిడ్డతల్లి అక్రమంగా అమెరికాలో ఉంటూ ప్రసవించినప్పటికీ ఆబిడ్డకు పౌరసత్వం మంజూరు కాదని ట్రంప్ ఉత్తర్వులు చెపుతున్నాయి. తాత్కాలికంగా చట్టబద్ధంగా తల్లి అమెరికాలో ఉన్నా, విద్యార్థి, టూరిస్టు వీసాలపై ఉన్నవారు, తండ్రి అమెరికా పౌరుడు కాకపోయినా లేదా శాశ్వత నివాసి కాకపోయినా వారిపిల్లలకు పౌరసత్వం వర్తించదు. ఇప్పటికిప్పుడు లెక్కలుచూస్తే అమెరికాలో 11 మిలియన్ల వరకూ అక్రమ వలసదారులున్నారు. గతేడాది జనవరినాటికి ఉన్న ఈ గణాంకాలు ఇపుడు 14 మిలియన్లకు పెరిగే అవకాశం ఉంది. వారి అమెరికాలోపుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం ఇచ్చే అవకాశం ఇవ్వాలి. ఇపుడు ట్రంప్ ఉత్తర్వులప్రకారం అయితే వారికి మెడికెయిడ్ ఆరోగ్య బీమాకూడా వర్తించదు. వారు పెద్దవారయి చట్టబద్ధంగా ఓటింగ్‌లో పాల్గొనడం, ఉద్యోగాలుచేస్తుంటే వారికి పౌరసత్వం ఇవ్వమంటే ఎలా అని రాష్ట్రాలు ఇపుడు కోర్టుల్లో వాదనలు వినిపిస్తున్నాయి. ఆయనకు నచ్చింది ఆయనకు చేసుకుపోతున్నా చివరకు కోర్టులు నిర్ణయిస్తాయని ఆయన సొంతంగా ఏదీ నిర్ణయించడానికి లేదని ట్రంప్ నిర్ణయం లక్షలాదిమందికి నచ్చలేదని అన్నారు. ఇపుడు చట్టరూపంలోకి రావాలంటే ప్రతినిధుల సభలో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. సెనేట్‌లో రిపబ్లికన్లకు 53 మంది ఉన్నారు. 220 మంది ప్రతినిదులసభలో ఉంటే గ్రాండ్‌ఓల్డ్‌పార్టీకి ఇక మెజార్టీపరంగా ఢోకాలేదని అందుకే ట్రంప్ దూకుడుగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ఇపుడు మసాచుసెట్స్, న్యూహ్యాంప్‌షైర్‌లలో నాలుగు కేసులు నమోదయ్యాయి. నాలుగు రాష్ట్రాలు అయితే వాషింగ్టన్‌లో వేరవేరు కేసులు దాఖలుచేసారు. ఐదో లాసూట్ మేరిలాండ్ ఫెడరల్‌కోర్టులో దాఖలు చేసారు. గర్భిణీలబృందం ఈ కేసును దాఖలు చేసింది. అయితే ఇప్పటికిప్పుడు తాత్కాలిక ఉపశమనం వీరికి లభించవచ్చున్న భావన వ్యక్తం అవుతోంది. ప్రకృతి వైపరీత్యాలున్న దేశాలు, సాయుధ విప్లవాలున్న దేశాలు, అత్యంత తీవ్రస్థాయి సంఘటనలు చోటుచేసుకున్న దేశాలకు కొంత ఉపశమనం లభించవచ్చున్న అంచనాలున్నాయి. మొత్తం 17 దేశాలకు సంబంధించి పదిలక్షలమంది ప్రజలకు ఈ బర్త్‌రైట్ సిటిజన్‌షిప్ సమస్యాత్మకం కానున్నదనే చెప్పాలి. ఈ దావాలతోపాటు నేషనల్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం కూడా ప్రత్యేక లాసూట్ దాఖలు చేసింది. 37 ఏజెన్సీలకు ఈ ఏజెన్సీ ప్రాతినిధ్యం వహిస్తోంది.



## మణిపూర్ బీరేన్‌సింగ్ సర్కార్‌కు జెడియు మద్దతు ఉపసంహరణ

### ఏకైక జెడియు ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్షంలోకి...

**ఇంఫాల్, జనవరి 22:** బీహార్ సిఎం నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. ఆపార్టీకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఇపుడు ప్రతిపక్ష బెంచ్‌ల్లో కూర్చుంటున్నారు. మణిపూర్‌ప్రభుత్వ స్థిరత్వంపై ఈ ప్రభావం మచ్చుకయినా ఉండకపోయినా ఓపక్క బీహార్‌లో కీలక మిత్రపక్షంగా కొనసాగుతూ మణిపూర్‌లో ప్రతిపక్షంగా మారడాన్ని ఎవ్వరూ కూడా ఊహించని విషయంగా చెపుతున్నారు. కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోని నేషనల్‌పీపుల్స్ పార్టీ కూడా మణిపూర్‌లో బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు ఆరుస్థానాలు గెలిచింది. ఎన్నికల తర్వాత కొన్ని నెలలకే ఐదుగురు ఎమ్మెల్యేలు బిజెపికి వెళ్లిపోయారు. దీనితో అధికారపార్టీ నంబర్లు మెజార్టీకి అనుగుణంగా మారాయి. ప్రస్తుతం బిజెపికి అసెంబ్లీలో 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. 60 మంది సభ్యులున్న అసెంబ్లీలో నాగా పీపుల్స్ ఫ్రంట్ ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు స్వతంత్రులు మద్దతివ్వడంతో ఇపుడు మెజార్టీ తగ్గుతుందన్న ప్రశ్న ఉదయించదు. బీరేన్‌సింగ్ జెడియు బీహార్ యూనిట్‌ను రన్‌చేస్తున్నారు. గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు ఆయన లేఖరాసారు. 2022లో జరిగిన ఎనినకల్లో మణిపూర్‌లో ఎన్నికలు జరిగాయి. జనతాదళ్ యునైటెడ్ నుంచి గెలిచిన ఆరుగురు అభ్యర్థులు వెనక్కి వచ్చేసారు. కొన్ని నెలల తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు బీజెపికి పార్టీ ఫిరాయించారు.

స్పీకర్ ట్రిబ్యునల్‌లో ఈ అంశం పెండింగ్‌లో ఉంది. ఇండియా కూటమిలో జెడియు భాగస్వామి అయిన తర్వాత బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించింది. ఇపుడు ఏకైక జెడియు ఎమ్మెల్యేకు సీటింగ్ కూడా మార్చారు. మహ్మద్ అబ్దుల్ నసీర్‌కు విపక్ష బెంచ్‌ల్లో స్థానం కల్పించారు. నితీష్ కుమార్ ఆధ్వర్యంలోని జెడియు ఈ ఏడాది ఎన్నికల్లో 12 స్థానాలు గెలిచింది. బిజెపి మెజార్టీ మార్కు చేరేందుకువీలుగా మిత్రపక్షాలకు సైతం సీట్లు లభించాయి.

బిజెపి, జెడియులు బీహార్‌లో మిత్ర పక్షంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ఈఏడాదే జరగాల్సి ఉంది. జెడియు అధ్యక్షుడు బీహార్‌సీఎం నితీష్‌కుమార్ రాజకీయంగా ఎత్తుపల్లాలను చవిచూసిన వ్యక్తికావడంతో తిరిగి ఎన్డీయే కూటమిలోకి వచ్చేసారు.

## ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు!

### మెమో జారీ చేసిన ట్రంప్ కార్యవర్గం

**వాషింగ్టన్, జనవరి 22:** అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధితఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగాతొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డిఇఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలనుకూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు.

వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కార్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాలకోతపై నూతనఅధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేది ఇంకా స్పష్టం కాలేదు.



## ఓటమి తప్పదని తెలిసే ఆప్ రోజుకో హామీ

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రచారం ఊపందుకుంది. బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ్రచారంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొని ఆమ్ ఆద్మీపార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. ఢిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదని, అది తెలిసేరోజుకో హామీ ఇస్తోందని, ఆపార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని, దీనిపై అధికార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఆప్‌మోసాలకు శీష్‌మహల్ ఒక ఉదాహరణ అని ఢిల్లీ ఎన్నికల్లో కార్యకర్తలవల్లే బిజెపికి విజయం దక్కుతుందన్నారు. పోలింగ్‌కేంద్రంలో 50 శాతం ఓట్లు బిజెపికేపడేలా కార్యకర్తలు ప్రచారం చేయాలని మోడీ సూచించారు. ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్దీ ఢిల్లీలో ప్రచారం హోరెత్తుతోంది. ఈసారి ఎలాగైనా రాష్ట్ర అధికారం చేపట్టాలని పట్టుదలతో ఉన్న బిజెపి అడుగడుగునా ఆప్ పై అవినీతి ఆరోపణలు, మద్యం పాలసీ, నేతల అరెస్టులను ప్రస్తావిస్తోంది. ప్రధానంగా ఇపుడు శీష్‌మహల్ అంటూ కేజ్రీవాల్ అద్దాలమేడ నిర్మించుకున్నారంటూ ప్రధాని తనదైనశైలిలో ఆరోపణలుచేస్తూ దూసుకుపోతున్నారు. ఆప్‌కూడా అందుకు తక్కువేమీ కాదన్నట్లుగా ఓపక్క లేఖాస్త్రాలు సంధిస్తూ, బిజెపిని ఇరుకున పెట్టేప్రశ్నలు సంధిస్తోంది.

## కోటలో మరో ఇద్దరు జెఇఇ విద్యార్థుల ఆత్మహత్య

**జైపూర్, జనవరి 22:** రాష్ట్రంలోని కోటలో కోచింగ్‌కు వస్తున్న అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. ఈనెలలోనే మొత్తంగా ఆరుగురు ఆత్మహత్యలపాలయ్యారు. అస్సాంకు చెందిన నాగాంవ్‌కు చెందిన పరాగ్ అనే విద్యార్థి విద్యార్థి బుధవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతడు నివసిస్తున్న మహావీర్‌నగర్ ప్రాంతంలోని ఆతని ఇంట్లోనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇపుడు ఆత్మహత్యలకు కోట హబ్‌గా మారడంతోపాటు చెడ్డపేరు వస్తోందని విద్యాసంస్థలు కూడా కలవరపాటుకు గురవుతున్నాయి. వర్సిటీ ప్రవేశపరీక్షలు, పోటీపరీక్షల్లో తమ సత్తాను నిరూపించుకునేందుకుగాను విద్యార్థులు ఎక్కువగా రాజస్థాన్‌లోని కోటకు వస్తున్నారు. పరాగ్ ఉదంతానికి కొన్ని గంటలముందే ఆఫ్సాషేక్ అనే యువతి కూడా




హాస్టల్‌రూమ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందింది. ఆమె గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన షేక్ వైద్యకళాశాలలో ప్రవేశం కోసం నీట్ పరీక్షకు సిద్ధం అవుతోంది. ఈ మృతదేహాలను పోస్టుమార్టం కోసం పంపించి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. ఈనెలలోనే 19 ఏళ్ల నీరజ్ ఐఐటి జెఇఇకోసం చదువుకుంటున్న యువకుడు 7వ తేదీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఆ తర్వాత 24 గంటలకే 20 ఏళ్ల అభిషేక్ అనే జెఇఇ విద్యార్థి మరణించాడు. ఇక ఈనెల 16వ తేదీ 18 ఏళ్ల అభిజిత్ జెఇఇకోసం శిక్షణకు వచ్చి ఆత్మహత్యకుపాల్పడ్డాడు. 24 గంటలు గడిచిన వెంటనే మనన్‌శర్మ అనే యువకుడు జెఇఇకోసమే వచ్చి ఆత్మహత్యచేసుకున్నాడు. పరీక్షలకు నాలుగురోజులకు ముందే జెఇఇ అభ్యర్థి ఒకరు ఆత్మహత్యచేసుకున్నాడు. గత ఏడాది 17 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా మొత్తం 38 కేసులునమోదయితే వాటిలో 23 కేసులు ఆత్మహత్యలుగా పోలీసులు నిర్ధారించారు. గత ఏడాది ఈ ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో విద్యార్థుల సంఖ్య తగ్గినప్పటికీ కోచింగ్ సంస్థలకు రూ.3500 కోట్లు ఆదాయం లభించింది.

## ఆర్జీకర్ ఘటనలో దోషికి మరణశిక్ష విధించాలి

### హైకోర్టును ఆశ్రయించిన బెంగాల్ సర్కార్

### దోషి, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాతే పిటిషన్‌ను స్వీకరిస్తామన్న కోర్టు




**కోల్‌కత్తా, జనవరి 22:** ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణనలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్‌రాయ్, సిబిఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై విచారణ జరుపుతామని తెలిపింది. కాగా ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సిబిఐ వ్యతిరేకించింది.

కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని ఇందులో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతేడాది ఆగస్టు 9 రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కార్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

## తుర్కియే ప్రమాదంలో 76కు పెరిగిన మృతుల సంఖ్య



**అంకారా, జనవరి 22:** వాయవ్య తుర్కియేలోని ప్రముఖ స్కీ రిసార్టుహోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతులసంఖ్య పెరిగింది. ఇప్పటివరకూ 76 మందిచనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. మరో 51 మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్సలుపొందుతున్నారు. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్టులోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హోటల్‌లో ఉన్నట్లు అంచనా. ఆదేశ అంతర్గత మంత్రి ఆలీ యెర్లికాయ మాట్లాడుతూ కర్తాల్‌కాయలోని 12 అంతస్తుల హోటల్‌లో తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగిందని రిసార్టుగదుల్లోని తెరలను ఉపయోగించి కిందకు దిగేందుకు యత్నించారని అదికారులు తెలిపారు.

## కుంభమేళాలో మహాప్రసాదాన్ని వడ్డించిన రాజ్యసభ ఎంపి సుధామూర్తి!

**ప్రయాగ్‌రాజ్, జనవరి 22:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాను సందర్శించుకున్నారు ప్రముఖ వితరణశీలి, రాజ్యసభ ఎంపి సుధామూర్తి. మూడు రోజుల పర్యటన నిమిత్తం ప్రయాగ్‌రాజ్ చేరుకున్న ఆమె పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. స్థానిక ఇస్కాన్ క్యాంప్‌ను సందర్శించి భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. తొలుత ఇస్కాన్ కిచెన్‌కు వెళ్లిన ఎంపి అక్కడి వలంటీర్లతో కొంతసేపు ముచ్చటించారు. మెషిన్లతో భోజన తయారీని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కౌంటర్ వద్ద నిలబడి కుంభమేళాకు వచ్చిన భక్తులకు చపాతీ, భోజనం వడ్డించారు. ఈ మహా కుంభమేళాను ఆమె 'తీర్థరాజ్'గా అభివర్ణించారు. తన పూర్వీకులకు తర్పణం వదిలేందుకు ఇక్కడకు వచ్చానని చెప్పారు. మహాకుంభమేళాలో ప్రముఖ ఆధ్యాత్మిక సేవాసంస్థ ఇస్కాన్, అదానీ గ్రూప్‌తో కలిసి నిత్యం లక్షమంది భక్తులకు భోజనాలు సమకూరుస్తోంది. తమ శిబిరాల్లో ఈ భోజనాలు వండి ప్రయాగ్‌రాజ్‌లోని కేంద్రాలకు చేరవేస్తోంది. ఆహారం పంపిణీకి అదానీ గ్రూప్ వంద వాహనాలు, వలంటీర్లనుసమకూర్చింది. దీంతో పాటు గీతా ప్రెస్‌తో కలిసి కుంభమేళాకు వచ్చిన భక్తులకు ఆర్తి సంగ్రహ పుస్తకాలను ఉచితంగా అందిస్తోంది. అదానీగ్రూప్ చైర్మన్ గౌతమ్ ఆదానీ కూడా తన కుటుంబంలో కలిసి ఇస్కాన్ శిబిరాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఇక్కడ భోజన తయారీలో వారు పాలుపంచుకున్నారు. యాత్రికులకు స్వయంగా వడ్డించారు..

## ఆరోగ్యశాఖలో 'ఆప్' రూ. 382 కోట్ల అవినీతి: అజయ్ మాకెన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** దేశరాజధానిలోని ఆమ్ ఆద్మీ పార్టీ సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఆరోగ్యశాఖలో ఆప్ సర్కార్ రూ.382 కోట్ల అవినీతికి పాల్పడిందని కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ లీకైన నివేదికలోని వ్యత్యాసాలను పేర్కొంటూ ఆప్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందంటూ 14 కాగ్ నివేదికలు చూపుతున్నాయని తెలిపారు. అవినీతిపై పోరాటం చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని దుయ్యబట్టారు. ఢిల్లీ మద్యం పాలసీ కారణంగా ప్రభుత్వానికి రూ.2,026 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కాగ్ నివేదిక పేర్కొందని అన్నారు. ఆప్ నేతలు తమ అక్రమాలు ఎక్కడ బయటపడతాయోఅని అసెంబ్లీలో నివేదికలను ప్రవేశపెట్టకుండా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్రం మంజూరు చేసిన నిధులలో 56 శాతం నిధులను ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి వినియోగించుకోవడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఆసుపత్రుల్లో రోగుల కోసం పడకలను పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఆసుపత్రుల్లో పడకలు, ఇతర సౌకర్యాలను కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత కారణంగా ఉన్నట్లు గుర్తించిందని అన్నారు.



## ట్రంప్ వ్యాఖ్యలకు పనామా అధ్యక్షుడు ఘాటుగా కౌంటర్

**దావోస్, జనవరి 22:** పనామా కాలువ తమదేనంటూ గత కొన్నిరోజులుగా వ్యాఖ్యలుచేస్తున్న డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని ఘంటాపథంగా చెప్పారు. దీనిపై పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ మిలినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువను అమెరికా తమకేం బహుమతిగా ఇవ్వలేదని ఘాటుగా అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ములినో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పనామాకాలువపై ట్రంప్ చెప్పిన ప్రతిమాటను కూడా మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎందుకంటే అదంతా నిజం కాదని, ఆకాలువ అమెరికానుంచి మాకు బహుమతిగానో, రాయితీగానో వచ్చింది కాదని, ఆ కాలువ మాదేనని మాకు మాత్రమే సొంతం అని చెప్పారు. ప్రమాణస్వీకారంలో ట్రంప్ మాట్లాడుతూ పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోందని మేం దాన్ని చైనాకు ఇవ్వలేదని పనామాకు ఇచ్చామని ఇపుడు దాన్ని వెనక్కి తీసుకుంటామని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే ములినో స్పందించారు. అంతేకాకుండా ఈ కాలువ విషయంలో చైనా ఎలాంటిజోక్యంలేదని ఆయన స్పష్టంచేసారు. పనామా ప్రజలు ఇలాంటిప్రకటనలతో తప్పుదారి పట్టించలేదరన్నారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాలమధ్య జరిగిన ఒప్పందంమేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే అమెరికా వాణిజ్య, నావికాదళ నైకలనుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలుచేస్తోందని వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేసారు. లేనిపక్షంలో ఆ కాలువను వెనక్కి తీసేసుకుంటామని హెచ్చరించారు. దీనితో రెండుదేశాల మధ్య వివాదం రాజుకుంది.

## ఆటోడ్రైవర్‌ను ఆప్యాయంగా హత్తుకున్న సైఫ్ అలీఖాన్

**ముంబయి, జనవరి 22:** తన ప్రాణాలను కాపాడిన ఆటోడ్రైవర్‌ను బాలివుడ్ నటుడు తన నివాసానికి పిలిపించుకుని ఆతడిని ఆప్యాయంగా గుండెలకు హత్తుకుని తన ప్రాణాలు కాపాడావని కృతజ్ఞతలు చెప్పారు. ఆటోడ్రైవర్ భజన్‌సింగ్ రాణా దాడిజరిగినరోజు ఆటోతో పోతుండగా ఒక మహిళ బిగ్గరగా అరుస్తూ రోకోరోకో అంటూ వచ్చిం దని, వెంటనే తాను అక్కడ రక్తంతో తడిసిన ఒక వ్యక్తిని చూసానని వెంటనే ఆటోలో ఎక్కించుకుని అక్కడికి సమీపంలోనే ఉన్న లీలావతి ఆసుపత్రికి తీసుకుని వెళ్లినట్లు చెప్పారు. అంతకుముందు ఆసుపత్రిలోనే నటుడు రాణాను లీలావతి ఆసుపత్రిలో కలిసి ఆతడికి కృతజ్ఞలు తెలిపారు. సైఫ్ ఆలీఖాన్ రాణా పక్కనే నిలుచుని చిరునవ్వుతో ఫోటోలకు పోజులిచ్చారు.

ఇదిలాఉంటే సకాలంలో స్పందించి ముఖ్యమైన వ్యక్తులు,ఒక సెలబ్రిటీ నటుడికి సకాలంలో చికిత్స అందేవిధంగా స్పందించినందుకుగాను ముంబయిలోని ఒక ప్రైవేటు సంస్థ ఆటోడ్రైవర్‌కు 11 వేల రూపాయల నగదు బహుమతి నిచ్చింది. అంతేకాకుండా భజన్‌సింగ్‌ను దుశ్శాలువతో సత్కరించింది. తనకు మధ్యాహ్నం 3.30 గంటలకు టైమ్ ఇచ్చారని, తాను అక్కడికి వెళ్లేసరికి 4-5 నిమిషాలుగడిచాక లోనికివెళ్లానని,ఆయన కుటుంబం మొత్తం తనను పలకరించారని, అందరూ తనను ఎంతో గౌరవంగా చూసారని అన్నారు.

# అనంతపురంలో భారీ చోరీ

**- కోట్లు విలువచేసే బంగారు నగలు అపహరణ - 25 లక్షలు మాయం**

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరం శివారులో సవేరా ఆసుపత్రి వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న రాజహంస విల్లాస్‌లో బుధవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలియవచ్చింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి ఇంట్లో కోట్ల విలువైన బంగారు నగలు అపహరణ కావడం చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు డాకు మహారాజ్ సినిమా సక్సెస్ మీట్ జరుగుతుండగా మరోవైపు చోరీ సంఘటన చర్చనీయాంశమైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి శివారెడ్డి తన కూతురు వివాహం కోసం దాచి ఉంచిన నగలు, నగదు చోరీ అయినట్లు సమాచారం. కోట్ల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, 25 లక్షల రూపాయల నగదు చోరీ అయినట్లు తెలిసింది.

సిసి కెమెరాలో రికార్డైన దుండగుల కదలికలు ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటనపై జిల్లా పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సంఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



ఆర్‌పిఎఫ్ దళం నిర్వహించిన మారథాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్‌ఎం సిఎస్ గుప్తా

# నేతాజీ జయంతి సందర్భంగా మారథాన్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్‌పిఎఫ్

**గుంతకల్లు రైల్వే,జనవరి 22,ప్రభాతవార్త** ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు,అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. భారత జాతీయ సైన్యాధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక డిఆర్ఎం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో దక్షిణ మద్య రైల్వే గుంతకల్లు డివిజన్ రక్షక దళం ఆర్‌పిఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ టి మురళీక్రిష్ణ ఆద్వర్యంలో జరిగే మారథాన్ ర్యాలీని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నేతాజీ తన జీవితాంతం యువత ఎప్పుడూ అధైర్య పడకుండ,ధైర్య సాహసాలతో దృఢసంకల్పంతో ఉండాలని కాంక్షించేవారని ఆయన స్ఫూర్తిని నేటితరం యువతలో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో శౌర్య దినోత్సవం సందర్బంగా 42.2కి.మీల మారథాన్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో తమతో పాటు మరో 72మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్ డిఎంఇ మంగాచార్యులు,ఎస్‌సి అనిల్‌కుమార్ సింగ్,వివిధ విభాగాలకు చెందిన అధికారులు అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి నారాలోకేష్‌తో జేసి పవన్

# చంద్రబాబు, లోకేష్‌తో భేటీ అయిన టిడిపి యువ నేత జెసి పవన్

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమలు నెల కొల్పేందుకు వీలుగా పెట్టుబడిదారులు కలిసేందుకు దావోస్ పర్యటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత, మంత్రి లోకేష్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు జేసి పవన్‌రెడ్డి బుధవారం సిఎం చంద్రబాబునాయుడుని, మంత్రి నారాలోకేష్‌ను ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంతో, మంత్రి లోకేష్‌తో జెసి పవన్ ఏమి చర్చించారన్నది తెలియాల్సి ఉంది.

# అనంతపురంలో అట్టహాసంగా 'డాకు మహారాజ్' సక్సెస్‌మీట్

**- విజయోత్సవ సంబరాలకు భారీగా తరలివచ్చిన అభిమానులు**

**- సినీ హీరో బాలకృష్ణ, మంత్రి సబిత, ఇతర ఎమ్మెల్యేలు హాజరు**



**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో**అనంతపురం జిల్లా క ఏంద్రంలో సవేరా ఆసుపత్రి సమీపంలో బుధవారం రాత్రి అట్టహాసంగా డాకు మహారాజ్ విజయోత్స వ పండగ సంబరాలు జరిగాయి. సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాకు మహారాజ్‌లో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణతోపాటు డైరెక్టర్ బాబి, సినిమా హీరోయిన్లు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో బాలకృష్ణ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. టిడిపి నాయకులు కూడా ఎక్కువ మంది హాజరు కావడం విశేషం. రాష్ట్ర మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, హిందూపురం ఎంపి బి.కె.పార్థసారథి, ఎ మ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూరారెడ్డి, బండారు శ్రావణిశ్రీ, మాజీ మేయర్ స్వరూప, టిడిపి జిల్లా మహిళా నేత విశాలాక్షి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాబిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కి ప్రత్యేకంగా నందమూరి బాలకృష్ణ పరిచయం చేశారు.

# దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ, జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉంగుటూరు మండలం బాదంపూడి లో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో ట్రైనింగ్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.135వ బ్యాచ్‌లో శిక్షణ పొందుటకు అభ్యర్థులు 19 ఫిబ్రవరి, 2025 వ తేదీలోగా వారి దరఖాస్తులను మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లాకు పంపాల్సి ందిగా ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.. 5వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదవడం, రాయడం తెలిసిన వారికి అవకాశం ఇవ్వబడును. 18 సంవత్సరములు నుండి 30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు.. అర్హతలు పై ఎంపిక కమిటీ ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవము సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరిచి పంపవలసిందిగా కోరుచున్నారు. ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని వారికి, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకము నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు ఈ శిక్షణ పొందుటకు అర్హులుగా పేర్కొన్నారు.. ఉపకార వేతనము లేకుండా, ఇందులో చేరడానికి 20 సీట్లు అందుబాటులో కలవు.. 20.02.2025 ఉదయం 11.00 గంటలకు ఇంటర్వ్యూలను, మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో జరుగును. ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కార్యాలయం నోటీసు బోర్డు లో ఉంచుతారన్నారు. ఎంపిక అయిన అభ్యర్థులకు 01.03.2025 నుండి 31.05.2025 వరకు నిర్వహించబడును.. శిక్షణా కాలంలో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లలో చేపలు పెంపకము గురించి భోదన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వబడును. అభ్యర్థి బయోడేటాలను స్వదస్తూరీ గాని, టైప్ చేసి గాని ధరకాస్తులు 19.02.2025 వ తేదీ లోగా ఈ కార్యాలయమునకు చేరవలయును. సదరు ధరఖాస్తు ఫారము సంబంధిత జిల్లా మత్స్యశాఖ అధికారి, ఏలూరు లేదా మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో లభించును. ఇంటర్వ్యూకు హాజరుయ్యే అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు విధిగా తీసుకురావలెను. ఇతర వివరములకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి (సెల్ నెం. 9573337484) మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 1 (సెల్ నెం. 7286993033), మత్స్యశాఖ అధికారి, బాదంపూడి 2 (సెల్ నెం. 9492337469) వారిని కార్యాలయము పనివేళల్లో సంప్రదించాల్సి ందిగా ఆ ప్రకటనలో ఏలూరు జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీ కే.ఎస్.వి.నాగలింగచార్యులు ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రధానార్చకులు అలంకరణ బ్రహ్మ శివైక్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 22, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ప్రధానార్చకులు అలంకార బ్రహ్మ శ్రీ లింగంభొట్ల బద్రీనాద్ శివైక్యం చెందారు. అమ్మవారిని కీలకంగా దేవినవరాత్రి ఉత్సవాల్లో పలు అవతారాల్లో పలు దేవీ మూర్తులుగా అలంకరించడంలోను దేవీ రూపములను దర్శింపచేయగల అలంకార బ్రహ్మ పెద్ద వయస్సు కారణమున బుధవారం ఉదయం గుండెపోటు వలన శివ సాయుజ్యం చేరడం భక్తులను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# 24న పరిటాల రవి 20వ వర్ధంతికి సిద్ధమవుతున్న వెంకటాపురం

**అనంతపురం, జనవరి 22, (ప్రభాతవార్త బ్యూరో)**మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు. వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు ఈవర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గంలోని కీలక నాయకులంతా ఇవాళ వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్ తో చర్చించారు.

మరోవైపు పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్,

వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్ తో చర్చించారు. ఐదురోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.

# డి.సి.ఎం డిమాండ్లకు పుల్‌స్టాప్ పెట్టిన లోకేష్

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు అనేక మంత్రిత్వశాఖలను అప్పగించారని,వాటిపైనే తన గురి ఉందని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు.ఆయనను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రి చేయాలంటూ వరుసబెట్టి తెలుగుదేశం నేతలు పబ్లిక్ సమావేశాల్లో, సామాజిక మాధ్యమాల్లో డిమాండ్ చేస్తూ వచ్చారు. ఈ అంశం జనసేనపై తీవ్రంగా స్పందించింది.లోకేష్‌కు డీ.సీఎం ఇవ్వడం తమ అభ్యంతరం లేదని,.పవన్ సీఎంగా చూడాలనుకుంటున్నామని జనసేన నాయకులు తమ పరిధిలో వ్యాఖ్యానించారు.దీంతో ఈ అంశం వివాదాస్పదం కావడంతో టీడీపీ అధిష్ఠానం కన్నెర్ర చేసింది.

# అమరావతి ఉద్యమ వీరుడినంటూ గూండాగిరి చేస్తే ఊరుకోం

**- ఎమ్మెల్యే కొలికపూడిపై మాజీమంత్రి నాగార్జున ఫైర్**

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టిడిపి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎ కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం విషయంలో జోక్యం చేసుకుని ఒక గిరిజన కుటుంబం భూక్యా కృష్ణ భార్య చంటిపై దాడిచేసి బూటు కాలుతో తన్ని నానా దుర్భాషలాడుతూ వారి కుటుంబంపై దాడిచేసి గాయపర్చడం అవమానభారంతో భూక్యా చంటి అనే గిరిజన మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడటం ఎమ్మెల్యే గూండాగారికి నిదర్శనమని ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ మాజీ మంత్రి మేరుగ నాగార్జున బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ గిరిజన కుటుంబంపై దాడిచేసి క్రమశిక్షణ సంఘం ముందు దాడి చేసిన విషయాన్ని ప్రస్తావించకుండా చంద్రబాబుపై నీళ్లబాటిళ్ల దాడి మాజీ మంత్రి కెఎస్ జవహర్‌పై దాడి మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్‌పై ఈ గిరిజన కుటుంబం దాడి చేసిందని చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఈ గిరిజన కుటుంబం ఏనాడు దాడికి పాల్పడలేదని కాని ఎమ్మెల్యే ఈ గిరిజన కుటుంబంపై దాడి చేయటమే గాక సోషల్ మీడియా విషయాన్ని వక్రీకరించిందని చెప్పడం తన రాజకీయ అజ్ఞానానికి అనైతికతకు నిదర్శనమని అవినాష్ నాగార్జున విమర్శించారు. ఈ ఎమ్మెల్యే రాజకీయ వ్యవహార శైలి మార్చుకోకుండా అమరావతి ఉద్యమం ప్రజలపై గూండాగిరి ముఖ్యంగా దళిత గిరిజన మైనార్టీ వర్గాలపై ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో గట్టిగా తిన బుద్ది చెప్పటానికి వైసిపి అధినేత మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీ కేడర్ ఆయా బాధిత కుటుంబాలకు పార్టీ అండగా ఉంటామని గిరిజన బాధిత కుటుంబానికి వీరు భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.





ఎమ్మెల్యే దాడిలో గాయపడ్డ గిరిజన మహిళకు పరామర్శ, అవినాష్ నాగార్జున పార్టీ శ్రేణుల రాక

ఈ పార్టీ శ్రేణుల రాకతో తిరువూరు నియోజకవర్గంలో తిరువూరు ఎ కొండూరు గంపలగూడెం విస్సన్నపేట మండలాల పార్టీశ్రేణులు నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# ప్రభుత్వ లాంఛనాలతో వీర జవాన్‌కు అంత్యక్రియలు

**- ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొంటుంది: కలెక్టర్ సుమిత్‌కుమార్**



కార్తీక్ మృతదేహంకు ఆర్మీ అధికారుల గౌరవ వందనం

**చిత్తూరు(బంగారుపాళ్యం), జనవరి 22 ప్రభాతవార్త:** భాతరమాత రక్షణ కోసం ప్రాణాలు ఒడ్డిన వీర జవాన్ కార్తీక్ బుధవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారం జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని నార్త్ జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులకు భద్రతా దళాలకు జరిగిన పోరులో భారత సైనికుడు కార్తీక్ వీర మరణం పొందారు. కార్తీక్ స్వస్థలం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంట. గ్రామానికి చెందిన వరదరాజులు, సెల్విల రెండవ కుమారుడు కార్తీక్ 2017లో ఇండియన్ ఆర్మీలో చేరాడు. అప్పటి నుండి దేశ సేవ చేస్తూ ఉన్న కార్తీక్ ఆదివారం ఉగ్రమూకల దాడికి బలయ్యాడు. కార్తీక్ మృతదేహం బుధవారం తెల్లవారుజామున స్వగ్రామం రాగిమానుపెంట గ్రామం చేరుకుంది. అప్పటికే గ్రామస్తులు, పలువురు యువత కార్తీక్ మృతదేహానికి కన్నీటి స్వాగతం పలికారు. సాయంత్రం వారికి చెందిన మామిడి తోటలో కార్తీక్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన భారత సైనిక విభాగ అధికారులు, సిబ్బంది కార్తీక్ మృతదేహంకు గౌరవ వందనం చేశారు. అంతకు ముందు కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చిత్తూరు మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, బంగారుపాళ్యం మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ కార్తీక్ మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దావూస్ పర్యటన నుండి తిరిగి వచ్చిన అనంతరం ఆర్థిక పరంగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. 5 ఎకరాల సాగు భూమి, 5 సెంట్ల ఇంటి స్థలం కార్తీక్ అన్న రాజేష్‌కు ప్రభుత్వ పరంగా ఉద్యోగం అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు తన వంతు సహాయంగా జవాన్ కార్తీక్ తండ్రి వరదరాజులుకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు.

## తిరుమలలో అనుమతి లేకుండా శారదా పీఠం భవనం :హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్త ప్రతినిధి:** అనుమతుల్లేకుండా చేపట్టిన నిర్మాణాలను ఉపేక్షించడానికి వీల్లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. తిరుమల లోని శారదాపీఠం భవన నిర్మాణం విషయంలో ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ భవనం కూల్చివేతకు ఆదేశాలిస్తామని తెలిపింది. తిరుమలలో ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేపడతారని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ప్రశ్నించింది. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిపితే ఏం జరుగుతుందో ఈ కేసు ఉదాహరణ కావాలని పేర్కొంది. విశాఖ శారదాపీఠం తిరుమలలో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నప్పటికీ టిటిడి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తిరుమల క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు,న్యాయవాది తుమ్మా ఓంకార్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. గతంలో ఈ పిటీషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు భవన నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ పిల్‌పై మరోసారి విచారణ జరిగింది. శారదాపీఠం భవనాన్ని సీజ్ చేస్తూ టిటిడి బోర్డు తీర్మానం చేసిందని పిటీషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. బిల్డింగ్ ప్లాన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు ఎలా చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల కూల్చివేతకు ఆదేశాలిస్తామని పేర్కొంది. కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని శారదాపీఠం తరపు న్యాయవాది అభ్యర్థించగా అందుకు అనుమతిస్తూ తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంలో కొన్ని మార్పులు

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ఔటర్ రింగురోడ్డు నిర్మాణంశంలో కొన్ని మార్పులు చోటు చేసుకోనున్నాయి.ఓఆర్ఆర్ ఎంతో కీలకం కానుంది. ఔటర్ రింగురోడ్డు పూర్తయితే సీఆర్డీఏ పరిధిలోని జిల్లాల్లో అభివృద్ధి పరుగులు పెట్టనుంది. ఇతర ప్రాంతాల నుంచి రాజధానికి వచ్చే వారికి ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. ఓఆర్ఆర్‌తో అన్ని రంగాలు అభివృద్ధి చెంది అమరావతితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ ప్రగతికి బాటలు పడనున్నాయి. బహు ప్రయోజనాలున్న అమరావతి ఓఆర్ఆర్ రాష్ట్రానికే గేమ్ ఛేంజర్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. వైఎస్సార్సీపీ పాలనలో అటకెక్కిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి సర్కార్ పెద్ద యజ్ఞమే చేస్తోంది. ఇప్పటికే రాజధాని నిర్మాణ ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వం అమరావతి బాహ్యవలయ రహదారి ప్రాజెక్టుపైనా ప్రత్యేక దృష్టి సారించింది. 189.4 కిలోమీటర్ల దూరంతో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ సహా అన్ని ఖర్చులూ కేంద్రమే భరించనుంది.

# రాజకీయ కారణాలతోనే ఐ అండ్ పిఆర్ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు

**విజయవాడ జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ కారణాలతో సమాచార, పౌరసంబంధాల శాఖ పూర్వపు కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై కేసు నమోదుచేశారని ఆయన తరపు న్యాయవాది మహేశ్వరరెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. కమిషనర్ హోదాలో ఆయన తీసుకున్న నిర్ణయాలకు నేరపూర్వక దుష్ప్రవర్తనను ఆపాదించడానికి వీల్లేదు. చట్ట నిబంధనలకు విరుద్ధంగా నిర్ణ యాలు తీసుకొని ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప క్రిమినల్ చర్యలు వద్దన్నారు.

# తిరుపతిలో డేటా సెంటర్లు ఏర్పాటు చేయండి


**- టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లంబాను కోరిన మంత్రి నారాలోకేష్**



**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ పర్యటనలో భాగంగా టెమాసెక్ హోల్డింగ్స్ భారత్ హెడ్ రవి లాంబాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెమాసెక్ గ్రూప్ అనుబంధ సంస్థ క్యాపిటా ల్యాండ్ ద్వారా పారిశ్రామిక పార్కులు,డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయడంతో పాటు,పారిశ్రామిక క్లస్టర్లలో ఆర్ఈఐటీ విధానంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువల్ ఎనర్జీ,గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. విశాఖ,తిరుపతిలో సెమాటెక్ టెలీమీడియా ద్వారా డేటా సెంటర్లు,డేటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించాలన్నారు. పవర్ ట్రాన్స్ మిషన్‌ను బలోపేతం చేయడం,గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం,బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్లు రవి లాంబా వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ట్రాఫిక్ జాం కారణంగా కాంగ్రెస్ సెంటర్‌లో భేటీకి మంత్రి లోకేష్ కాలినడకన వెళ్ళారు.

# మహాబోధి ఆలయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ఆధ్యాత్మిక పర్యటన

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు., సతీమణి పద్మావతి., ఉప స్పీకర్ కె. రఘు రామ కృష్ణ రాజు , సతీమణి బీహార్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బోధ్ గయా ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణంలో పర్యటించి, దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా భావించబడుతుంది. ఈ ప్రాంతంలోనే



భగవంతుడు బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృక్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, శాంతి, ఆనందం కలిగించే ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారత దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నాయి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుంద"ని తెలిపారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి శాంతియుతమైన ధ్యానాన్ని అనుభవించారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుంటూ ఆధ్యాత్మిక చింతనలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ కూడా ఉన్నారు.

# జరజాపుపేటలో ఫిబ్రవరి 20,21,22 తేదీల్లో నాటక పరిషత్

**డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ చనమల్లు వెల్లడి**

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా) జనవరి 22 :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఫిబ్రవరి 20 నుంచి మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో శ్రీ ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ కమిటి కన్వీనర్,డిసిసిబి మాజీ వైస్ చైర్మన్, జనసేన పార్టీ నాయకుడు చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. జరజాపుపేటలోని శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాటక పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను జరజాపుపేట గ్రామ పెద్దలతో కలిసి చనమల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాత్రి 7 గంటలకు కళాంజలి (హైదరాబాద్) కళాకారులు "రైతే రాజు" నాటికను, 8.30 గంటలకు శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ (కాకినాడ) కళాకారులు"ఎడారిలో వాన చినుకు" నాటికను ప్రదర్శిస్తారని తెలిపారు. 21న రాత్రి 7 గంటలకు శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం (బొరివంక, శ్రీకాకుళం జిల్లా)కళాకారులు "కొత్త పరిమళం" నాటికను,రాత్రి 8.30 గంటలకు విజయనగరానికి చెందిన సౌజన్య కళా స్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు "దేవరాగం" నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. 22న రాత్రి 7 గంటలకు కరీంనగర్‌కు చెందిన చైతన్య కళా భారతి కళాకారులు "చీకటి పువ్వు" నాటికను, రాత్రి 8.30 గంటలకు తెలుగు కళాసమితి (విశాఖపట్నం) కళాకారులు "నిశ్శబ్దమా నీ ఖరీదెంత?' నాటికను ప్రదర్శిస్తారని చనమల్లు వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా, ఉత్తమ నటుడుగా, నాటిక పోటీల న్యాయ నిర్ణేతగా ఎన్నోసార్లు అవార్డులు అందుకున్న స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టారి పేరిట ఈ నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోటీలు ప్రతి రోజు రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతాయని, జరజాపుపేటకు చెందిన నేషనల్ ఆర్ట్స్ సమాజ్, నేషనల్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్‌ల నిర్వహణలో గ్రామస్తుల సహకారంతో శ్రీవెంకటేశ్వర మురళీకృష్ణ కళ్యాణ మండపం ఆవరణలో జరుగుతాయని చనమల్లు వివరించారు.

23-1P▯g7exHMNWJQE.qxd:23-1P▯g7exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1





బుధవారం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను పరామర్శిస్తున్న కెటిఆర్, తలసాని, అజయ్ తదితరులు

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను పరామర్శించిన నేతలు

**సికింద్రాబాద్, జనవరి 22 ప్రభాతవార్త:** డెహ్రాడూన్ పర్యటనలో గుండె పోటుకు గురై, చికిత్స అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్‌ను బుధవారం మోండా మార్కెట్ టకారబస్తీలోని ఆయన స్వగృహంలో పెద్ద సంఖ్యలో నేతలు కలుసుకొని పరామర్శించారు. బీ.ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆయనను కలిసి పరామర్శించి కొన్ని రోజులు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని పద్మారావుకు సూచించారు. పద్మారావు గౌడ్‌ను పరావర్శించిన వారిలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పార్లమెంటు సభ్యులు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్ కుమార్, భారత జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత, నేతలు డాక్టర్ దాసోజు శర్వాన్, బాల్క సుమన్ సలీం, పలు డివిజన్ల కార్పొరేటర్లు, నేతలు జైసింహా, రాజీవ్ సాగర్‌లతో పాటు సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్, ముషీరాబాద్, ఉప్పల్, అంబర్‌పేట, ఖైరతాబాద్ నియోజకవర్గాల నేతలు ఉన్నారు. యువనేత తీగుళ్ళ రామేశ్వరగౌడ్ ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ పద్మారావు గౌడ్ ఆరోగ్యం మెరుగు పడిందని, కార్యకర్తలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు కొన్ని రోజుల విశ్రాంతి తరువాత అన్నీ కార్యక్రమాల్లో తిరిగి చురుకుగా పాల్గొంటారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్, శాసనమండలి విపక్ష నేత మధుసూదనాచారి, ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ప్రభృతులు పద్మారావు గౌడ్‌ను పరామర్శించి త్వరగా కొలుకోవాలని అభిలషించారు.

## నేడు వ్యవసాయ వర్సిటీని సందర్శించనున్న జాతీయ ఎస్టీ కమిషన్

**అత్తాపూర్ జనవరి22,ప్రభాతవార్త:** జాతీయ ఎస్.టి కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్, ఇతర సభ్యులు, అధికారులు తదితరులు గురు వారం (నేడు) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయవిశ్వవిద్యాలయాన్ని సందర్శిం చనున్నారు. ఈ మేరకు ఢిల్లీలోని కమిషన్ కేంద్ర కార్యాలయం నుంచి విశ్వవిద్యాలయానికి సమా చారం అందినట్లు రిజిస్ట్రార్ డి.శివాజీ తెలిపారు. ఉదయం విశ్వవిద్యాలయానికి చేరుకోనున్న ఎస్.టి కమిషన్ సభ్యులు ముందుగా ఎస్టీ సామా జిక వర్గానికి చెందిన విద్యార్థులు, ఉద్యోగులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి సమ స్యలను తెలుసుకుంటారు.


అదేవిధంగా గత 10యేళ్లుగా విశ్వవిద్యాలయంలో చేపట్టిన ఉద్యోగ నియామకాలు, ప్రవేశాలలో ఎస్టీ రిజర్వేషన్ల అమలును వారు పరిశీలించనున్నారు. వారి పర్యటనలో భాగంగా కమిషన్ సభ్యులు ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు.



బుధవారం సిద్దిపేట వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి: హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల ముందు అందరికీ పరమాన్న మన్నారు..అధికారంలోకి రాగానే అందరికి కాంగ్రెస్ సర్కారు పంగనాములు పెడుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని గాడిచర్లపల్లి 15వ వార్డు గ్రామ సభలో ఆయన బుధవారం పాల్గొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో తీసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. రైతు రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఎంత మంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలుపాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డికి నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే యాసంగి,వానకాలానికి కలిపి రైతుబంధు ఇవ్వాలన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. యేడాదికి 2లక్షల ఇండ్లు కడ తామని చెప్పిన సర్కారు యేడాది పాలన పూర్తి అయిన ఒక్క ఇల్లు కట్టలేదన్నారు. ప్రతి మహిళలకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.30 వేలు బాకాయి ఉందన్నారు. సభలో అధికారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేవరాజ్‌ను సన్మానిస్తు కేశవరావు, జగన్మోహన్‌రావు తదితరులు

## దేవ్‌రాజ్‌కు కేకే అభినందనలు

### జగన్ మోహన్ రావు నేతృత్వంలోని హెచ్‌సిఏ కార్యవర్గానికి ప్రశంస

**హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త:** వచ్చేనెలలో జరగనున్న ప్రతిష్టాత్మక ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే టీంఇండియా కి మేనేజర్ గా నియమితులైన హెచ్‌సిఏ కార్యదర్శి ఆర్.దేవ్‌రాజ్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె కేశవరావు అభినందించారు. బుధవారం కేశవరావును ఆయన నివాసంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు, కార్యదర్శి దేవ్ రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిసిసిఐ దేవ్ రాజ్ ను టీమిండియాకు మేనేజర్‌గా నియమించినందుకు హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రావు అధ్యక్షతన కొత్త కార్యవర్గం ఏర్పాటైన తర్వాత హెచ్ సి ఏ పనితీరు మెరుగుపడిందని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో తెలంగాణలో క్రికెట్ అభివృద్ధికి సభ్యులంతా ఒక తాటిపైన కలిసి పనిచేయాలని సూచించారు, ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఢిల్లీలో సంక్షేమ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు ఓటేయండి

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావ్

**హైదరాబాద్,జనవరి 22,ప్రభాతవార్త:** తెలంగాణ తరహాలో ఢిల్లీలో సంక్షేమం అభివృద్ధితో కూడిన పాలన అందుకోవడానికి కాంగ్రెస్‌కు ఓటేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావ్ అన్నారు. బుధవారం ఢిల్లీ ఎన్నికలలో భాగంగా కల్కాజి విధానసభ క్షేత్ర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేషనల్ ప్రెసిడెంట్ అల్కా లంబ విజయాన్ని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆల్కలాంబ పీడిత ప్రజల పక్షాన అనేక పోరాటలు చేశారని ఆమె అన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రజావ్యతిరేక విధానాలు చట్టసభల్లో వినిపించే అవకాశం ఆమెకు ఇవ్వడానికి చేతి గుర్తుపైన ఓటు వేయాలని ఆమె కోరారు. నియోజకవర్గం గ్రేటర్ కమ్యూనిటీలో ప్రచారం నిర్వహించారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకుంటున్నారుని సునీతారావ్ తెలిపారు. ప్రజల నుండి ఎక్కువ స్పందన అల్కలకు ఉన్నది. కర్ణాటక రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన విధంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెసిడెంట్ రాజనోళ్ల లక్ష్మి స్టేట్ ఉపాధ్యక్షులు మంగన్నగారి సుగుణనిర్మల రెడ్డి అంజలి యాదవ్ నాయిని రజిత సంతోష దుబ్బ రూప క్వాలిటీరఫియా బేగంఎస్కే జాను పాల్గొన్నారు .

## అమెరికాలో దుండగుల కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ వాసి మృతదేహం రప్పించేందుకు చర్యలు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** అమెరికాలో చదువుకునేందుకు వెళ్లి అక్కడ దుండగుల కాల్పుల్లో మరణించిన హైదరాబాద్ వాసి రవితేజ మృతదేహన్ని భారత్‌కు రప్పించేందుకు సర్కారు చర్యలు తీసుకోసాగింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి విదేశీ వ్యవహారాల శాఖకు లేఖ రాశారు. వీలైనంత త్వరలో రవితేజ మృతదేహన్ని భారత్‌కు రప్పించి హైదరాబాద్‌లోని అతని కుటుంబ సభ్యులకు అప్పగించాలని చీఫ్ సెక్రటరీ తన లేఖలో కోరారు.

# యుజిసి సంస్కరణలపై భగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు

## సంస్కరణల పేరుతో యూనివర్సిటీలను కేంద్రం గుప్పిట్లోకి తీసుకోవాలని చూస్తోంది

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) విశ్వవిద్యాలయాల్లో సంస్కరణలను తీసుకురావడానికి సిద్ధపడింది. ఇందుకు సంబంధించిన సంస్కరణలపై విద్యార్థి సంఘాలు భగ్గు మంటున్నాయి. యూనివర్సిటీల్లో సంస్కరణలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు యూజీసీ దిష్టబొమ్మ దహనం చేయగా.. యూజీసీ తమ ప్రతిపాదనలను ఉపసంహారించుకోవాలని మరి కొన్ని సంఘాలు డిమాండ్ చేశాయి. యూజీసీ రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళతాయని, రాష్ట్రాల హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకవచ్చిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) విమర్శించింది. యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో యూజీసి దిష్టిబొమ్మను దగ్ధం చేసింది. యూజీసీ మార్గదర్శకాలపై ఇప్పటికే కేరళ, తమిళనాడు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసం అవుతాయన్నారు. ప్రధానంగా ఉపకులపతుల(వీసీ)ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదన్నారు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు



తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరోకరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తారు. అయితే ఇప్పుడు ప్రకటించిన ముసాయిదా ప్రకారం.. వీసీల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదని.. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారని తెలిపారు. ఇకపై వీసీ పోస్టుకు అర్హత సాధించాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలన్న నిబంధనను ముసాయిదాలో తొలగించారని గుర్తు చేశారు. వీసీల కోసం పారిశ్రామికవేత్తలతోపాటు వివిధ నైపుణ్య మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఇకపై వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉందని తెలిపారు. దాంతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లోనూ మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్‌డీ చేసి ఉండాలి.. కానీ తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్‌డీ చేసిన సబ్జెక్టుతో సంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాధించే అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని విమర్శించారు.

యూజీసీ ముసాయిదా ద్వార వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్రప్రభుత్వం కుట్రదాగి ఉందన్నారు.

యూనివర్సిటీ లల్లో వైస్ ఛాన్సలర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి నిబంధనల మార్పుల కోసం యూజీసీ జారీ చేసిన ముసాయిదా మార్గదర్శకాలు ఉన్నత విద్యావ్యవస్థకు నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. కొత్త ముసాయిదా మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా పరిశ్రమ నిపుణులు, అలాగే ప్రభుత్వ రంగాలకు చెందిన సీనియర్ నిపుణులను నేరుగా విశ్వవిద్యాలయాల వీసీలుగా నియమించవచ్చని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీల నాణ్యతను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. వర్సిటీలను ఫ్యాక్టరీలుగా నడిపించే, విద్యార్థులను కార్మికులుగా మార్చే పరిస్తితి వస్తుందన్నారు. వీసీల నియామకాలు ఇప్పుడు ఛాన్సలర్లు అంటే గవర్నర్ల చేతుల్లోకి రానున్నాయన్నారు. విద్య ఉమ్మడి జాబితా కిందకు వచ్చే అంశమని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర విశ్వవిద్యాలయాలపై నిబంధనలను బలవంతంగా యూజీసీ అమలు చేయకూడ దన్నారు. విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా నాశనం చేయాలని బీజేపీ చూస్తోందన్నారు. ముసాయిదాను యూజీసీ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# హైదరబాద్‌కు డ్రగ్ కల్చర్ తెచ్చిందే బిఆర్ఎస్

### కెటిఆర్ సిఎం రేవంత్‌రెడ్డిపై పిచ్చిమాటలు మానుకో

### ఈటల రాజేందర్ బిజెపిలో బిఆర్ఎస్ కోవర్టు

### కంటోన్మెట్ ఎమ్మెల్యే గణేష్

**హైదరాబాద్, జనవరి 22,ప్రభాతవార్త:** హైదరాబాద్ లో డ్రగ్స్ కల్చర్ తెచ్చిందే బీఆర్ఎస్ ప్రభుత్వం మా ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతుంది అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ఆరోపించారు. బుధవారం సిఎల్పి కార్యలయంలో విలేఖరులతో మాట్లడుతూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి కేటీఆర్ కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు అది నీకు సరికాదు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించదారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ ను ప్రజలు ప్రతిపక్షానికి పరిమితం చేశారని ఎద్దేవాచేశారు.గ్రేటర్ హైదరాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గుండు సున్నా చేస్తూ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి బీఆర్ఎస్‌ను మూడో స్థానానికి పరిమితం చేశారని గుర్తుచేశారు.కంటోన్మెంట్ లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కితాబు ఇచ్చారు.హైదరాబాద్ కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు.మా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెట్రో ను నగరం నలువైపులా విస్తరిస్తున్నామని వివరించారు. జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కేసీఆర్ కుటుంబం విమర్శలు చేస్తోందని ఆవేదన చెందారు. కేసీఆర్ కుటుంబం క్రిమినల్స్ తరహాలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది అని విమర్శించారు. ప్రజలు మరిచిపోతారన్న భయంతోనే బీఆర్ఎస్ మీడియాలో హడావిడి చేస్తోందని అన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఫేక్ ధర్నాలు, దీక్షలు చేస్తున్నారని విమర్శించారు.ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణతో కేటీఆర్‌కు మతిభ్రమించినట్లుంది అని అన్నారు. కేటీఆర్ ఎర్రగడ్డ పిచ్చాసుపత్రి లో చికిత్స చేయించుకోవాలని సలహా ఇచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధి కోసం రోజులో 18 గంటలు కష్టపడుతున్నారుని గణేష్ ధృవీకరణ పత్రం జారీచేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి ఉపాధి కల్పించడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు అని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నడిరోడ్డుపై హత్యలు జరిగాయని అన్నారు. పాతబస్తీలో నెల రోజుల పాటు కర్ఫ్యూ పెట్టిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది మాత్రమే అని అన్నారు. ఈ కుట్ర లపై పోలీసులు నిఘా పెట్టాలని కోరుతున్న ప్రతిపక్ష పాత్ర పోషించలేక కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమయ్యాడు అని అన్నారు.బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ బీఆర్ఎస్ కోవర్ట్ అని భాష్యం చెప్పారు. గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ కు కమిషన్ల ఎలా తీసుకోవాలో తెలుసు అని విమర్శించారు అవినీతి చేస్తున్నాడని దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పైన బట్ట కాల్చి మీదేస్తున్నారు.ఈటె లరాజేందర్ అసహనంగా ఉన్నారు.. రియల్టర్ల పై న వీధి రౌడీలా ఈటల రాజేందర్ వ్యవహరించారు. సమస్య ఉంటే ఈటెల రాజేందర్ చట్టపరంగా ఫిర్యాదు చేయాలి కానీ ఆయనే దాడులు చేస్తే ఎలా అనినిలదీశారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయంఅని జోస్యంచెప్పారు. ఎమ్మెల్యేలను కాపాడుకోవడం కోసమే కేటీఆర్ హడావిడి చేస్తున్నాడు అని అన్నారు.ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారనే భయం బీఆర్ఎస్ కు పట్టుకుంది.ఎవరి ఇంట్లో కేటీఆర్ సమావేశం పెట్టాడో ఆ ఎమ్మెల్యే కూడా కాంగ్రెస్‌లో చేరడానికిసిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ లో ఒక్క ఎమ్మెల్యే కూడా ఉండదని ఆయన అన్నారు. పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇస్తే కాంగ్రెస్ లో చేరడానికి అంతా సిద్ధంగా ఉన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇంకా ఆట మొదలు పెట్టలేదు. జీహెచ్ఎంసీ మేయర్ పైన బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే ఏం జరుగుతుందో మీరే చూస్తారుని ఆయన వివరించారు.

## ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి

### ఎస్‌జీటీయూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదనరావు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని కరీంనగర్- మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన రావు డిమాండ్ చేశారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్(ఎస్‌జీటీయు) తెలంగాణ తరఫున కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ నియోజకవర్గ గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్ రావుని బరిలో ఉంచుతున్నట్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం తెలియజేశారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావుతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ)గా ఉపాధ్యాయ వృత్తిని 30 సంవత్సరాలుగా నిర్వహించిన మధుసూదన్ రావు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల పరిరక్షణ కోసం ఎస్‌జీటీ యూనియన్‌ను ఏర్పాటుచేసి గత ప్రభుత్వాల ద్వారా నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధించారని తెలిపారు. పాఠశాలలకు సర్వీస్ పర్సన్స్ నియమించుటలో తన కృషి మరు వలేనిదని అలాంటి వ్యక్తిని ఎస్‌జీటీ ఉపా ధ్యాయులమందరం సంఘాలకు అతీతంగా ఎస్జీటీల గొంతును శాసనమండలిలో విడిపిం చుటకు.. ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటకు, ప్రైవేటు కాంట్రాక్టు, ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరుద్యోగుల సమస్యలను వాటితోపాటు పీఆర్‌సీలో వేతన వ్యత్యాసం తొలగిపోవడానికి ఎమ్మెల్సీగా గెలిపిం చుకోవాలన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి.. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయులు ఉండాలి. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావడానికి మనందరి తరుపున కృషి చేస్తానని మండలిలో ప్రశ్నించే గొంతుకగా పనిచేసే మధుసూదన్ రావుని ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని వారు తెలిపారు.

## తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు

### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 22 ప్రభాతవార్త:** తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక, సంయక్త ఆధ్వర్యంలో 'గిడుగు జాతీయ పురస్కారాలు' ప్రదానోత్సవ సభ కళారత్న, ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జస్టిస్ రాధారాణి హాజరై పురస్కారాలను అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్, విమలసాహితీ సమితి అధినేత జల్ది విద్యాధరరావు, తెలుగువన్ వ్యవస్థాపకులు రవిశంకర్, ఫౌండేషన్ చైర్మన్ కాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు జాతీయ జీవన పురస్కారాలను ప్రముఖ సినీరచయిత దివాకర్ బాబు, ప్రముఖ నవలాకారులు భగీరథ, సీనియర్ పాత్రికేయులు కస్తూరి శ్రీనివాస్, రాజకీయ విశ్లేషకులు విక్రమ్ పూల, ఆధ్యాత్మిక సేవకురాలు డాక్టర్ పి.సునందబాబు, సాహితీవేత్త డాక్టర్ ముక్తేవి భారతి, సినీ పరిశోధకులు వినయాకరావు, సంఘసేవకులు హనుమంతరావు, రామచంద్రనాయక్‌లకు సాహిత్య పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ కవయిత్రి మామిడాల శైలజ రాసిన అంతర్లీనం కవిత్వం, నామాని సృజనాదేవి రాఇన ఆకాశమంత కథల సంపుటి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకుసుమ నిర్వహణలో కవిసమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి వ్యాఖ్యాత్రిగా పద్మశ్రీలత వ్యహరించారు.

# విశ్వ సంగీత గురువు కె.రామాచారి

### తెలంగాణ ప్రభుత్వం పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

### ప్రముఖ సంగీత గురువు, గాయకుడు కె.రామాచారికి ఘనంగా గురువందనం



కె.రామాచారిని విశ్వసంగీత గురువు బిరుదుతో ఘనంగా సత్కరిస్తున్న కె.వి.రమణాచారి, పి.వి.సాయిబాబా, మామిడిహరికృష్ణ, గరికపాటివెంకటే, ఓలేటి, జనార్ధనమూర్తి, గొర్తిచంద్రశేఖర్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జనవరి 22 ప్రభాతవార్త :** వేలాది మంది శిష్యులకు సంగీతాన్ని నేర్పిస్తూ గొప్ప గాయనీ గాయకులుగా అత్యున్నతస్థాయికి పయనించే మార్గం సుగమం చేస్తున్న ప్రఖ్యాత సంగీత గురువు కొమాండూరి రామాచారికి గురువందనంతో విశ్వ సంగీత గురువు బిరుదును ప్రదానం చేయడం ఎంతో సబబు హర్షదా యకమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ఏ కార్యక్రమమైన శుభప్రదం, దిగ్విజయంగా జరగాలంటే ముందుగా తల్లి ఆశీస్సు లే ముఖ్యమని, తల్లి నిండైన చల్లనిదీవెనలతోనే జన్మకు, జీవితానికి సార్థకత ఏర్పడుతుందన్న విషయాన్ని నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న కె.రామాచారి ముందుగా తల్లికి తీపితినిపించి ఆశీస్సు లు పొందడమే ఈ వేడుక ద్వారా అందరం గమనించి తెలుసుకోవాల్సి న, స్ఫూర్తిని పొందాల్సి న అవసరముందని నిరూపించారని ఆయన అన్నారు. ఒక గొప్ప గురువుగా వేలాదిమందిని ప్రముఖ గాయకులుగా తీర్చిదిద్దుతూ షష్టిపూర్తి చేసుకొంటున్న రామాచారి మరో 4 దశాబ్దాలపాటు ఆయుఃఆరోగ్యాలతో నిండు నూరేళ్ల ఆనందోత్సా హాలతో జీవించి మరింత మంది శిష్యులు దేశం గర్వించదగ్గ మహోన్నత గాయకులుగా తయారుచేయాలని ఆకాంక్షిస్తూ కె.రామాచారి, సుజాత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శ్రీరామ సాంస్కృతిక సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో బుధవారం జరిగిన ప్రముఖ సంగీత దర్శకుడు, నేపథ్య గాయకుడు, సంగీత గురువు, లిటిల్ మ్యూజిషి యన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు కొమాండూరి రామాచారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ గొర్తి నిర్వహణలో వేలాదిమంది శిష్యులు, ప్రముఖ గాయకులు, సంగీత దర్శకులు, సాహితీమూర్తులు, ప్రముఖులు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి, భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, గరికపాటి వెంకట్, ఓలేటి పార్వతీశం, కళా వి.ఎస్.జనార్ధన్‌మూర్తి, పి.వి.సాయిబాబా, దైవజ్ఞశర్మ, సాంస్కృతిక సంస్థల అధ్యక్షులు డా. ఎం.కె.రాము, వంశీరామరాజు, పొత్తూరి రంగారావు, గొర్తి చంద్రశేఖర్, ఎం.రఘురామ్, జి.సత్యనారాయణ, సుబ్బారావుల తోపాటు వివిధరంగాలకు చెందిన ఆర్.పి.పట్నాయక్, డా. బంటి తదితర శ్రేయోభిలాషులు,రామాచారి సుజాత దంపతులను ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు: వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రస్తుత యాసంగి సీజనుకు గాను ఎక్కడా ఎరువుల కొరత లేదని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. హైదరాబాద్ సచివాలయంలో బుధవారంజరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే నెల వరకు సరిపడ ఎరువులు నిల్వలు అందుబాటులో వున్నా యన్నారు. ఎరువుల సరఫరా కూడా నిరంతరాయం జరిగేటట్లు చర్యలు తీసుకున్నామని వివరించారు. ఎరువుల పంపిణీలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు, జాప్యం తలెత్తకుండా చూడాలని చెప్పారు. యూరియా తదితర ఎరువులను ముందుగానే ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలు, వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు ద్వారా రైతులకు అందుబాటులో వుంచాలన్నారు. రాష్ట్రంలో ఈ యాసంగి సీజనులో 9.80 లక్ష టన్నుల యూరియా, 1.50 లక్ష టన్నుల డిఏపి, 7.00 లక్ష టన్నుల కాంప్లెక్స్, 70 వేల టన్నుల మ్యూరో ఆఫ్ పొటాష్ (ఎంఒపి), 60 వేల టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) ఎరువులు అవసరమవుతాయని అంచనా వేసినట్లు చెప్పారు.ఈ సీజన్ మొదలు నుంచి ఈ రోజు వరకు 4.98 లక్ష టన్నుల యూరియా, 1.26 లక్ష టన్నుల డిఏపి, 4.66 లక్ష టన్నుల కాంప్లెక్స్, 28 వేల టన్నుల ఎంఒపి, 22 వేల టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులను రైతులు ఇప్పటికే కొనుగోలు చేశారని వివరించారు. ఇప్పటికి ఇంకా 3.03 లక్ష టన్నుల యూరియా, 22 వేల టన్నుల డిఏపి, 1.93 లక్ష టన్నుల కాంప్లెక్స్, 38 వేల టన్నుల ఎంఒపి, 16వేల టన్నుల ఎస్ఎస్‌పి ఎరువులు రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు.

**ఆధునిక పరిజ్ఞానంతో గోదాములు**

రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గోదాముల నిర్మాణాన్ని చేపట్టాలని మంత్రి సూచించారు.ఆహార ధాన్యాల నిల్వలో సాంకేతిక పద్ధతులు పాటించినట్లయితే వాటి నాణ్యత దెబ్బతినదన్నారు.

23-1pg10.qxd:23-1pg10.qxd 01/01/01 8:48 AM Page 1



# వరల్డ్ నం.1కు చేరువైన స్మృతి

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో 2వ ర్యాంక్‌లోకి దూసుకొచ్చిన స్టార్



**ఢిల్లీ:** భారతస్టార్ బ్యాటర్ స్మృతి మంధాన నంబర్‌వన్ ర్యాంక్‌కు మరింత చేరువైంది. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా సూపర్‌ఫామ్ కొనసాగిస్తున్న స్మృతి తాజా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో ర్యాంక్‌కు దూసుకొచ్చింది. ఇటీవల ఐర్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో ఓ సెంచరీ సహా అర్ధ సెంచరీతో రాణించిన స్మృతి 738 పాయింట్లతో ఒక ర్యాంక్ మెరుగుపర్చుకుని టాప్-10లో కొనసాగుతున్న ఏకైక భారత బ్యాటర్‌గా నిలిచింది. దక్షిణాఫ్రికా బ్యాటర్ లారా వోల్వార్డ్ 773 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. తొలి సెంచరీతో ఆకట్టుకున్న జెమీమా రోడ్రిగ్స్ రెండు ర్యాంక్‌లు మెరుగుపర్చుకుని 17వ ర్యాంక్‌కు చేరుకోగా, హర్మన్ ప్రీత్ కౌర్ 15లో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 680 పాయింట్లతో ఒక ర్యాంక్ ఎగబాకి నాలుగులో నిలిచింది. సోఫీ ఎకల్‌స్టోన్ 770 పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తిశర్మ 344 పాయింట్లతో ఆరో ర్యాంక్‌లో ఉంది.

# ఐసిసి టాప్ ర్యాంకుల్లో బుమ్రా, జడేజా

## దిగజారిన రోహిత్ శర్మ



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా హవా కొనసాగుతున్నాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో బుమ్రా 904 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 సిరీస్‌లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. మొత్తం 5 టెస్టుల్లో 13.06 సగటుతో 32 వికెట్లు సాధించి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా బుమ్రా నిలిచాడు. ఈ క్రమంలోనే తన టెస్టు రేటింగ్ పాయింట్స్‌ను బుమ్రా మెరుగుపరుచుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్‌లో బుమ్రా తర్వాత స్థానాల్లో వరుసగా ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ (841), సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసోరబాడ (837) కొనసాగుతున్నారు. మరోవైపు ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకున్నా డు. జడేజా ఖాతాలో ప్రస్తుతం 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో జడేజా పర్వా లేదన్పించాడు. మిగితా ప్లేయర్లతో పోలిస్తే కాస్త మెరుగ్గానే కన్పించాడు. ఈ సిరీస్‌లో మొత్తం ఐదు మ్యాచ్‌లు ఆడిన జడ్డూ 27 సగటుతో 135 పరుగులు చేశాడు. జడేజా తర్వాత స్థానాల్లో ప్రోటీస్ ఆల్రౌండర్ మార్కో జాన్సెన్ (294), బంగ్లా ప్లేయర్ మెహిదీహసన్ (294) నిలిచారు. ఇక బ్యాటర్ల ర్యాకింగ్స్ విషయానికి వస్తే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ర్యాంక్ మరింత దిగజారింది. రోహిత్ ఒక స్థానం దిగజారి 43వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. కాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో రోహిత్ శర్మ తీవ్ర నిరాశపరిచాడు. అటు కెప్టెన్సీ, ఇటు బ్యాటింగ్ పరంగా రోహిత్ శర్మ పూర్తిగా తేలిపోయాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ తన ఫామ్‌ను తిరిగి పొందేందుకు 10 ఏళ్ల తర్వాత రంజీల్లో ఆడనున్నాడు.

# వెస్టిండీస్‌కు బంగ్లాదేశ్ షాక్

## 60 పరుగుల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు వెస్టిండీస్‌కు షాకిచ్చింది. ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన వన్డే మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఏ ఫార్మాట్లో అయినా బంగ్లాదేశ్‌కు వెస్టిండీస్‌పై ఇదే తొలి గెలుపు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ వన్డే ప్రపంచ కప్‌కు నేరుగా అర్హత సాధించే అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ప్రపంచ కప్ ఫైనల్‌కు అర్హత సాధించేందుకు బంగ్లాదేశ్ ఒకే ఒక మ్యాచ్ దూరంలో ఉంది. మ్యాచ్ విషయానికి వస్తే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. ఈ మ్యాచ్ లో విండీస్‌కు ఊహించని పరాభవం ఎదురైంది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 48.5 ఓవర్లలో 184 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ నిగార్ సుల్తానా (68) బాధ్యతాయుతంగా ఆడి తమ జట్టుకు గౌరవప్రదప్రమైన స్కోర్ అందించింది. శోభన మోస్తరి (23), షో ర్నా అక్తెర్ (21) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. వీరు మినహా బంగ్లా



ఇన్నింగ్స్‌లో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును దాటలేదు. ఫర్జానా హాక్ 18, ముర్షిదా ఖాతూన్ 12, షిర్మన్ అక్తెర్ 11, ఫహిమా ఖాతూన్ 4, రబేయా ఖాన్ 1, నహీదా అక్తెర్ పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా రామ్హరాక్ 4 వికెట్లు తీయగా, ఆలియా అలెన్ 3, డియాండ్రా డొట్టిన్, ఫ్రేసర్, అఫీఫ్లెచర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన వెస్టిండీస్ 35 ఓవర్లలో 124 పరుగులకే చాప చుట్టేసింది. బంగ్లా బౌలర్లు మరుఫా అక్తెర్ (8-0-35-2), నహీదా అక్తెర్ (10-0-31-3), రబేయా ఖాన్ (8-0-19-2), ఫహీమా ఖాతూన్ (5-0-17-2) రెచ్చిపోయి బౌలింగ్ చేశారు. వీరి ధాటికి పటిష్టమైన విండీస్ బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలింది. విండీస్ ఇన్నింగ్స్‌లో షెర్మెన్ క్యాంప్‌బెల్ (28) టాప్ స్కోరర్‌గా నిలువగా, కెప్టెన్ హేలీ మాథ్యూస్ (16), ఆలియా అలెన్ (15), చెర్రీ ఫ్రేసర్ (18 నాటౌట్), కరిష్మ రామ్హరాక్ (13) రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో విండీస్ ఆధిక్యాన్ని తగ్గించింది. ప్రస్తుతం ఇరు జట్లు చెరో విజయంతో సమంగా నిలిచాయి. తొలి వన్డేలో వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. చివరి వన్డే 24న జరుగనుంది.



# ఛాంపియన్స్ ట్రోఫీలో.. ఇద్దరు కెప్టెన్లే సక్సెస్

## టీమిండియాకు 9మంది సారథ్యం

## గంగూలీ, ధోనీ నాయకత్వంలో గెలుపు

## రెండు సార్లు మాత్రమే ఛాంపియన్‌గా భారత్

**ఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా అన్ని జట్లు పూర్తి సన్నద్ధం అవుతున్నాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ జట్టు తప్ప మిగతా అన్ని జట్లు తమస్క్వాడ్‌లను ప్రకటించాయి. అయితే ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు పలువురు నాయకత్వం వహించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్న భారత్ జట్టుకు మొత్తం 9 మంది కెప్టెన్లుగా వ్యవహరించారు. వీరిలో సౌరభ్ గంగూలీ మూడు సార్లు, ఎంఎస్ ధోనీ రెండు సార్లు ఛాంపియన్ ట్రోఫీకి టీమిండియాకు కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించారు. అయితే 9 మంది భారత్ కెప్టెన్ల హయంలో కేవలం ఇద్దరు కెప్టెన్లు మాత్రమే ట్రోఫీని గెలిచి టీమిండియాను విజేతగా నిలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి ఎడిషన్‌లో టీమిండియాకు మహ్మద్ అజారుద్దీన్ నాయకత్వం వహించాడు. 1998లో భారత జట్టు సెమీ ఫైనల్ వరకూ చేరుకుంది. ఈ టోర్నీలో వెస్టిండీస్ చేతిలో భారత్ 6వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు సౌరవ్ గంగూలీ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఆ ఎడిషన్‌లో, జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అక్కడ న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇక 2002లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఎడిషన్‌లో, భారత్ ఫైనల్స్‌కు చేరుకుంది. అక్కడ శ్రీలంకతో టైటిల్ పోరు జరిగింది. కానీ, ఫైనల్ ఫలితం ప్రకటించలేదు. దీని కారణంగా రెండు జట్లు ఉమ్మడి విజేతలుగా నిలిచాయి. 2004 ఎడిషన్‌లో సౌరవ్ గంగూలీ కూడా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇక్కడ భారత ప్రదర్శన చాలా నిరాశపరిచింది. జట్టు ఏడో స్థానంలో నిలిచింది. అలాగే 2006 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియాకు రాహుల్ ద్రవిడ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అతని నాయకత్వంలో జట్టు 5వ స్థానంలో నిలిచింది. 2009 ఎడిషన్‌లో ఎంఎస్ ధోని భారత్ జట్టుకు నాయకత్వం వహించాడు. కానీ, అతని కెప్టెన్సీలో కూడా జట్టు 5వ స్థానంలో కొనసాగింది. తదుపరి 2013లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. ఫైనల్లో భారత్ ఐదు వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై విజయం సాధించింది. 2017 ఎడిషన్‌లో, విరాట్ కోహ్లి జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి జట్టును ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. అక్కడ, పాకిస్తాన్ టైటిల్ గెలవాలనే భారత్ కలను విచ్ఛిన్నం చేసింది. దీంతో భారత్ 180 పరుగుల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. 2017 తర్వాత, ఇప్పుడు అంటే 2025లో, 8 ఏళ్ల నిరీక్షణ తర్వాత, ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహించబోతున్నారు. ఇందులో రోహిత్ శర్మ టీమిండియాకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సారి ఎలాగైనా ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో టీమిండియా సన్నద్ధమవుతోంది.

# సాత్విక్, చిరాగ్ జోడీ శుభారంభం

## మహిళల డబుల్స్‌లో అశ్విని, తనీషా గెలుపు

**ఢిల్లీ:** ఇండోనేసియా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురవుతున్నాయి. పురుషుల, మహిళలడబుల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు దూసుకుపోతున్నారు. పురుషుల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన సాత్విక్ సాయి రాజ్-చిరాగ్ శెట్టి జోడీ శుభారంభం చేసింది. జకార్తాలో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం 21-16, 21-15తో చైనీస్ తైపీకి చెందిన చెన్ జి రే-లిన్ యు చియె జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 30 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత



జోడీకి ప్రతిఘటన ఎదురైనా కీలక దశల్లో పాయింట్లు నెగ్గి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక మహిళల డబుల్స్‌లో భారత్‌కు చెందిన తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జంట కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. తొలి రౌండ్లో తనీషా-అశ్విని ద్వయం 21-6, 21-14తో థాయాలాండ్‌కు చెందిన ఒర్నిచా జోంగ్సతాపోర్న్-సుకిత్త సువాచాయ్ జంటపై గెలిచింది. కాగా సింగిల్స్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. పురుషుల సింగిల్స్ క్వాలిఫయింగ్‌లో హైదరాబాద్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్‌కు చుక్కెదురైంది. భారత్‌కే చెందిన ఆయుశ్ శెట్టితో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో శ్రీకాంత్ 7-21, 15-21తో ఓడిపోవడం గమనార్హం. కాగా మహిళల క్వాలిఫయింగ్ తొలి రౌండ్లో తాన్యా హేమంత్ 16-21, 21-17, 21-15తో చైనీస్ తైపీకి చెందిన టుంగ్ సియోటాంగ్‌పై నెగ్గి మెయిన్ డ్రాకు అర్హత పొందింది. మరోమ్యాచ్‌లో ఇషారాణి బారువా 18-21, 20-22తో ఇండోనేసియాకు చెందిన చియారామార్వెలా హండాయో చేతిలో ఓడిపోయి మెయిన్ డ్రాకు చేరుకోవడంలో విఫలమైంది.

# వాణిజ్యం


# ఇన్ఫీలో మూర్తి ఫ్యామిలీ కంటే ఎల్ఐసికే రెట్టింపు వాటా

**ముంబై, జనవరి 22:** ఇన్ఫోసిస్ నారాయణమూర్తి కుటుంబానికి ఉన్న సమష్టి హోల్డింగ్స్ వారి శాశ్వత వారసత్వాన్ని, కంపెనీ పథంలో గణనీయమైన ప్రభావాన్ని కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. కేవలం రిటైలర్లే కాకుండా ఇన్వెస్టింగ్ సంస్థలు చాలాకాలం నుంచే ఈ రంగంలో వాటా కొనుగోలు చేస్తున్నాయి. ఇన్ఫోసిస్‌లో మూర్తి కుటుంబానికి ఉన్న వాటాకంటే కూడా రెట్టింపు వాటాను హోల్డ్ చేస్తున్న సంస్థలున్నాయి. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి కుటుంబానికి కంపెనీలో గణనీయమైన వాటా ఉంది. తాజా నివేదికల ప్రకారం తన కుటుంబం మొత్తం హోల్డింగ్స్ సుమారు 4.02శాతం ఉన్నాయి. నారాయణమూర్తికి 0.36శాతం, ఆయన భార్య సుధామూర్తికి 0.93 శాతం, వారి పిల్లలు అక్షతమూర్తికి 1.05 శాతం, రోహన్ మూర్తికి 1.46శాతం వాటా ఉంది. నారాయణ మూర్తి మనవడు నాలుగేళ్ల ఏకగ్రహ మూర్తికి కూడా తన తాత ఇటీవల షేర్లను బహుమతిగా ఇవ్వడంతో 0.04శాతం వాటా ఉంది. వ్యూహాత్మక పెట్టుబడుల్లో భాగంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఇన్ఫోసిస్‌లో భారీగా పెట్టుబడి పెట్టింది. ఇన్ఫోసిస్‌లో ఏకంగా 9.531శాతం వాటాను ఎల్ఐసి హోల్డ్ చేస్తోంది. దీని విలువసుమారు రూ.8,694 కోట్లు. ఈ పెట్టుబడి ద్వారా ఎల్ఐసి భవిష్యత్తులో ఇన్ఫోసిస్ సామర్థ్యం పట్ల నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎల్ఐసి ఇన్వెస్ట్‌మెంట్ వల్ల ప్రపంచ ఐటి రంగంలో కంపెనీ పాత్ర ఎలా ఉండబోతుందో తెలుస్తోంది. ఇన్ఫోసిస్‌తో ఎల్ఐసి భాగస్వామ్యం కేవలం ఆర్థిక పెట్టుబడులకు పరిమితం కాలేదు. సంస్థ అందించే సేవల్లోనూ ఇరు కంపెనీల సహకారం ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ సర్వీసుల్లో ఇన్ఫోసిస్ నైపుణ్యం ద్వారా ఎల్ఐసి నిర్వహణ సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో డైవ్ అనే డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఇనిషియే టివ్‌పై ఈ రెండు కంపెనీలు కలిసి పని చేశాయి.



## అమెరికా చమురు ఎగుమతులు పెంపు

**వాషింగ్టన్, జనవరి 22:** అమెరికా అధ్యకుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత యుఎస్ కీలక ప్రకటనలుచేస్తోంది. యునైటెడ్ స్టేట్స్ తన ఇంధన ఎగుమతులను పెంచబోతున్నట్లు తెలిపింది. దాంతో ప్రపంచ చమురు, గ్యాస్ మార్కెట్ గణనీయంగా ప్రభావితం చెందుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అమెరికా తీసుకున్న ఈ చర్య ధరలను తగ్గిస్తుందని, సరఫరాను పెంచుతుందని, ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఉపశమనం కలిగిస్తుందని అంచనా వేస్తున్నాయి. అమెరికా చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచేందుకు సిద్ధమవుతోంది. చమురు డ్రిల్లింగ్‌ను ప్రోత్సహించడం, గతంలో ఉన్న అంక్షలను ఎత్తివేయడం, ఇంధన ఎగుమతులను పెంచడం వంటి ప్రణాళికలను డొనాల్డ్ ట్రంప్ వివరించారు. ఈ వ్యూహం ప్రపంచ చమురు మార్కెట్లో అమెరికాను టాప్ నిలిపేందుకు దేహదం చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. యూఎస్ ఇంధన ఎగుమతుల పెరుగుదల మార్కెట్లో ఒపెక్ ప్లస్ నియంత్రణను కట్టడి చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లోకి మరిన్ని చమురు, గ్యాస్ సరఫరాదారులు ప్రవేశించడంతో ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. ముడిచమురు ధరలు తగ్గడం వల్ల దిగుమతి



ఖర్చులు తగ్గుతాయని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చని భారత్ వంటి దేశాలకు ఇది ప్రయోజనం చేకూరుస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. దీర్ఘకాలంలో యూఎస్ చమురు ఉత్పత్తి ఒపెక్ ప్లస్, ఇతర ఉత్పత్తిదారుల వ్యూహాల పునఃసమీక్షకు దారితీస్తుంది. పెరిగే యుఎస్ చమురు ఎగుమతులు ఇతర ప్రాంతాలకు సరఫరాదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. ఇది ధరల స్థిరత్వానికి మరింత సహాయం చేస్తుంది.

## హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ టెక్ విస్తరణ

**హైదరాబాద్, జనవరి 22:** దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం అనేక పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో అనేక భారతీయ కంపెనీలతో పాటు ఇతర దేశాలకు చెందిన కంపెనీల నుంచి కూడా పెట్టుబడులను రాబట్టే పనిలో సీఎంఓ టీమ్ గట్టిగా కృషి చేస్తోంది. దీంతో వరుసగా ఎంవోయూలు కుదుర్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. దేశంలోని టాప్5 ఐటీ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ప్రముఖ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ ఈ క్రమంలో తన వ్యాపారాన్ని హైదరాబాదులో మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులో భాగంగానే కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్‌లో తన గ్లోబల్ డెలివరీని పెంచాలని నిర్ణయించింది. దావోస్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన హెచ్‌సిఎల్ సీఈవో, ఎండీ విజయకుమార్ ఈ మేరకు కొత్త పెట్టుబడి నిర్ణయాన్ని ప్రకటించారు. హైదరాబాదులో కొత్తగా ఏర్పాటు చేయనున్న సెంటర్, హైటెక్, లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి పరిశ్రమల్లోని గ్లోబల్ క్లయింట్‌లకు అత్యాధునిక క్లౌడ్, ఏఐ అండ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ పరిష్కారాలను అందిస్తుందని కంపెనీ వెల్లడించింది. టెక్ కంపెనీకి హైటెక్ సిటీలో ఉన్న క్యాంపస్ కొత్తగా 5,000 మంది ఐటీ ఉద్యోగులకు అవకాశాన్ని కల్పిస్తుందని తెలుస్తోంది. ఇది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్‌తో రావటం స్థిరమైన వ్యాపార పద్ధతులపై కంపెనీకి ఉన్న నిబద్ధతను నొక్కి చెబుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం హైదరాబాదునగరం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు అత్యధిక టాలెంట్ కలిగిన టాలెంట్ అందుబాటులో ఉందని సీఈవో విజయకుమార్ పేర్కొన్నారు. ఇది కంపెనీకి వ్యూహాత్మకంగా కీలకమైన స్థానంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్త కేంద్రం తమ ప్రపంచ క్లయింట్ స్థావరానికి అత్యాధునిక సామర్థ్యాలను తీసుకువస్తుందని, స్థానిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థకు దోహదపడుతుందని పేర్కొన్నారు. వచ్చే నెలలో ఈ కేంద్రాన్ని ముఖ్యమంత్రి, ఐటీ మంత్రుల చేతుల మీదుగా ప్రారంభించబడుతుందన్నారు. టెక్ దిగ్గజం హెచ్సీఎల్ టెక్ తీసుకున్న పెట్టుబడి నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయిలో ఐటీ రంగంలో హైదరాబాదును మరింతగా ముందుకు తీసుకెళ్లటానికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలను ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లోని టెక్, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసి టైర్ 2, 3 నగరాలకు విస్తరించటంపై తాము దృష్టిసారించినట్లు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, ప్రైవేట్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో నాటి షాక్ నుంచి తేరుకున్నాయి. ఉదయం 76,114.42 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా స్వల్ప లాభాలకే పరిమితమైన సూచి, ఓ దశలో స్వల్పంగా నష్టపోయింది. చివరి గంటన్నరలో కొనుగోళ్ల ఉత్సాహంతో సెన్సెక్స్ 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 130.70 పాయింట్లు లాభపడి 23,155.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.25 పైసలు లాభపడి రూ.86.33 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 79.64 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 2771 డాలర్ల స్థాయికి చేరింది.



## రూపాయి పడినా ఇంకా విలువైనదే.. రాజన్

**న్యూఢిల్లీ, జనవరి 22:** అమెరికా డాలర్స్‌తో రూపాయి మారకం విలువ ఇటీవల భారీగా క్షీణిస్తోంది. అయినా అంత ర్జాతీయ మార్కెట్లో ఇతర పోటీ కరెన్సీలతో రూపాయి ఇంకా అధిక విలువ ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ (రాజన్) పేర్కొన్నారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఇఎఫ్)లో రూపాయి భవిష్యత్తు గమనంపై తన అభిప్రాయా లు పంచుకున్నారు. అమెరికా డాలరుతో ప్రస్తుత రూపాయి మారకం క్షీణించడాన్ని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. అనేక ఇతర కరెన్సీలు కూడా ఇదే ధోరణిని కలిగి ఉన్నా యి. ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి ఎఫెక్టివ్ ఎక్స్ఛేంజ్ రేట్ (ఆర్ఈఈఆర్) ఇప్పటికీ అధిక విలువ ను సూచిస్తోంది. ఈ ఓవర్ వాల్యుయేషన్ రూపాయి మరింత పతనం అయ్యేందుకు అవకాశం ఉందని సూచిస్తున్నట్లు అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇతర కరెన్సీలతో ప్రస్తుత రూపాయి అధిక విలువ కలిగి ఉండటం వల్ల భవిష్యత్తులో భారతీయ ఎగుమతులకు ప్రయోజ నం చేకూరుతుంది. రూపాయి విలువను కాపాడేందుకు కరెన్సీ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని రాజన్ అన్నారు. ప్రాథమిక ఆర్థిక సర్దుబాట్లకు ప్రతిస్పందనగా, కరెన్సీ విలువను పెంచేలా కేంద్ర బ్యాంకులు నిర్వహించడం మానుకోవాలని, స్వల్పకాలిక అస్థిరతను అరికట్టడా నికి మాత్రమే చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రూపాయిక్షీణత, అమెరికా డాలర్ బలపడటం, ఇతర ప్రపంచ ఆర్థిక అంశాలు సహజ మార్కెట్ ప్రతిస్పందనగా భావించాలని రాజన్ అన్నారు. ప్రపంచ కరెన్సీలను అమెరికా ఆయుధం గా మార్చుకునే అవకాశం ఉందని రాజన్ హెచ్చరిక. ఇతర దేశాలపై ఆర్థిక సుంకాలు విధించడానికి అమె రికా డాలర్ ఆధిపత్యాన్ని ఒక సాధనంగా ఉపయో గించుకోవద్దని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కరెన్సీలపై పెరుగుతున్న ఈఆర్థిక యుద్ధం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకర్లకు ఆందోళన కలిగిస్తోంది.



## డెంటా వాటర్ సక్సస్‌ఫుల్ ఐపిఒ

**ముంబై, జనవరి 22:** వాటర్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్ కంపెనీ డెంటా వాటర్ పబ్లిక్‌ఇష్యూ బిడ్డింగ్ మొదలైన క్షణాల్లో పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం, ఇష్యూలో భాగంగా 52.50 లక్షల షేర్లను ఆఫర్ చేయగా, 91,64,450 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.220.50 కోట్ల నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా 75,00,000 తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనుంది. రూ.279-294ను ధరల శ్రేణిగా నిర్ణయించింది. బుధవారం ఉదయం ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగానే ఎన్ఐఐ కోటా నుంచి మంచి డిమాండ్ అందుకుంది. 10.46 గంటల సమయానికి ఎన్ఐఐ కోటా 2.6 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, రిటైల్ పోర్షన్ 2.38 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. తన పబ్లిక్ ఇష్యూకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.66 కోట్లు సమీకరించింది. జనవరి 24 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉండనుంది. దీంతో మరిన్ని బిడ్లు దాఖలయ్యే అవకాశం ఉంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ కోసం రూ.14,700 వెచ్చించాలి. జనవరి 29న కంపెనీ షేర్లు లిస్టింగ్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్ని రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించనుంది. 2016లో స్థాపించిన డెంటా వాటర్ ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ లిమిటెడ్ ఇంజినీరింగ్, ప్రొడ్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ సేవల రంగంలో వ్యాపారాలు చేస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14